

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
12 పేజీలు , మంగళవారం | నవంబర్ 21, 2023 | www.navatelangana.com

కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వజ్రేష్‌యాదవ్ గెలుపు ఖాయం



వివరాలు 7లో

బండారి లక్ష్మారెడ్డి గెలుపునకు ఇంటింటికీ ప్రచారం



వివరాలు 7లో

గత కలెక్టర్ ఆదేశాలు అమలు కాకుండా చూడండి



- మేడ్చల్-మల్కాజిగిరి కలెక్టర్ గౌతంకు బొమ్మరాసిపేట రైతుల వేడుకోలు
- త్వరలో కోర్టుకు వెళ్తామని వెల్లడి

నవతెలంగాణ-సిటీబ్యూరో

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా శామీర్‌పేట మండలం బొమ్మరాసిపేట గ్రామంలోని కొన్ని ఎకరాల భూములపై సర్వే చేయటానికి వీల్లేదని హైకోర్టు క్లియర్ ఆదేశాలు ఇచ్చినప్పటికీ, గత కలెక్టర్ అక్టోబర్ 7వ తేదీన తన బదిలీకి ముందు ఇచ్చిన ఆదేశాలను అమలు చేయకుండా నిలిపి వేయాలని బొమ్మరాసిపేట ఫార్మర్స్ వెల్ఫేర్ సొసైటీ కార్యదర్శి ఎస్.ఎ.వి సత్యనారాయణ రాజు, వైస్ ప్రెసిడెంట్ వి.రామచంద్రారావు, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ కె.వి. రమణారెడ్డి మేడ్చల్-మల్కాజిగిరి కలెక్టర్ గౌతంను కోరారు. సోమవారం వారు కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ బొమ్మరాసిపేట గ్రామంలోని సర్వే నెంబర్ 323-407 వరకు గల 1065 భూములపై ఎలాంటి సర్వే గానీ, లావాదేవీలు గానీ జరగటానికి వీల్లేదని హై కోర్టు ఆదేశాలు ఇచ్చినప్పటికీ, గత జిల్లా కలెక్టర్ తమకు ఆపోజిట్ పార్టీకి చెందిన వారి పేర నమోదు చేయాలని ఆదేశాలు ఇచ్చారని, ఇదిఎంత వరకు మిగతా 3లో

ఎన్నికల వేళ.. ఆతిథ్య మేళా..!

- జోరుగా చుక్క, ముక్క పంపిణీ
- ఓటర్లను మచ్చిక చేసుకునే యత్నాలు
- మేడ్చల్, జవహర్‌నగర్‌లలో కేసులు నమోదు
- అన్నీ అధికార 'పార్టీ'లే
- ముమ్మరంగా బీఆర్ఎస్, కాంగ్రెస్ ,అభ్యర్థుల ప్రచారం



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఎన్నికల సమయం దగ్గరపడుతుండటంతో అధికార బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ తమ ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. కోడ్ వచ్చే వరకు అభివద్ధి పనులకు శంకుస్థావ నలు, ప్రారంభోత్సవాలు, సంక్షేమ పథకాల పంపిణీతో బిజీగా మారిన అధికార పార్టీ అభ్యర్థులు తాజాగా ఓటర్లను ఆకర్షించే పనిలో నిమగ్నమయ్యారు. కాంగ్రెస్, బీజేపీ సైతం ఇదే పనిలో పడ్డాయి. ఉదయం వేళ ఇతర పార్టీల కార్యకర్తలకు వారి పార్టీ కండువాలు కప్పడం.. మధ్యాహ్నం బూత్, మిగతా 3లో

భౌతిక దాడులకు భయపడేది లేదు

- మేయర్ ప్రవర్తన వీధి రౌడీల ఉంది
- బీఆర్ఎస్ ఆగడాలను ప్రజలు గమనిస్తున్నారు
- మీడియా సమావేశంలో కాంగ్రెస్ నేతలు



8 లో...

ఆడబిడ్డకు అవకాశమిచ్చి ఆశీర్వదించండి

- టీపీసీసీఅధ్యక్షులు రేవంత్‌రెడ్డి



నవతెలంగాణ-బంజారాహిల్స్

దోబూచులాడే వారికి అవకాశం ఇచ్చి మోస పోయారు మళ్ళీ మోసపోవద్దని మీ ఇంటి ఆడ బిడ్డకు అవకాశం ఇచ్చి మీ ఇల్లును చక్కదిద్దుకోవాలని కాంగ్రెస్ పార్టీ తెలం గాణ రాష్ట్ర టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ప్రసంగించారు. సోమవారం రాత్రి ఖైరతాబాద్ నియో జకవర్గంలోని ఫిలింనగర్ గౌతమ్ నగర్ చౌరస్తాలో ఏర్పాటుచేసిన ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొని ఖైరతాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి పి.విజయరెడ్డికి మద్దతు ఇచ్చి మహిళ ఉన్నతిని తెలియజేయాలని కోరారు. మహిళలు ఇంటికే పరిమితం కాదని, కుటుంబ బాధ్యతలు బాగోగులు చూసుకునే అమ్మ ప్రేమ చూపే వ్యక్తులని ప్రజాసేవే మా జీవితమనే కుటుంబ సభ్యురాలు కీర్తిశేషులు మాజీ సీఎల్పీ నేత మంత్రి పి.జనార్దన్ పేరు జీవితాంతం ప్రజల గుండెల్లో ఉంటుందన్నారు. పార్టీలు కుల మతాలకు అతీతంగా ప్రాంతాలకు అతీతంగా పేదల పక్షాన ఏ సమ యం లోనైనా ఒంటరిగా వచ్చి అండగా నిలబడే ఏకైక నాయకుడు పీజేఆర్ అని, ఆయన గూడు లేని వారికి సొంత గూడును కల్పించిన మహోన్నతమైన వ్యక్తి ఆయన వారసురాలిగా వచ్చిన విజయరెడ్డి మళ్ళీ పేదలు బహు జనులకు అండగా ఉంటూ వారి అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తుందని పార్టీ ఆ విషయాన్ని మిగతా 2లో

వదంతులు నమ్మొద్దు

జనరల్ చెకప్‌కు వెళ్లా : సీపీ సందీప్ శాండిల్య



నవతెలంగాణ-సిటీబ్యూరో

వందతులు నమ్మొద్దని, తాను జనరల్ చెకప్‌కు వెళ్లాలని నగర సీపీ సందీప్ శాండిల్య తెలిపారు. సీపీ కార్యాలయంలో ఉండగా సీపీ తీవ్ర అస్వస్థతకు గురయ్యారని, ఆయనను వెంటనే హైదర్‌గూడలోని అపోలో ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారని సోమవారం సోషల్ మీడియాలో జోరుగా ప్రచా రం జరిగింది. విషయం తెలుసుకున్న సీపీ ఓవీడియోను విడుదల చేశారు. తనకు స్పాండలైటీస్‌లో బీపీ ఉండడంతో కాస్త గిల్టీనెస్ వచ్చిందన్నారు. జనరల్ చెకప్ కోసం అపోలో ఆస్పత్రికి వెళ్లినట్టు తెలిపారు. తాను ఆరోగ్యంగా ఉన్నానని ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. తిరిగి మంగళ వారం విధుల్లోకి వస్తానని చెప్పారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
హైదరాబాద్
HMDA
మంగళవారం | నవంబర్ 21, 2023 | www.navatelangana.com

కాంగ్రెస్ చీకటి కష్టాలను ప్రజలు గుర్తుంచుకోవాలి

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి

నవతెలంగాణ-యాచారం

కాంగ్రెస్ పాలనలో కరెంటు చీకటి కష్టాలను ప్రజలంతా గుర్తుంచుకోవాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి గుర్తు చేశారు. సోమవారం యాచారం మండల పరిధిలోని మంతన్ గౌరెల్లి, చేసి తండా, మాల్, నల్లవెల్లిల్లో కిషన్ రెడ్డి ఎన్నికల ప్రచార రోడ్ షోను నిర్వహించారు.

IN THE COURT OF HONLBE PRL DISTRICT JUDGE, MEDICHAL MALAKAJGIRI DISTRICT, AT: MAAKAJGIRI
G.W..O.P.NO. 93 OF 2023

Between:
1. YELKA PAVANI, W/o Late Y. KAMALAKAR REDDY, Aged about:43 Years, Occ: House Wife,
2 Yelka Aashrit Ready S/o late Y Kamalakar Reddy Age 16 years Occ: Student Both are R/o FLAT No 505, Raheja Vistas, Road No 12 Nachaaram I.D.A, Medichal Malakgiri District
Petitioner No2 is represent By his natural mother Petitioner No 1
....Petitioner

AND

1.YELKA ANURAG REDDY, S/o Y KAMALAKAR REDDY Age 19 years OCC;STUDENT, R/o FLAT No 505, Raheja Vistas, Road No 12,Nachaaram I.D.A, Medichal Malakgiri District. 2. All concerned
.......Respondents

NOTICE

To
All concerned

Please take notice that the above case is filed by the petitioner before the Honble Court for permittingth-epetitioner no. 1 to sell the 1/2 share of the petitioner.no2 in Flat NO 505 admeasuring 1345 sq feet locatedonthe 5th floor of the Tower -A in Plot No 27/A,Road No 12 in Sy No 124 part situated NacharamVillage Uppal Mandal Medichal Malakgiri District for prevailing market value or any other sum to respective purchasersor other person who would be purchasing same at a further better price in the interest of minor son that is Petitioner No 2 Yelka Aashrit Reddy and same is posted for objection of interested person on 08-12-2023 at 10:30 A.M. if any interested person do not appear in person or through their counsel on the said date, the case will be heardand determined in your absence.

Petition schedule property

All that part and parcel of the Flat NO 505 admeasuring 1345 sq feet located on the 5 th floor of theTower -A in Plot No 27/A,Road No 12 in SyNo 124 part situated Nacharam Village Uppal Mandal Medichal MalakgiriDistrict, and bounded as follows;- **NORTH** : By open to sky
SOUTH : By open to sky
EAST : By open to sky
WEST : By 6ft wide corridor

(BY THE ORDER OF THE COURT)
K.VENKAT REDDY
Counsel for the Plaintiffs
FLAT No 202,, Ranjit Towers, Opp: Kotak Mahendra Bank, Dilshuknagar, Hyderabad

IN THE COURT OF THE HON'BLE II JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT: HYDERABAD
O.S. No. 5225 OF 2023

Between:
SANTOSH SESODIA AND OTHERS
.....PLAINTIFFS
AND
TASHILDAR AND ANOTHER
.....DEFENDANTS

To,
ALL CONCERNED

Please take notice that the above named Plaintiffs filed the above plaint against the Defendants stating that the Plaintiffs are the only legal heirs of **LATE B.KAMAL CHAND JAIN** and they are praying the Hon'ble Court to declare them as Legal Heirs and pass decree in their favour and the above posted on **06-12-2023 at 10:30 A.M.** before the Hon'ble Court for your appearance, therefore you are hereby informed to file your objection, if any either in person or through your counsel duly instructed otherwise the above matter will decided according to law.

// BY ORDER OF THE HON'BLE COURT //
ANSHUL AGARWAL
ADVOCATE,
#1-2-298, Amarnath Kunj, St No.7, Domalguda, Hyderabad-500029 T.S. PH No.8801617471

IN THE COURT OF THE HON'BLE XIX JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURTS AT HYDERABAD
O.S.N0.4224 of 2022

Between:-
Canara Bank, Kachiguda Branch, Hyderabad
.......Plaintiff

And

M/s Universal Printers and others
.....Defendant

To
1.M/s. Universal Printers, a Partnership firm registered under the provisions of the Indian Partnership Act, 1932, with office at D.No. 3-1-347, Nimboliadda, Kachiguda, Hyderabad-500027, Rep.by its Partners, 1.Mr. Moizuddin Mansoor and 2.Mr. Ariffudin Farooqui.
2.Mr.Moizuddin Mansoor S/o Md.Ninhaj Uddin Farooqui, aged major Occ: Business, R/o 3-1-298, Nimboliadda. Kachiguda, Hyderabad 500027.
3.Nr.Arifuddin Farooqui S/O Minhaz Uddin Farooqui, aged major Oce: Business, R/o 3-1-298, Nimboliadda, Kachiguda, Hyderaba 500027.

Take notice that the above named Plaintiffs have instituted the above suit against you for recovery of Rs.6,70,106/- together with costs and future Interest. You are hereby summed to appear before the Hon'ble Court in person on the 08th December, 2023, at 10.30 am. In default of your appearance on the day aforementioned, the suit will be heard and determined in your absence.

//By Order of the Court//
//By OrderC of the Court//
N.Venugopala Rao
Advocate
1-2-234/2/1, PLOT NO.2/P, ROAD N0.4, SRL COLONY, KOTHAPET, HYDBRABAD
9849264568

IN THE COURT OF THE HON'BLE IX JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURTS AT HYDERABAD
O.S.No.14 of 2020

Between:-
Canara Bank, Afzalgunj Branch, Hyderabad
......Plaintiff

And

Sri P.V.L.N.Prasad and another
.....Defendant-2

To
1.Sri R.Jagan Reddy S/o Late R.Kista Reddy, aged about 68 years, Occ: Kerosene Dealer, R/o H.No.2-2-1130/4, Flat No.601, Sridhar Kalyani Plaza, New Nallakunta Hyderabad. PH NO: 9133509776.

Take notice that the above named Plaintiffs have instituted the above suit against you for recovery of Rs.1,81,564/- together with costs and future interest. You are hereby summoned to appear before the Hon'ble Court in person on the 21st November, 2023, at 10.30 am. In default of your appearance on the day aforementioned, the suit will be heard and determined in your absence.

//By Order of the Court//
N.Venugopala Rao
Advocate
1-2-234/2/1, PLOT NO.2/P, ROAD N0.4, SRL COLONY, KOTHAPET, HYDBRABAD
9849264568

IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE: AT : MEDCHAL
O.S.No. 594 of 2023

Between:
Kurapati Bhargavi, W/o.late Aitha Aravind @ Aravind Kumar, R/o.Flat No.301, Plot.No.13, Sri Vishnu Heights, KVR Rainbow colony, Bachupalli village and Mandal, Medchal Malkajgiri District
.....Plaintiff

And

1.Bhupathi Sandya Rani, W/o Praveen, C/o M.Madhu Latha H.No.T-260/B, Nagarjuna colony, Gowthampur, Chunchupally Mandal, Bhadradri Kothagudem district.
2.Whom so ever concerned
.....Defendants

To,
Whom so ever concerned

Take notice that the plaintiff filed the above suit for declaration to declare the plaintiff as legal heir of the deceased Aitha Aravind @ Aravind Kumar, who died on 16-11-2021. The above suit is posted to 18-12-2023. If any person having any objection in respect of the claim made by the plaintiff, they may appear before the said Hon'ble Court at 10.30 a.m. by person or through an Advocate, failing which the matter will be decided on merits.

// BY ORDER OF THE COURT //
V.V.RADHA KRISHNA & ASSOCIATES ADVOCATES
506, B-Block, Mahalakshmi Estates, Opp: Maharashtra Bank, Nizampet Road, Kukatpally, Hyderabad - 500 085
Cell No. 9949298552.
Counsel for the Plaintiff

IN THE COURT OF THE HON'BLE Prl. JUNIOR CIVIL JUDGE, MEDCHAL DISTRICT. AT: MEDCHAL
O.S. No.90 of 2017

Between:
Vangeti Ram Reddy S/o.V.Sai Reddy. aged about 53 yrs. Occ: Agriculture. R/o.H.No.2-54, Girm apur Village, Medchal Mandal, Medchal Malkajgiri District
.....Plaintiff

And

Bavanam Srinivas Reddy (died) per LR's & others
.....Defendants

To.
1.Bhavanam Prathima W/o.Late Bhavanam Srinivas Reddy. aged about 54 yrs, Occ: Housewife.
2.Bhavanam Anirudh Reddy S/o. Late Bhavanam Srinivas Reddy. aged about 28 Yrs
3.Bhavanam Ruthvik Reddy S/o. Late Bhavanm srinivas Reddy. aged about 70.
All are R/o.Plot No. 4A, B-2-293/82/HE/4, Road No.70. Andhra Jyothi Paper Office, Huda Enclave, Shaikpet. Jubilee Hills, Hyderabad

That the above plaintiff filed the above suit for Perpetual injunction against the defendants before Hon'ble Prl. Junior Civil Judge, Medchal. The said suit stands posted to **23-11-2023** for yours appearance. If you fail to appear before the above said court on **23-11-2023 at 10-30 A.M.**, the case will be decided in your absence.

// BY THE ORDER OF THE COURT//
A. SRINIVAS GOUD
ADVOCATE
NH-44 Biside Bank of Baroda. Medchal Telangana-500401
Cell No. 9347554471

IN THE COURT OF THE IX ADDL DISTRICT JUDGE, RANGA REDDY DIST, AT: L.B.NAGAR
I.A.No.873 2022
IN
O.S.NO.1503 OF 2022

BETWEEN
Smt. Atteli Sakkamma and others
.....Plaintiffs/Petitioners
AND
S.Penta Reddy and others
....Defendants/Respondents

To
3.Smt.Vasantha, W/o.Raji Reddy, D/o.Sama Penta Reddy, Aged about 40 years, Oce; Housewife, R/o.Shamshabad, R.R.Dist.,
9.K.Pratap Reddy, S/o.K.Shanker Reddy, Aged about 72 years, Occ; Business,
10.K.Venkat Reddy, S/o.K.Pratap Reddy, Aged about 42 years, Occ; Business,
11.K.Srivardhan Reddy, S/o. K.Pratap Reddy, Aged about 39 years, Occ; Business,
12.K.Pramodh Reddy,S/o.K.Pratap Reddy, Aged about 37 years, Occ; Business, No.9to12 are R/o.H.No. 3-1-63, Hyderguda Village, Attapur, Rajendranagar mandal, R.R.Dist.,
13. Smt.N.Madhuri,W/o.N.Madhu kar Reddy.Aged about 37 years, Occ; Housewife, R/o.H.No.10-102, S.N.Colony, RC Puram, Medak District.
(Respondents No.s 3 and 9 to 13)

NOTICE

Please take notice that the above mentioned I.A.No 873/2022 is filed by the petitioner/Plaintiff against you/Respondents 3 and 9 to 13, seeking injunction to not to change the nature of the suit schedule property in O.S No.1503/2022 and the same stands posted to 13.12.2023,at.10.30.a.m. for your appearance either in person or through your Advocate on the above said date before the Hon'ble IX Addl. District Judge, Ranga Reddy District at L.B.Nagar, otherwise the case will be decided as per law. Hence, this Notice.

(BY ORDER OF THE HON'BLE COURT)
Dr.B.SHAI REDDY
ADVOCATE
Flat No.G-3, SRI SAI NIVAS APTS , H.No. 17-98, Kamala Nagar Dilsukhnagar,Hyderabad-060.
sayeebachi@gmail.com
Cell: 9441186886

ప్రభుత్వ పథకాలే ప్రజలకు శ్రీరామ రక్ష

మంత్రి సబితా ఇంద్రారెడ్డి

నవతెలంగాణ-బడంగ్ పేట్



మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మామిడిపల్లి, రంగనాయకుల కాలనీలో రోడ్ షో లో మహేశ్వరం నియోజకవర్గ అసెంబ్లీ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి సబితా ఇంద్రారెడ్డి రోడ్ షోలకు అపూర్వ స్పందన వచ్చింది. మహిళలు, యువత, ప్రజలంతా కారు గుర్తుకు ఓటు వేసి అభివృద్ధి ప్రధాతను గెలిపించుకుంటామని నినదించారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అభివృద్ధికి పాటుపడుతున్న బీఆర్ఎస్‌కి రానున్న ఎన్నికల్లో పట్టం కట్టాలని, అభివృద్ధి కొనసాగించుకుందామని సబితా ఇంద్రారెడ్డి పిలుపునిచ్చారు. పెద్ద ఎత్తున తరలివచ్చిన ప్రజలనుద్దేశించి సబితారెడ్డి మాట్లాడుతూ....ఆనాడు వర్షాలు వస్తే ఇపుడు పోటీలో ఉన్న నాయకులు ట్రాక్టర్‌లో తిరిగితే, మోకల్లోతు నీళ్లలో నేను తిరిగానని, కరోనాలో కనిపించని నేతలు, కష్టాల్లో కనబడని నేతలు నేడు మీ ముందుకు వస్తున్నారని పేర్కొన్నారు. కాలనీల సంక్షేమానికి కృషి చేసానని, అందరి ఆశీర్వాదాలు కావాలన్నారు.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT JUDGE: MANCHERIAL
I.A No 381 OF 2020
In
L.G O.P No 02 OF 2010

Between:
Bolishetti Hanumaiah.
... Petitioner
//And//
Gukonda Mallesh and others
... Respondents

To
R-35. Katam Suresh, S/o: Narayana, Age 35 years, Occp: Government Employee, R/o: H No: 29-1345/7, Kakatiya Nagar, East Maredpalli, Secunderabad.
R-46. Goli Harika @ Adi Sravanthi, W/o: Naveen kumar, D/o: Adi Jagan Rao, Aged 26 years, Occp: House wife, R/o: Plot No 401, H No: 8-7-197/155/P, Laxmi Bhargavi Homes, Swarna Dhama Nagar, Beside St. Andrews School, Old Bowenpalli, Thirumalgiri, Secunderabad.
R-62. Konda Rajeshwar Rao, S/o: Chandra Shekar, Aged 44 years, Occp: Real estate business, R/o: Flat No 403, Sadakshi Avenue, Street No 04, Karthikeya Nagar, Hyderabad.

Take notice that the petitioner has filed above **I.A No 381/2020** for restoration of main case. The case is posted to **06-12-2023** for your appearance. On that day, you are hereby directed to appear before the Hon'ble Court at 10-30 A.M either in person or through Advocate to file your defense if any; otherwise the petition will be heard and determined in accordance with law.

//By order of the Hon'ble Court//
Sd/-
T. BALA BHASKAR
Advocate
Counsel for petitioner

IN THE COURT OF THE HON'BLE AJCJ CUM VII AMM, R.R. DISTRICT, AT:HAYATNAGAR
O.S. NO. 454 OF 2020

BETWEEN:
Lingala Sreekar Reddy
...Plaintiff.
AND
Gaddam Babaiah and others
... Defendants.

To
D8. B.Sathaiah S/o B.Balraj Aged: about 43 years, Occ: Business
R/o H.No.Lashkerguda Village, Hayathnagar Mandal Ranga Reddy District.

Take notice that the plaintiff has filed the above suit for Declaration of Title and to declare registered sale deeds as null and void and for recovery of possession against you and this Hon'ble Court was pleased to order for steps by way of paper publication for your appearance before the above court on **06.12.2023, AT 10:30 AM** either in person or through an authorized advocate and answer the claim of the plaintiff, failing which the above suit will be heard and decided as per material available on record..

//BY ORDER OF THE HON'BLE COURT//
J.VENKAT RAM REDDY
ADVOCATE
Flat No.301,Veenusvilla Apts,, Srilaxminagar, LB Nagar, Hyderabad -68
Mobile: 9849702358
Counsel for the Plaintiff

IN THE COURT OF THE HON'BLE VII JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURTS AT HYDERABAD
O.S.No.4897 of 2022

Between:-
Canara Bank, Tolichowki Branch, Hyderabad
.....Plaintiff

And

M/s Vinayaka Swamy Electricals And Air Cooler
.....Defendant

To
M/s Vinayaka Swamy Electricals and Air Cooler, Represented by its Sole Proprietor Sri J.Srikanth S/o J.Srihari, aged about 34 years, Occ: Business, R/o 9-1-29/1/A, Pillar No.12, Langer House, Hyderabad-500008. PH NO: 9160149991.

Take notice that the above named Plaintiffs have instituted the above suit against you for recovery of Rs.4,32,943/- together with costs and future interest. You are hereby summoned to appear before the Hon'ble Court in person on the 30th November, 2023, at 10.30 am. In default of your appearance c,n the day aforementioned, the suit will be heard and determined in your absence.

//By Order of the Court//
N.Venugopala Rao
Advocate
1-2-234/2/1, PLOT NO.2/P, ROAD N0.4, SRL COLONY, KOTHAPET, HYDBRABAD
9849264568

NOTICE

IN THE COURT OF THE CHAIRMAN: MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL (DISTRICT JUDGE) : AT NALGONDA :
I.A.No. 314 OF 2022
IN
O.P.No. 803 OF 2014

BETWEEN:
Koraboina @ Koragoni Sairam, rep.by his Guardian & mother Koraboina @ Koragoni Parvathamma.
...PETITIONER/CLAIMANT.
AND
H.Suryavathi and 2 others.
...RESPONDENTS/ RESPONDENTS.

To,
Hanumanthugari Sai Ganesh S/o Srinivas, R/o.H.No.17-1-391/32, Saidabad Colony, Hyderabad, Telangana. (Driver of Maruthi Swift Car bearing No.AP-29BE-6930).

Take notice that the above named Petitioner filed the above case for grant of compensation against you and the said case is posted to 28-11-2023 for your appearance. Therefore,you are hereby informed to be present on 28-11-2023 at 10-30 a.m., in person or through Pleader before the above said court, failing which the matter will be decided against your absence.

// BY ORDER OF THE COURT//
G.AMARENDAR REDDY
Advocate,Nalgonda.
Nalgonda
Date:21.11.2023.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
మంగళవారం | నవంబర్ 21, 2023 | www.navatelangana.com

ఎమ్మెల్యే ముఠా గోపాల్ గెలుపునకు సమిష్టిగా కృషి చేస్తాం



నవతెలంగాణ - ముషీరాబాద్

ఎమ్మెల్యే ముఠా గోపాల్ గెలుపు కై కార్యకర్తలమంతా ఏకమై సమిష్టిగా పనిచేస్తామని రాంనగర్ మాజీ కార్పొరేటర్ వీ.శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ అడిక్‌మెట్ డివిజన్ అధ్యక్షులు బల్ల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా అడిక్ మెట్ డివిజన్ లోని మేడి బావి బస్తీ, టీఆర్టి కోటర్స్, ఈ సేవ గల్లీ, శ్రీనివాస షాపింగ్ మాల్ గల్లీ, ఫాతిమా మసీద్ వద్ద తదితర ప్రాంతాల్లో కార్యకర్తలు పెద్ద ఎత్తున ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వీ.శ్రీనివాస్ రెడ్డి, బల్లా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రచారంలో కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొంటున్నారన్నారు. ప్రజల నుంచి వస్తున్న స్పందన చూస్తే భారీ మెజారిటీతో గెలుపొందడం ఖాయమన్నారు. ఈ పాదయాత్రలో డివిజన్ ప్రధాన కార్యదర్శి సురేందర్, నేత శ్రీనివాస్, అస్లాం, నాగులు, టైలర్ శ్రీనివాస్, పూనం ప్రవీణ్, ప్రశాంత్, శ్రీకాంత్, సునంద, టక్కర్ శీను ,తదితర నాయకులు పాల్గొన్నారు.

అడ్డగుట్టను ఆదర్శ ప్రాంతంగా తీర్చిదిద్దాం

▶ తీగుల్ల పద్మారావు గౌడ్

నవతెలంగాణ-ఓయూ

సికింద్రాబాద్‌ను జంటనగరాల్లోని అభివృద్ధిలో అగ్ర కేంద్రంగా, అడ్డగుట్టను అభివృద్ధికి చిరునామగా తీర్చిదిద్దిన ఘనత తమదేనని డిప్యూటీ స్పీకర్, సికింద్రాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. అడ్డగుట్ట లోని వివిధ బస్తీలో పద్మారావు గౌడ్ తన ఎన్నికల ప్రచారాన్ని స్థానిక కార్పొరేటర్ లింగాని ప్రసన్న లక్ష్మి శ్రీనివాస్‌తో కలిసి సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి పనులను చేపట్టామని, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్లో తమదే అగ్ర స్థానమని డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. స్థానికుల అభిమతాలకు అనుగుణంగా అడ్డగుట్టలో అన్ని సదుపాయాలను కల్పించేందుకు తాము ప్రత్యేక చొరవ తీసుకుంటున్నామని పద్మారావు గౌడ్ తెలిపారు. అడ్డగుట్ట ప్రజల చిరకాల స్వప్నం నేరవేర్చేలా ఇటీవల రూ.72 కోట్లతో తుకారాం గేటు ఆర్ యు బీ నిర్మించామని, వారి ప్రయోజనార్థమై రూ.13 కోట్ల ఖర్చుతో ఆసుపత్రిని నిర్మిస్తున్నామని తెలిపారు. సీతాఫలమండీ ప్రభుత్వ స్కూల్ లో



కొత్త జూనియర్, డిగ్రీ కాలేజీలను తామే నెలకొల్పామని, వాటికీ కొత్త భవనాలను నిర్మించే బాధ్యతను కుడా తామే చేపట్టి ముఖ్యమంత్రి నుంచి రూ.30 కోట్ల మేరకు ప్రత్యేక నిధులను సాధించామని తెలిపారు. కుట్టి వెల్లోడి ప్రభుత్వ ఆసుపత్రికి రూ.12 కోట్ల మేరకు నిధులను సమకూర్చి కొత్త భవనాలను నిర్మిస్తున్నామని వివరించారు. సీతాఫలమండీ ప్రజల అవసరాలను గుర్తించి ఆయా సదుపాయాలను కల్పిస్తున్నామని పేర్కొన్నారు. అడ్డగుట్ట బీ సెక్షన్, డీ సెక్షన్, వడ్డెర బస్తీ, రియో పాయింట్, తుకారం గేటు, తదితర ప్రాంతాల్లో పద్మారావు గౌడ్ ఈ సందర్భంగా పర్యటించి ఓటర్లను కలుసుకున్నారు. వివిధ ప్రదేశాల్లో స్థానికులు పద్మారావు గౌడ్ కు ఘన స్వాగతం పలికారు. డివిజన్ పరిధిలో ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. పెద్ద సంఖ్యలో అడ్డగుట్ట నాయకులు, కార్యకర్తలు పద్మారావుతో కలిసి పాదయాత్రలో పాల్గొన్నారు. ఇదిలా ఉండగా పద్మారావు గౌడ్ నిర్వహించిన పర్యటనలో పలువురు ఇతర పార్టీల నేతలు కూడా పాల్గొని ఆయనకు మద్దతు తెలపడంతో పాటు బీఆర్ఎస్‌లో చేరారు. అడ్డగుట్ట టీడీపీ సీనియర్ నేత గణేష్ దంపతులు, అనుచరులు పద్మారావు గౌడ్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఖండువాలు కప్పి స్వాగతం పలికారు.

సెల్ టవర్‌ను వెంటనే తొలగించాలి



నవతెలంగాణ-ఓయూ

ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యు) ఉస్మానియా యూనివర్సిటీ కార్యవర్గం ఆధ్వర్యంలో సోమవారం ఓయూ చీఫ్ వార్డెన్ కొర్రెమ్మ శ్రీనివాస్‌ని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యు గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు మాట్లాడుతూ గర్ల్స్ హాస్టల్ భవనం పైన ఉన్న ఎయిర్టెల్ టవర్ ద్వారా వచ్చే రేడియేషన్ వల్ల విద్యార్థులకు అనేక రకాలైన టువంటి సమస్యలు నెలకొంటున్నాయని తలనొప్పి, మైగ్రేన్ బాడీపెయిన్స్ వంటి అనేక రకాల సమస్యలతో సతమతమవుతున్నారు. విద్యార్థినిల ఆరోగ్యానికి హానికరం కలిగించే ఈ ఎయిర్టెల్ టవర్‌ను తక్షణమే తొలగించి విద్యార్థినిల యొక్క ఆరోగ్యాన్ని కాపాడాలని ఇలాంటి హానికరమైన టువంటి వాటిని యూనివర్సిటీలో అనుమతించొద్దని కోరారు. లేని పక్షా న యూనివర్సిటీలో పెద్ద ఎత్తున విద్యార్థి ఉద్యమా లు చేపట్టి టవర్ తొలగించేంత వరకు ఉద్య మాన్ని కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యు ఓయూ నాయకు లు కే.శ్రావణ్, సుమన్, శ్రావణి, మనీషా, అనూ ష, నిహారిక, కాసింబి, సంపత్, పాల్గొన్నారు.

కార్తీక మాస వనభోజన మహోత్సవం

▶ ముఖ్యఅతిథిగా పాల్గొన్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి గోపీనాథ్



నవ తెలంగాణ- జూబ్లీహిల్స్

మధురానగర్‌లో కార్తీక వన భోజన మహోత్సవం- శివపార్వతుల కళ్యాణం, సత్యనారాయణస్వామి వ్రతం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి గోపీనాథ్ పాల్గొని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వెంగళరావునగర్ డివిజన్ పరిధిలోని మధురానగర్ బి-బ్లాక్ సోమవారం కార్తీక మాస వన భోజన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనారు. ఉత్సవాల్లో భాగంగా శివ పార్వతుల కళ్యాణ మహోత్సవం, సత్యనారాయణస్వామి వ్రతం, బి-బ్లాక్ లోని ఫ్లాట్ నెంబర్ 59 వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్, కార్పొరేటర్ దేదీప్య విజయ్, రామకృష్ణశివ పార్వతుల నిర్వాహకులు శ్రీకాంత్ రెడ్డి, శివ రామకృష్ణ వర ప్రసాద్, రాజేందర్ ప్రసాద్, సాయి రఘు, రాము కుమార్, నాయకులు చిన్నరమేష్, శ్యాం రావు, నాగార్జున రెడ్డి, తదితరులు పాల్గొన్నారు కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొనారు.

కాంగ్రెస్‌లో చేరిన అదం విజయ్

నవతెలంగాణ-ఓయూ



టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి సమక్షంలో బీజేపీ సీనియర్ నేత, మాజీ కార్పోరేటర్ సికింద్రాబాద్ నియోజకవర్గానికి చెందిన ఆదం విజయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. స్థానిక సికింద్రాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి సంతోష్ విజయం కోసం కృషి చేస్తానని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు.

ఎంఐఎం నుండి బీఆర్ఎస్‌లో చేరికలు



నవతెలంగాణ- జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి గోపీనాథ్ సమక్షంలో రహమత్ నగర్ డివిజన్ లోని శ్రీ రామ్ నగర్‌లో బీఆర్ఎస్ నాయకులు ఇమ్రాన్ ఆధ్వర్యంలో రహమత్ నగర్ డివిజన్ శ్రీ రామ్ నగర్‌కు చెందిన యువకులు ఏఐఎంఐఎం పార్టీ నుండీ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ పార్టీ యూత్‌ను అన్నీ విధాలా ప్రోత్సహిస్తుందని ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ తెలిపారు. శ్రీ మాగంటి గోపీనాథ్ సుమారు 100 మంది సభ్యులు కి బీఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలో కి ఆహ్వానించారు. మాగంటి గోపీనాథ్ మాట్లాడుతూ యువత ఓటు హక్కుని వినియోగించుకోవాలని సరైన వారిని గెలిపించి రాష్ట్రాభివృద్ధికి కృషి చేయాలన్నారు. బీఆర్ఎస్ పార్టీలో చేరినవారు సలావుద్దీన్ అండ్ టీమ్ ఖాజా కలీమ్ అర్షద్ ముస్తఫా, బబ్లూ ఫుర్కాన్ వాహెద్ సమీర్ సాబెర్ అహ్మద్ సోహైల్ బీఐ మిత్ర బృందం తధితరులు పాల్గొన్నారు.



సంక్షేమ పథకాలను ఇంటిఇంటికి వెళ్లి వివరించాలి

జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ మాగంటి గోపినాథ్ ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం బోరబండ్ డివిజన్ బూత్ కమిటీ సమావేశాన్ని ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ క్యాంపు కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే గోపినాథ్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు, నియో జకవర్గంలో ఇంటిఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలను వివరించాలన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ కంచుకోటగా మారడానికి ప్రతి కార్యకర్త బాగా కష్టపడ్డారని ప్రశంసించారు. అభివృద్ధి పనులను ఎప్పటికపుడు ప్రజలకు తెలియచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అద్యక్షులు కృష్ణమోహన్, డివిజన్ నాయకులు విజయ్ కుమార్, కో ఆర్డినే టర్ విజయసింహారెడ్డి, ఇంచార్జి సిరాజ్, భూపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుకు బెయిల్.. ఫిలింనగర్‌లో సంబరాలు...

నవతెలంగాణ - బంజారా హిల్స్

హైకోర్టులో చంద్రబాబుకు రెగ్యులర్ బెయిల్ లభించడంతో జూబ్లీ హిల్స్ డివిజన్ టీడీపీ శాఖ ఆధ్వర్యంలో ఫిల్మ్ నగర్ చౌరస్తాలో సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా సైకో సీఎం పోవాలి, టీడీపీ అధికారంలోకి రావాలి, చంద్రబాబు సీఎం కావాలి అంటూ నినాదాలు ఇచ్చారు. అనంతరం మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జూబ్లీహిల్స్ డివిజన్ అధ్యక్షుడు సలీం, ప్రధాన కార్యదర్శి



భవాని, తెలంగాణ శాఖ మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి దాసరి మాల్యావతి, డివిజన్ మహిళా విభాగం అధ్యక్షురాలు విజయలక్ష్మి, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి పి.యాదగిరి, ఎస్సీ విభాగం అధ్యక్షుడు కొడంగల్ యాదయ్య, ఉపాధ్యక్షులు బెంజిమెన్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

25న పరేడ్ గ్రౌండ్‌కు సీఎం కేసీఆర్ రాక

▶ సభ ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి శ్రీనివాస్ యాదవ్



నవతెలంగాణ-కంటోన్మెంట్

సీఎం కేసీఆర్ 25న పరేడ్ గ్రౌండ్‌లో బహిరంగ సభ నిర్వహించనున్నారని సనత్ నగర్ నియోజకవర్గ అభ్యర్థి మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, సికింద్రాబాద్ నియోజకవర్గ అభ్యర్థి పద్మారావు, కంటోన్మెంట్ అభ్యర్థి లాస్య మద్దతుగా పరేడ్ గ్రౌండ్‌లో ఈ సభ నిర్వహిస్తున్నారు. ఈ మేరకు సోమవారం మంత్రి శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు అధికారులతో కలిసి ఏర్పాట్ల విషయంపై చర్చించి రూట్ మ్యాప్‌ను కూడా పరిశీలించారు. సభకు నగరంలోని అన్ని నియోజకవర్గాల నుండి పెద్ద ఎత్తున హాజరవుతారని తెలిపారు. తొమ్మిదిన్నర సంవత్సరాలలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి లాస్య నందిత మాజీ ఉపాధ్య క్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ శ్రీనివాస్, ఎమ్మెల్యే ముఠా గోపాల్, తెలంగాణ బేవరేజ్ కార్పొరేషన్ చైర్మన్ గజ్జల నాగేష్ బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లిహిల్స్
మంగళవారం | నవంబర్ 21, 2023 | www.navatelangana.com

నిరుపేద ఇంటి నిర్మాణానికి జడ్పీటీసీ చేయూత



నవతెలంగాణ-ఆమనగల్

కడ్తాల్ మండలం గానుగుమర్ల తాండా గ్రామ పంచాయతీ పరిధిలోని కానుగుబాయి తాండాకు చెందిన కొర్ర రవి ఆర్థిక ఇబ్బందులతో తన ఇంటి నిర్మాణాన్ని అసంపూర్తిగానే వదిలి పెట్టాడు. విషయం తెలుసుకున్న జిల్లా పరిషత్ గ్రామీణాభివృద్ధి శాఖ స్టాండింగ్ కమిటీ సభ్యులు, కడ్తాల్ మండల జడ్పీటీసీ సభ్యులు జర్పుల దశరథ్ నాయక్ సోమవారం తాను స్థాపించిన జర్పుల రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రవి కుటుంబానికి రూ.10 వేలు ఆర్థికసాయం అందజేశారు. అదేవిధంగా స్థానిక ఉపసర్పంచ్ శారదా పాండు నాయక్ రవి ఇంటి నిర్మాణానికి తన వంతు సహాయంగా రూ.5 వేలు అందజేశారు. ఈకార్యక్రమంలో నాయకులు వెంకటయ్య, జంగయ్య, రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గత కలెక్టర్ ఆదేశాలు అమలు కాకుండా చూడండి

(మొదటిపేజీ తరువాయి)

సమంజసమని ప్రశ్నించారు. ఈ విషయాన్ని తాము కొత్త కలెక్టర్ గౌతం దష్టికి తీసుకెళ్లగా ఆయన తమ సమస్యను సావధానంగా విన్నారని, అసలు సమస్యను పూర్తిగా అర్థం చేసుకున్నారని, సానుకూలంగా స్పందించారని రైతులు ఆనందం వ్యక్తం చేశారు. ఇంతకు ముందు ఏ కలెక్టర్ కూడా తమ సమస్యను ఈ విధంగా ఆలకించలేదని, అర్థం చేసుకోలేదని తెలిపారు. గత కలెక్టర్ ఇచ్చిన ఆదేశాలపై త్వరలో కోర్టుకు వెళ్తామని రైతులు వెల్లడించారు. సర్వే నెంబర్లు 323-407 వరకు గల దాదాపు 1065 ఎకరాల భూమిని కొంత మంది రైతులు 45 ఏండ్ల క్రితమే కొనుగోలు చేసుకుని, సాగు చేసుకుంటున్నారని తెలిపారు. ఈ భూములకు దస్తావేజులు, పాసు పుస్తకాలు కూడా వారు కలిగి ఉన్నారనితెలిపారు. కొంత మంది రైతులకు రైతు బంధు కూడా వస్తుందని పేర్కొన్నారు. అయితే, అసలు సమస్య ధరణి పోర్టల్ వచ్చిన తర్వాత మొదలైందని, అప్పటి నుంచి (రెండున్నరేండ్లుగా) ఈ రైతులు సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కారణం భూములను అమ్మిన వారి వారసులు ఇది తమ భూమి అని, తాము అనలేదని కోర్టుకు వెళ్లటమే అని తెలిపారు. కోర్టుకు వెళ్లిన వారి సర్వే నెంబర్లకు తమ మొత్తం భూముల సర్వే నెంబర్లకు సంబంధం లేదన్నారు. కొనుగోలు చేసుకున్న రైతులు. కాదు తాము అమ్మలేదంటున్నారని తెలిపారు. ఇందులో రెవెన్యూ అధికారుల పాత్రపై ఆ భూములను కొనుగోలు చేసిన రైతులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నట్టు తెలిపారు. కారణం రెవెన్యూ అధికారులు రైతులు కొనుగోలు చేసిన మొత్తం భూములను ధరణి పోర్టల్లో ప్రొహిబిట్ లిస్టులో పెట్టారని, అప్పటి నుంచి రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇటు రెవెన్యూ అధికారులు, అటు కోర్టుల చుట్టూ తిరుగుతున్నారని తెలిపారు. ఇందులో మంత్రులు, రెవెన్యూ ఉన్నతాధికారులు కొంత కాలం తర్జన బర్జలు చేశారని గుర్తు చేశారు. భూములు కొనుగోలు చేసిన రైతులు తమ భూములను రక్షించుకోవాలని నానా ఇబ్బందులూ పడుతున్నారని తెలిపారు. తమ భూములను ధరణి నిషేధిత జాబితా నుంచి తొలగించి, తమకు దక్కేలా చేయాలని, క్రయ, విక్రయాలు, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ తదితర లావాదేవీలు నిర్వహించుకోటానికి అవకాశం కల్పించాలని, తమ భూములను ఇతరుల పేర మార్చటానికి వీలు లేదని కోరుతూ వస్తుంటే, తాము కోర్టుకు వెళ్లి ఆదేశాలు కూడా తెచ్చుకున్నా. వేరే వారి పేర మార్చటానికి ప్రయత్నాలు జరిగాయని, దాన్ని కూడా కోర్టు అడ్డుకున్నట్టు తెలిపారు. అయినా అప్పటి కలెక్టర్ అవేమీ పట్టించుకోకుండా తాను బదిలీ అయిపోవటానికి ముందు గత నెల 7న రైతుల భూములను ఆపోజిట్ వారి పేర (1965 లో లీగల్ ఎయిర్‌గా ఉన్న వారి పేర) మార్చాలని ఆదేశాలు ఇచ్చినట్టు గుర్తు చేశారు. దీన్ని తెలుసుకున్న సాగు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తూ కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. పాత కలెక్టర్ ఇచ్చిన ఆదేశాలు అమలు కాకుండా చూడమని వేడుకున్నారని, ఈ విషయమై కోర్టుకు కూడా వెళ్తామని చెప్పారు.

ఎన్నికల వేళ.. ఆతిథ్య మేళా..!

(మొదటిపేజీ తరువాయి)

గ్రామ, మండల స్థాయి కమిటీలతో సమావేశాలు నిర్వహించడం.. ఎన్నికల్లో విజయం కోసం సమాలోచనలు చేయడం, సాయంత్రం అనుచరుల నివాసాలు, ఆఫీసులు, కన్వెన్షన్ సెంటర్లు, ఫాం హౌస్‌ల్లో గెట్ టు గెదర్ పార్టీల్లో మునిగి తేలుతున్నారు. కాలనీ, అపార్టుమెంట్, గెటెడ్ కమ్యూనిటీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు యువజన సంఘాలు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులను ఆహ్వానిస్తున్నారు. వివిధ రకాల మాంసాహార వంటకాలతోపాటు ఖరీదైన మద్యం బాటిళ్లను సరఫరా చేస్తున్నారు. ఒకవైపు అభ్యర్థి గెలుపునకు ఏ విధంగా కృషి చేయాలనే అంశంపై చర్చిస్తూనే.. మరో వైపు సుక్కు ముక్కతో ఎంజాయ్ చేస్తున్నారు. ముఖ్యంగా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని మేడ్చల్ నియోజకవర్గంలో ఈ దావత్‌లు ఎక్కువగా జరుగుతున్నట్టు సమాచారం. ఇటీవలే మేడ్చల్, జవహర్‌నగర్‌లలో పలువురిపై కేసులు నమోదయ్యాయి.

మామిడి తోటలో మందు పార్టీ..

మేడ్చల్ నియోజకవర్గంలోని జనవహర్‌నగర్‌లో ఎన్నికల నిబంధనలను తుంగలో తొక్కి మామిడి తోటలో మందు పార్టీ నిర్వహించారు. జవహర్‌నగర్‌లోని లక్ష్మీ నరసింహ్మా కాలనీ సమీపంలోని ఓ ఫామ్‌హౌస్ (మామిడితోట)లో స్థానిక కార్పొరేటర్లు, ఓ పార్టీ నాయకులు వందలాది మంది ఈ విందు పార్టీకి హాజరయ్యారు. ఎన్నికల సమయంలో ఓ పార్టీ నాయకులు ప్రజలకు డబ్బు, విందు భోజనాలు ఏర్పాటు చేస్తున్నట్టు ఆరోపణలు కూడా వచ్చాయి. మామిడి తోటలో మందు పార్టీ జరుగుతుందని సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పలు మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. పలువురిని అదుపులోకి తీసుకున్నారు. ఎన్నికల అధికారుల సూచనల మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

ప్రభుత్వ ఉపాధ్యాయులకు మందు పార్టీ

ఎన్నికల విధులు నిర్వహించే ఉపాధ్యాకులకు ఓ రాజరీయ పార్టీ మందు, విందు ఏర్పాటు చేసింది. ఓ ఉపాధ్యాయ సంఘానికి చెందిన నేతలను తమ వైపు తిప్పుకోవడానికి ఆ పార్టీ గుండ్లపోచంపల్లి మున్సిపాల్టీ పరిధిలోని కండ్లకోయ నిమ్మల గార్డెన్‌లో సాయంత్రం మందు, విందు ఏర్పాటు చేసింది. పోలింగ్ రోజు బూత్‌కు చేరుకునే వృద్ధుల ఓట్లను తమ పార్టీకి వేయించుకోవాలన్నదే ఈ పార్టీ ముఖ్య ఉద్దేశం. ఓటు వేయడానికి వచ్చే వృద్ధులకు సహాయంగా కుటుంబ సభ్యులను బూత్ వరకు అనుమతిస్తారు. లోపలికి మాత్రం రానివ్వరు. ఓటు వేయడంలో వృద్ధులకు పోలింగ్ సిబ్బంది సహకరిస్తారు. ఆ సమయంలో తమ పార్టీకి ఓటు పడేలా చేసేందుకు ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉపాధ్యాకులను మందు, విందుతో సదురు రాజకీయ పార్టీ ఖుషీ చేసింది. ఈ నేప థ్యంలో అధికార పార్టీకి చెందిన నాయకులు ఎంత జాగ్రత్త వహించినా సాధ్యం కాలేదు. మందు కిక్కులో కొందరు మందు పార్టీ దృశ్యాలను సోషల్ మీడియాలో వైరల్ చేశారు. ఎన్నికల సమయంలో ప్రభుత్వ ఉద్యోగులు పార్టీ చేసుకోవడంపై సమాచారం అందుకున్న ఎన్నికల అధికారులు సోదాలు చేశారు.

IN THE COURT OF THE HON'BLE VII JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURTS AT HYDERABAD
I.A.No. 701 of 2022
O.S.No.2239 of 2019

Between:
Canara Bank, Ashok Nagar Branch, Hyderabad .....Plaintiff
And
Smt Bhaki Shoba .....Defendant

To
Smt Bhaki Shoba W/o B.Yadagiri, aged about 39 years, Occ: Business, R/o 2-3-528/A, Nallakunta, Besides Fever Hospital, Hyderabad-500049. PH NO: 8187837234.

Take notice that the above named Plaintiffs have instituted the above suit against you for recovery of Rs.1,10,596/- together with costs and future interest. You are hereby summoned to appear before the Hon'ble Court in person on the 28th November, 2023, at 10.30 am. In default of your appearance on the day aforementioned, the suit will be heard and determined in your absence.

//By OrderC of the Court//
N.Venugopala Rao
Advocate
1-2-234/2/1, PLOT N0.2/P, ROAD N0.4, SRL COLONY, KOTHAPET, HYDBRABAD
9849264568

FORMAT C-1

Declaration about criminal cases

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate: YENUGU SUDARSAN REDDY
S/o. Late SATTI REDDY, Aged about 46years,
H.No.2-16, Aushapur Village, Ghatkesar Mandal,
Medchal-Malkajgiri District, PIN-501301

Name of political party: BHARATIYA JANATA PARTY (BJP)
Name of Election: LEGISLATIVE ASSEMBLY. TELANGANA
*Name of Constituency: MEDCHAL ASSEMBLY (43)

I YENUGU SUDARSAN REDDY, a candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases


SI.No	Name of Court	Case No. and status of case	Section(s) of Acts concerned and brief description of offence(s)
1.	V ADDL M.M. Medchal- malkajgiri AT L.B. Nagar	C.C.No.176/2017 Pending/Trial	447,427,379 IPC Trespass, Mischief Thift
2.	V ADDL M.M. Medchal- malkajgiri AT L.B.Nagar	Crime.No.639/2023 Pending/for filing Charge Sheet	452,427,504,506 r/w 34 IPC House trespass Mischief Criminal intimidation
3.	V ADDL M.M. Medchal- malkajgiri AT L.B.Nagar	C.C No.4719/2020 Pending/Notice	211 of AAE ACT, 171E OF IPC Bribery
4.	V ADDL M.M. Medchal- malkajgiri AT L.B.Nagar	C.C No.4031/2022 Pending/Notice	147,149,290,341,504 IPC Rioting V.liability Pubile nuisance.
5.	Hon,ble SC/ST COURT R.R.Dist. AT L.B.Nagar	S.C No.38/2019 Pending/Schudule	368,384,R/W.34IPC. 3(1),r,s,3,(2)(ua) of sc/ct act Kidnap Extortion, sc/st act
6.	Hon,ble SC/ST COURT R.R.Dist. AT L.B.Nagar	S.C No.223/2021 Pending/ Examination	188,506, 3(1),r,s,3,(2) ua) of sc/ct act Criminal Intimidation sc/st act

(B) Details about cases of conviction for criminal offences

Sl. No.	Name of the Court & Date(s) of order(s)	Description of the offence(s) & Punishment imposed
	Nil	Nil

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి
మంగళవారం | నవంబర్ 21, 2023 | www.navatelangana.com

పజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత బీఆర్ఎస్‌దే



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సోమవారం సూపర్ సీనియర్ సిటిజన్స్ ను కలిసి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే కేపీ.వివేకానంద కే తమ అమూల్యమైన ఓటు వేసి హ్యాట్రిక్ ఎమ్మెల్యే గెలిపించాలని డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, కార్పొరేటర్ ప్రణయ ధనరాజ్ యాదవ్ కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతీ కాలనీల సంక్షేమ అభివృద్ధికి ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ఎంతగానో తోడ్పాటును అందించారని రానున్న రోజుల్లో కార్పొరేషన్ మరింత అభివృద్ధి చెందుతుందని తెలియజేసారు.

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి చేరికలు



నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి డివిజన్‌లో తురుపాటి కృష్ణవేణి బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు, యూత్ నాయకులు దీపక్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలో అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్తి బండి రమేష్‌ని గెలిపించుకోవాలని అన్నారు. నీతికి, నిజాయితీగా నిలువెత్తు నాయకుడు అలాగే ప్రస్తుతం మా నియోజకవర్గానికి ఒక మార్గదర్శిగా పంపించిన రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆలోచనలు చాలా బాగున్నాయని అన్నారు. బీఆర్ఎస్‌లో 8 సంవత్సరాల నుంచి నాయకునికి అన్నింటిలో మేము సైతం అని అండగా ఉన్నాం కానీ, మమల్ని పట్టించుకోలేదని వాపోయారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి స్వచ్ఛందంగా చెరుతున్నామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి బండి రమేష్, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోర్డినేటర్ డాక్టర్ సత్యం శ్రీరంగం కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తనతో పాటు 50 మంది కార్యకర్తలు చేరడం జరిగిందని తెలిపారు. ఈ చేరికల్లో సీనియర్ నాయకులు భాస్కర్, రమేష్, సునీల్ శ్రీనివాస్, మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బర్రెలక్క (శీరిష)కు ప్రజా పార్టీ, సామాజిక తెలంగాణ పొలిటికల్ ఫ్రంట్ మద్దతు

- ప్రజా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, సామాజిక తెలంగాణ పొలిటికల్ ఫ్రంట్ ఛైర్మెన్ డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్

నవతెలంగాణ-సిటీబ్యూరో

కొల్లాపూర్ నియోజకవర్గం స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి బర్రెలక్క (శిరిష)కు ప్రజా పార్టీ, సామాజిక తెలంగాణ పొలిటికల్ ఫ్రంట్ పూర్తి మద్దతు ఉంటుందని ప్రజా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, సామాజిక తెలంగాణ పొలిటికల్ ఫ్రంట్ చైర్మెన్ డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ తెలిపారు. సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. నిరుద్యోగుల సమస్యలపై పోరాటం చేస్తున్న బర్రెలక్కకు కొల్లాపూర్ నియోజకవర్గంలోని బహుజనులు, నిరుద్యోగులు, యువత, విద్యార్థులు, రైతులు పూర్తి మద్దతు తెలిపి విజిల్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. దశాబ్దాల కాలంగా కొల్లాపూర్ నియోజకవర్గాన్ని దొరలే పరిపాలిస్తున్నారన్నారు. బహుజన బిడ్డ, సమాజం పైన పూర్తి అవగాహన ఉన్న వ్యక్తి విద్యావంతురాలైన బర్రెలక్కకు నియోజకవర్గంలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల ప్రజలందరూ అండగా నిలబడాలన్నారు. కొల్లాపూర్ నియోజకవర్గంలోని ప్రజా పార్టీ కార్యకర్తలు, సామాజిక తెలంగాణ పొలిటికల్ ఫ్రంట్ సభ్యులందరూ బర్రెలక్క గెలుపు కోసం నిరంతరం కృషి చేస్తారన్నారు.

కాంగ్రెస్‌కు మద్దతు తెలిపిన ప్రిస్టిన్ ప్లేస్ రాంకి-1 వాసులు



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రిస్టిన్ ప్లేస్, రాంకీ-1 అపార్ట్‌మెంట్ వాసులు వేర్వేరుగా ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి కుమారుడు కొలన్ వెంకట్రామ్ రెడ్డి, సమావేశంలో పాల్గొని కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారంటీలను వివరించారు. వారు ఎదుర్కొంటున్న సమస్యలను శ్రద్ధగా విని రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో వారి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో వారు హన్మంత్ రెడ్డికి సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు సొంటి రెడ్డి పున్నారెడ్డి, జోష్నా శివా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తొమ్మిదేండ్లలో ఎంతో అభివృద్ధి చేశాం..



- ఎమ్మెల్యే కేపీ వివేకానంద్
- ప్రతిపక్ష నాయకుల మాటలకు మోసపోయి అభివృద్ధిని ఆగం చేయొద్దు

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, 131 కుత్బుల్లాపూర్ డివిజన్ ఎన్నికల ప్రచారంలో సిల్వర్ స్ప్రింగ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యే కేపీ వివేకానంద అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ ఏకగ్రీవ తీర్మానం చేసి మద్దతు పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం పనిచేసే బీఆర్ఎస్ ప్రభుత్వమే అనడానికి నిదర్శనంగా గత తొమ్మిదేండ్ల కాలంలో 131 డివిజన్‌ను కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి అభివృద్ధి చేశామన్నారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో మూడవ నెంబర్ పై ఓటు వేసి భారీ మెజార్టీతో హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిల్వర్ స్ప్రింగ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జి.రాజేందర్, ఉపాధ్యక్షులు లాల్ చంద్ విశ్వకర్మ, ప్రధాన కార్యదర్శి ఈ.రాకేష్, కోశాధికారి ఆర్.ఏ. పద్మనాభరావు తదితరులు పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, సూరారం గ్రామంలో సోమవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఐడీఏ సూరారం పారిశ్రామిక వాడలో మౌలిక వసతుల కల్పనలో విశేషంగా కృషి చేసినందుకు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ విబికే ఇండస్ట్రియల్ అసోసియేషన్ సభ్యులు ఏకగ్రీవ తీర్మానం చేసి మద్దతు పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ నూతన పరిశ్రమల ఏర్పాటులోనే రాష్ట్ర అభివృద్ధి దాగి ఉందని గ్రహించి ఏర్పాటుకు కొత్త పాలసీని తీసుకొచ్చిన ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమేనన్నారు. ముచ్చటగా మూడవసారి గెలిపించి భారీ మెజార్టీతో హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షుడు పుప్పాల భాస్కర్, సిద్ధిక్, ఎమ్.ఎస్.వాసు, విబికే ఇండస్ట్రియల్ అసోసియేషన్ చైర్మెన్ వారాల వినోద్, వైస్ చైర్మెన్ రఘునాథ్, తదితరులు పాల్గొన్నారు.



జగద్గిరిగుట్ట: అభివృద్ధి చేసే నాయకుడికి ప్రజలు అండగా నిలబడాలని కుత్బుల్లాపూర్ నియోజక వర్గ ఎమ్మెల్యే బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ అన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా ఆదివారం సాయంత్రం గాజుల రామారం డివిజన్ పరిధి వీనస్ ఎన్‌కేవ్‌లో సదాశివరెడ్డి మిత్రబృందం ఎమ్మెల్యే స్థానిక కార్పొరేటర్, గ్రేటర్ స్టాండింగ్ కమిటీ సభ్యులు రావుల శేషగిరిల సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వరాష్ట్రం ఏర్పడిన తర్వాత నగర శివారు ప్రాంతాల అభివృద్ధి మరింత వేగవంతం అయిందన్నారు. బీఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీతో హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో దీన్ దయాల్, విజయలక్ష్మి దేవి, రాహుల్, చంద్రాలతో పాటు 50 మంది ఉన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కస్తూరి బాలరాజ్, ఎస్.కమలాకర్, నవాబ్ పాషా, తెలంగాణ సాయి, చిన్న చౌదరి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



దుండిగల్: రాష్ట్ర ముదిరాజ్ సంఘం నాయకులు ,రాజకీయ సీనియర్ నాయకులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ సీఎం కేసీఆర్ సమక్షంలో ఇటీవల బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆయనను గజమాలతో ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, ఇతర ప్రజా ప్రతినిధులు సత్కరించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ బహదూర్‌పల్లిలోని వెంకటేశం ఫంక్షన్ హాల్‌లో సోమవారం కాసన్ జ్ఞానేశ్వర్ సన్మాన సభ కార్యక్రమం ఘనంగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ హాజరు కావడంతో ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ నియోజకవర్గ, ఎన్నికల ఇన్‌చార్జి, శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కె.పి వివేకానంద్ , ఇతర ప్రజాప్రతినిధులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజును గజమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీడీపీ పార్టీ తెలంగాణ అధ్యక్ష పదవికి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ రాజీనామా చేసి బీఆర్ఎస్ పార్టీలో చేరడం బిఆర్ఎస్ పార్టీకి మరింత బలాన్ని చేకూరిచిందన్నారు. సీనియర్ నాయకులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ చేరికతో తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ కొట్టడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు, మున్సిపల్ చైర్మెన్లు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, యువజన నాయకులు, కో ఆప్షన్ సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



శేరిలింగంపల్లి అభ్యర్థి రవికుమార్ యాదవ్ భారీ బైక్ ర్యాలీ

నవతెలంగాణ-కూకట్‌పల్లి

శేరిలింగంపల్లి బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి రవి కుమార్ యాదవ్, ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా, మాజీ ఎమ్మెల్యే బిక్షపతి యాదవ్‌తో కలిసి అభ్యర్థి రవి కుమార్ యాదవ్ రోడ్ షో నిర్వహించారు. వివేకానంద నగర్ నుంచి ప్రారంభమైన రోడ్ షోలో స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు, సురభి రవీందర్ రావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నవంబర్ 30 తేదీన జరిగే సార్వత్రిక ఎన్నికలో బీజేపీ అభ్యర్థి రవి కుమార్ యాదవ్‌ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూర్యారావు, చెన్నమనేని స్రవంతి తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి
మంగళవారం | నవంబర్ 21, 2023 | www.navatelangana.com

బాడీ బిల్డింగ్ పోటిలో విజేతలకు బహుమతులు ప్రధానం



నవతెలంగాణ- నేరేడ్‌మెట్

తెలంగాణ స్టేట్ బాడీ బిల్డింగ్ ఫిట్నెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అల్వాల్ లోని ఎంఆర్ కృష్ణ గ్రౌండ్ లో నిర్వహించిన ' బాడీ బిల్డింగ్ ఛాంపి యన్ షిష్ పోటీలు నిర్వహించారు. మిస్టర్ తెలంగాణ' కోసం వివిధ కేటగిరీలలో పోటీలు నిర్వహించారు. జార్జ్ ఫ్రాన్సిస్ నేతృత్వంలో జరిగిన ఈ పోటీలలో గెలిచిన వారికి సర్టిఫికెట్లతో పాటు షీల్డ్‌లను బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి, సీనియర్ నాయకుడు కన్నా రావు, చింతల శ్రీనివాస్ రెడ్డి, అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, జ్యోతి శ్రీనివాస్ గౌడ్, తదితరులు హజరై, విజేతలకు బహుమతి ప్రధానం చేశారు.

శెట్టి బలిజ కులస్తులు అన్ని రంగాలలో ఎదగాలి



- వై.ఎఫ్.సి.ఏ. జంట నగరాల అధ్యక్షులు దంపనబోయిన శ్రీనివాస్
- సందడిగా వనభోజన మహోత్సవాలు

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

రాష్ట్రంలో శెట్టిబలిజ కులస్తులు రాజకీయంగా, సామాజికంగా అన్ని రంగాలలో ఎదగాలని సమాజంలో ఎంతో గుర్తింపు పొందుతామని వై.ఎఫ్.సి.ఏ. జంట నగరాల అధ్యక్షులు దంపనబోయిన శ్రీనివాస్ అన్నారు. కార్తీక మాసం పురస్కరించుకొని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని చింతల్ డివిజన్, హెచ్ఎంటి కాలనీలో గల శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలోని హరిహర కళ్యాణమండపంలో కుత్బుల్లాపూర్, తో పాటు దిల్ సుఖ్ నగర్, కొండాపూర్, హఫీజ్ పేట్, ప్రాంతాలలోని శెట్టిబలిజ సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్తీక వనభోజన కార్యక్రమాలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కుత్బుల్లాపూర్ శెట్టిబలి సంఘం టీ.ఎస్.డబ్ల్యూ.ఏ. అధ్యక్షులు కండి బోయిన శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పిచ్చెట్టి సత్యనారాయణ, కార్యవర్గ సభ్యుల అధ్యక్షతన కార్యక్రమం కొనసాగింది. ఈ వనభోజన కార్యక్రమానికి జంట నగరాల నుంచి కాక శివారు ప్రాంతాల నుండి కులస్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన తోపాటు ఎస్.ఏ.ఎఫ్. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు వాసంశెట్టి సుభాష్, లు మాట్లాడారు. శెట్టిబలిజ కులస్తులు సంఘటితంగా ఉంటే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ఐకమత్యానికి నిదర్శనం ఈ వనభోజనాలు కార్యక్రమాలన్నారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ శెట్టిబలిజ సంఘం గౌరవ సలహాదారులు దొంగ సింహాచలం, చిట్టూరి సూర్యనారాయణ, చిట్టూరి సుబ్రహ్మణ్యం గుబ్బల వీరంశెట్టి, కోశాధికారి కట్టా సత్యనారాయణమూర్తి, ఉపాధ్యక్షులు వాసంశెట్టి నాగరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్లు మట్టపర్తి రామదాసు, వాసంశెట్టి విద్యాసాగర్, సంయుక్త కార్యదర్శి దంగేటి వీరసత్తయ్య పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లోకి వలసల జోరు : గాంధీ



నవతెలంగాణ-కూకట్‌పల్లి

శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మాదాపూర్ డివిజన్ పరిధిలోని ఖానమేట్ కాలనీ చెందిన రంగారెడ్డి జిల్లా బీజేపీ పార్టీ జనరల్ సెక్రటరీ, సీనియర్ నాయకులు జంగయ్య యాదవ్,ఆయన అనుచరగణం మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ గౌరవ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ , మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ ల ఆధ్వర్యంలో, వివేకానంద నగర్ లోని అరికే పూడి గాంధీ నివాసంవద్ద బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పు కున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆరేకపూడి గాంధీ మాట్లాడుతూ, శేరిలింగంపల్లి నియోజకవర్గంను ఎంతగానో అభివృద్ధి చేశామని, రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తామని, మంచి పనులు ఎన్నో చేశాం నిండు మనసు తో ఆశీర్వదించాలని ప్రభుత్వ విప్ గాంధీ తెలియచేసారు. పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలని, కార్యకర్తలే పార్టీ శ్రీ రామ రక్ష అని, ఈ నాడు యువత మొత్తం బీఆర్ఎస్ వైపే ఉందనీ ,యువత ఈ రోజు పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని తెలిపారు. సంక్షేమ పథకాలను చూసి ఇతర పార్టీలకు చెందిన సీనియర్ నాయకులు సైతం తమ వెంట రావడం పార్టీకి శుభసూచకం అన్నారు. శేరిలింగంపల్లిలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీ ఖాళీ అయిందనీ ప్రభుత్వ విప్ ఆరేకపూడి గాంధీ తెలియచేశారు. ప్రతి ఒక్కరు బీఆర్ఎస్ పార్టీ పటిష్టతకు సైనికుడిగా పనిచేయాలని, బీఆర్ ఎస్ పార్టీని బలోపేతం చేయాలని పేర్కొన్నారు. అందరికి మంచి భవిష్యత్తు ఉంటుందని, ప్రతి ఒక్కరం కష్టపడి బంగారు తెలంగాణలో భాగస్వాములం అవుదామని గాంధీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు సాంబశివరావు, గుమ్మడి శ్రీనివాస్,మధుసూదన్ రెడ్డి, బృందరావు, రాంచందర్ ,యాదమ్మ ,సత్యారెడ్డి కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, శ్రేయభిలాషులు పాల్గొన్నారు.

అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం చేయూత



- మర్రి రాజశేఖర్ రెడ్డి

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాల అభివృద్ధికి చేయూతనిస్తుందని బీఆర్ఎస్ మల్కాజగిరి నియోజక వర్గం అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం అల్వాల్ డివిజన్ పరిధిలోని శుభశ్రీ గార్డెన్ వద్ద ఏర్పాటు చేసిన అల్వాల్ - మల్కాజగిరి (హైదరాబాద్ - మేడ్చల్ - రంగారెడ్డి) హెచ్ఎంఆర్ ద్విచక్ర వాహన ఆటో మొబైల్స్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన ఆత్మీ య సమ్మేళనం కార్యక్ర మానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ..ఎన్నో ఏండ్లుగా మెకానిక్, కార్మిక యూనియన్‌లతో అవినావభావ సంబంధాన్ని కలిగి ఉన్నానని చెప్పారు. ఈ ఎన్నికలలో తనను గెలిపిస్తే, మీ సంక్షేమానికి పని చేస్తానని తెలిపారు. కేసీఆర్‌ను మూడోసారి ముఖ్య మంత్రి చేసుకోవాలని, దీని కోసం ప్రతి ఒక్కరూ కారు గుర్తు కు ఓటు వేసి బీఆర్ఎస్‌ను గెలిపించుకోవాలనన్నారు. ఈ కార్యక్రమంలో కల్వకుంట్ల తేజేశ్వర్ రావు, కార్పొరేటర్లు విజయశాంతి, అనిల్ కిషోర్, శ్రీధర్ గౌడ్, పరమేష్, హెచ్ఎంఆర్ మెకానిక్స్ అధ్యక్షుడు అశోక్, తదితరులు పాల్గొన్నారు.

మల్కాజిగిరి: బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే మల్కాజిగిరి లో మర్రి రాజశేఖర్ రెడ్డి గెలుపుకు దోహదపడతాయని మల్కాజిగిరి అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి సతీమణి మర్రి మమత రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని మిర్జాలగూడ రాజా నగర్, రాజా శ్రీనివాస నగర్ తదితర ప్రాంతాలలో ఆమె స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రామ యాదవ్, మల్కాజిగిరి సర్కిల్ ఎన్నికల ఇన్‌చార్జి జితేందర్ రెడ్డితో కలిసి ఆమె ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేసి మరీ రాజశేఖర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేకల రాము యాదవ్, గౌతమ్ నగర్ డివిజన్ ఇన్‌చార్జ్ నరసింహ యాదవ్, బిక్షపతి , మల్లేష్ ముదిరాజ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మల్కాజిగిరి : మల్కాజిగిరి నియోజకవర్గం అభివృద్ధి కొరకు పనిచేసే నాయకుడు బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డిని గెలిపిద్దాం అంటూ సోమవారం మల్కాజిగిరి చికెన్ షాప్స్ అసోసియేషన్ అధ్యక్షులు జి రాజు ఆధ్వర్యంలో ఆనంద్ బాగ్ నుండి నేరేడ్ మెట్ వరకు ఉన్న చికెన్ షాప్ ఓనర్స్ కలుస్తూ, స్టిక్కర్లను అంటిస్తూ, సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలను వారికి వివరిస్తూ ప్రచారంను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ మురుగేష్, జెఎసి వెంకన్నలు పాల్గొని మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంలో సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబంకు చేరాయని తెలిపారు. మర్రి రాజశేఖర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు విజయ్, అజయ్ గౌడ్, రాజేష్, యాప్రాల్ శ్రీనివాస్ రెడ్డి, సత్యనారాయణ, సుందర్ తదితరులు పాల్గొన్నారు.



సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌కి శ్రీరామ రక్ష

- బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలోని పేదలకు అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీ కి శ్రీరామ రక్ష అని శేరిలింగంపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని హైదర్ నగర్‌లో గల శ్రీ దుర్గా మైసమ్మ దేవాలయంలో కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేసి హైదర్ నగర్ లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి హైదర్ నగర్, రాం నరేష్ నగర్, నందమూరి నగర్,జయభారత్ నగర్,నిజాంపేట్ రోడ్డు ,సెవెన్ హిల్స్ , అల్లపూర్ సొసైటీ కాలనీలలో ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే మాట్లాడుతూ రాబోయే ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ విజయమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నాం అన్నారు. అన్ని వర్గాల



ప్రజల అభ్యున్నతి తోడ్పడే విధంగా మ్యానిఫెస్టో ఉందన్నారు. ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యేగా గాంధీని అఖండ మెజారిటీతో గెలిపించుకుంటామని కాలనీ వాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, శ్రేయభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి సుభిషి గౌతమి అపార్ట్‌మెంట్ వారి విజ్ఞప్తి మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి సందర్శించి, వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో మీ సమస్యలు అన్నింటినీ తాను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంతో పాటు వారి సంపూర్ణ మద్దతు తెలిపారు.

నవతెలంగాణ-దుండిగల్



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మేడ్చల్-ఉప్పల్
మంగళవారం | నవంబర్ 21, 2023 | www.navatelangana.com

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడుగా టి. శ్రీధర్, ప్రధాన కార్యదర్శిగా వెంకట్రామిరెడ్డి ఎన్నిక





నవతెలంగాణ-శామీర్‌పేట

తెలంగాణ పీఆర్టీయూ మేడ్చల్,మల్కాజ్‌గిరి జిల్లా నూతన అధ్యక్షుడిగా టి.శ్రీధర్, ప్రధాన కార్యదర్శిగా రామిడి వెంకట్రారామిరెడ్డి, గౌరవాధ్యక్షులుగా యం.మోహన్‌రెడ్డిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం పీఆర్టీయూ తెలంగాణ భవన్ హైదరాబాదులో ఏర్పాటు చేసిన ఎన్నికలలో హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు బాలాజీ ఎన్నికల పరిశీలకుడుగా వ్యవహారించారు. ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి మండల అధ్యక్షులు టి.శ్రీనివాస్‌రావు, మేడ్చల్ మండల అధ్యక్షులు జె.దేవేందర్, రాష్ట్ర బాధ్యులు యం.గోపాల్, కిషన్‌రావు ఉన్నారు.

బండారి లక్ష్మారెడ్డి గెలుపునకు ఇంటింటికీ ప్రచారం



నవతెలంగాణ-కాప్రా

బీఆర్ఎస్ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండా రి లక్ష్మారెడ్డి గెలుపు కోసం చర్లపల్లి కార్పొరేట ర్ బొంతు శ్రీదేవియాదవ్ డివిజన్ పరిధిలోని ఆదర్శనగర్, వాసవీ శివ నగర్, న్యూ వాసవీ శివ నగర్‌లో సోమవారం ఇంటింటికీ ప్రచారం నిర్వహించిచారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను, కేసీఆర్ చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుపై ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, బూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఐజీ కాలనీలో.. ఇంటింటా ప్రచారం



బండారి లక్ష్మారెడ్డి గెలుపునకు చర్లపల్లి డివిజన్ ఐజీ కాలనీలో కార్పొరేటర్ బొంతు శ్రీదేవియాదవ్ ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటేయాలని ప్రజలను కోరారు. ఆమె వెంట డివిజన్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, బూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ముదిరాజ్ సంఘం సభ్యులతో బండారి సమావేశం



మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలోని వేంకటేశ్వరనగర్ కాలనీ కమ్యూనిటీ హాల్ భవనంలో ముదిరాజ్ సంఘం సభ్యులు ఏర్పాటు చేసిన సమావేశానికి ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్‌రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డికి ముదిరాజ్ మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. అనంతరం లక్ష్మారెడ్డి మాట్లాడుతూ..ముదిరాజ్‌ల కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని తెలిపారు. కొందరికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కూడా వచ్చాయన్నారు. రాని వారు నిరుత్సాహ పడకూడదని, వారికి కూడా తప్పకుండా వస్తాయని తెలిపారు. ఇప్పటికే నియోజకవర్గానికి 100 పడకల ఆస్పత్రి మంజూరు అయిందని పేర్కొన్నారు.

ఈ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానన్నారు. ముదిరాజ్‌ల సంఘానికి సంక్షేమ భవనం లేదని బండారి దృష్టికి తీసుకెళ్లగా తప్పకుండా న్యాయం చేస్తానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్ష కార్యదర్శులు చెమ్మ సాయి కుమార్ ముదిరాజ్, ఐలయ్య ముదిరాజ్, ముదిరాజ్ కమిటీ సభ్యులు సత్యనారాయణ, కృష్ణమూర్తి, రాజేశ్వర్, శ్రీనివాస్, వెంకటేష్, విజయ్ కుమార్, ప్రవీణ్ కుమార్, తిరుపతయ్య ఉపేందర్, నరసింహ, వెంకటేష్, సిద్ధులు, శ్రీనివాస్, సత్యనారాయణ, శ్రీనివాస్, శేఖర్ గౌడ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వజ్రేష్‌యాదవ్ గెలుపు ఖాయం

- **మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్‌రెడ్డి**

నవతెలంగాణ-ఘట్కేసర్



కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్‌యాదవ్ గెలుపును ఎవరూ ఆపలేరని మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని ఔషాపూర్, అంకుషాపూర్, ఎదులాబాద్, మాధారం, మరిపెల్లిగూడ, వెంకటాపూర్, కొర్రెముల, చౌదరిగూడలో కాంగ్రెస్ రోడ్డు షో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ నక్క ప్రభాకర్ గౌడ్, ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్, బీ బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్, మండల అధ్యక్షుడు రాజేష్‌లు పాల్గొని మాట్లాడుతూ.. వజ్రేష్ యాదవ్ గెలుపు ఎవరూ ఆపలేరని అన్నారు. వజ్రేష్ జనం గుండెలో ఉన్నారని తెలిపారు. ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇక మల్లారెడ్డికి ఓటమి తప్పదని పేర్కొన్నారు. కార్యక్రమంలో కందుల కుమార్, గోపు బాలయ్య, భోజిరెడ్డి సుధాకర్, వినోద్, కట్ట ఆంజనేయులు, నవీన్, నాగేష్, వాణి, నరసింహారావు, పరమేష్ యాదవ్, మాధవరెడ్డి, వామన్‌రెడ్డి, సందీప్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, భక్తుల రామలింగం గౌడ్, గ్రామ అధ్యక్షుడు గంగిశంకర్, పాండాల చందు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చేతి గుర్తుపై ఓటేద్దాం..వజ్రేష్ యాదవ్ గెలిపిద్దాం

- **కాంగ్రెస్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ కొత్తకొండ ఇందిరా**



నవతెలంగాణ-జవహర్‌నగర్

చేతి గుర్తుపై ఓటేసి వజ్రేష్ యాదవ్ గెలిపిద్దామని కాంగ్రెస్ పార్టీ కాంటెస్టెడ్ కార్పొరేటర్ కొత్తకొండ ఇంధీరా అన్నారు. సోమవారం జవహర్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 18 డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొత్తకొండ వేణు ఆధ్వర్యంలో గబ్బిలాలపేటలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంధిరా మాట్లాడుతూ.. వజ్రేష్ యాదవ్ గెలుపు జవహర్ నగర్‌కు ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. జవహర్ నగర్ అభివృద్ధి చెందాలంటే వజ్రేష్ యాదవ్‌ను ఎమ్మెల్యేగా ఎన్నుకోవాలని అన్నారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ విజయ దుందుభి మోగించబోతుందని ధీమా వ్యక్తం చేశారు. మేడ్చల్‌లో వజ్రేష్ యాదవ్ భారీ మెజారిటీతో విజయం సాధించబోతున్నారని తెలిపారు.

విద్యా వ్యాపారి చామకూర మల్లారెడ్డిని ఓడిద్దాం



- **ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్**

నవతెలంగాణ-బోడుప్పల్

అక్రమ పద్ధతుల్లో అనేక విద్యా సంస్థలు నెలకొల్పి సేవ ముసుగులో విద్యా దోపిడీ చేస్తున్న బీఆర్ఎస్ మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థి చామకూర మల్లారెడ్డిని ఓడించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ అన్నారు. సోమవారం మేడిపల్లి మండల ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. అధికార, అంగ, ఆర్థిక బలంతో గెలవాలని ప్రయత్నిస్తున్న మల్లారెడ్డిని ప్రజలు ఓడించాలని అన్నారు. నియోజకవర్గంలో విద్యా రంగ అభివృద్ధి శూన్యం అన్నారు. గతంలో ఎంపీగా, ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి అయ్యాక నియోజకవర్గంలోని విద్యార్థి, యువతను పట్టించుకోలేదన్నారు. మల్లారెడ్డి అధికారాన్ని తన స్వార్థ ప్రయోజనాల కోసమే ఉపయోగించుకుంటున్నాడని తెలిపారు. యువతకు ఉపాధి కల్పించడంలో విఫలం అయ్యారని పేర్కొన్నారు. తన ప్రయివేట్ యూనివర్సిటీపై ఉన్న ప్రేమ పేద విద్యార్థులపై లేదన్నారు. అభివృద్ధికి అడ్డంకిగా ఉన్న మల్లారెడ్డిని ప్రజలు చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి చిన్న, ఎండీ అన్వర్, నాయకులు హరీష్, గోపి, అరవింద్, హేమంత్, మహేష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరిక



నవతెలంగాణ-కాప్రా

బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ నాయకులు నీలంరెడ్డి కాంగ్రెస్‌ను వీడిన కాంగ్రెస్‌లో చేరారు. వారికి కార్పొరేటర్ ప్రభుదాస్, డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఇంద్రానగర్ ఆటో స్టాండ్ సభ్యులు 30 ఏండ్లుగా కాంగ్రెస్ పార్టీలో పని చేశారు. అంతర్గత కలహాలతో కాంగ్రెస్‌ను వీడినట్లు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి గెలుపునకు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో పానుగంటి ఉపేందర్, నాగలక్ష్మి నర్సింహా, పంగ రాజు, కృష్ణ,సంపత్, విజయ్, గౌడ్, రవి, కుమార్, కుమార్, బిల్డర్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

బాల్య మిత్రులను కలిసిన బండారి లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-కాప్రా

బీఆర్ఎస్ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి సోమవారం తనతో చదువుకున్న బాల్యమిత్రులను కలిశారు. సోమవారం డీఏఈ కాలనీ ఈసీఐఎల్‌లో గల అటామిక్ ఎనర్జీ సెంట్రల్ స్కూల్‌లో బాల్య మిత్రులను కలిసి చిన్ననాటి జ్ఞాపకాలను, స్మృతులను గుర్తు చేసుకున్నారు. తమతో కలిసి చదువుకున్న లక్ష్మారెడ్డి బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. బండారి గెలుపునకు సహకరిస్తామని మిత్రులు తెలిపారు. ఎమ్మెల్యేగా గెలిచి ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మేడ్చల్-ఉప్పల్
మంగళవారం | నవంబర్ 21, 2023 | www.navatelangana.com

చంద్రబాబుకు బెయిల్ ..కార్యకర్తల సంబురాలు



నవతెలంగాణ-కాప్రా

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకు బెయిల్ వచ్చిన సందర్భంగా డాక్టర్ ఎఎస్‌రావు నగర్ డివిజన్ TSIIC కాలనీలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు కలిసి స్వీట్లు పంచుకుని సంబురాలు చేసుకున్నారు. సుప్రీం కోర్టులో బాబుపై పెట్టిన కేసులు అన్నీ కొట్టి వేయబడి కడిగిన ముత్యంలా బాబు బయటకు వస్తారని ఆశిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో టీ టీడీపీ ఉపాధ్యక్షులు టీజీకే మూర్తి, మాజీ కౌన్సిలర్ రాములు యాదవ్, టీ టీడీపీ మాజీ కార్యదర్శి నీరుకొండ సతీష్‌బాబు, టీ టీడీపీ టీఎన్టీయూసీ ప్రోగ్రాం సెక్రటరీ పసల ప్రసాద్, వెంకటేష్, శివాజీ ,రమేష్, రవి కుమార్, సైదులు, రాజు, మురళీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సెక్టోరియల్ అధికారులకు ప్రత్యేక శిక్షణ

నవతెలంగాణ-సిటీబ్యూరో

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో సెక్టార్ అధికారులు ప్రత్యేక శిక్షణను అందించారు. సోమవారం ఆదివాసీ కొమురం భీం భవన్‌లో జరిగిన శిక్షణా కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా అధికారి, జీహెచ్‌ఎంసీ కలెక్టర్ రోనాల్డ్ రోస్ పాల్గొన్నారు. ఎన్నికల్లో పాటించాల్సి నియమ నిబంధనలతో పాటు బాధ్యతల గురించి సెక్టార్ అధికారులకు వివరించారు. ఈవీఎంల నిర్వహణ, మాక్ పోలింగ్ గుర్తించి వివరించారు. పోలింగ్ రోజు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఓటరు ఇన్ఫర్మేషన్ స్లిప్‌లు పంపిణీ చేయడంలో సెక్ట్రోల్ అధికారుల బాధ్యత కీలకమన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీ.ఇ.ఓ జిల్లా కలెక్టర్ అనుదీప్, అడిషనల్ కమిషనర్ శంకరయ్య, జోనల్ కమిషనర్ వెంకటేష్ దొంత్రే, ఆర్‌ఓలతోపాటు తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ ఓటింగ్ స్లిప్లల పంపిణీ



నవతెలంగాణ-సిటీబ్యూరో

గ్రేటర్ హైదరాబాద్‌లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఇంటింటికీ ఓటరు స్లిప్పుల పంపిణీని విజయవంతంగా నిర్వహిస్తున్నారు. జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాలతో ఓటరు స్లిప్పులతో పాటు ఓటింగ్ విధానంపై అవగాహగాన కల్పిస్తున్నారు. ఓటరు స్లిప్పులో ఓటరు పేరు, పోలింగ్ కేంద్రం నెంబర్, బుక్‌లెట్‌లో ఆ నియోజకవర్గంలో పోటీ చేస్తున్న అభ్యర్థుల వివరాలున్నాయి. వాటిని వివరిస్తూ ఓటింగ్‌లో పాల్గొనే విధానంపై వివరిస్తున్నారు. గ్రేటర్ హైదరాబాద్‌తోపాటు మేడ్చల్ జిల్లాలో ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు కసరత్తు చేస్తున్నారు. సోమవారం ఉప్పల్ నియోజకవర్గంలోని ఓల్డ్ రామాంతాపూర్‌లో అంగన్‌వాడీ టీచర్లు ఇంటింటికీ తిరిగి ఓటర్ స్లిప్‌లను పంపిణీ చేశారు. అర్హులందరూ ఓటింగ్‌లో పాల్గొనాలని, ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ప్రజాస్వామ్యంలో ఓటు విలువైనది

- ప్రముఖ న్యాయవాది సామాజికవేత్త జీడిపల్లి రవీందర్‌రెడ్డి



నవతెలంగాణ-శామీర్‌పేట

ప్రజాస్వామ్యంలో ఓటు విలువైనదని, ఓటు మీ తలరాతను మార్చే వజ్రాయుధం అని, ఓటును నోటుకు అమ్ముకుని మద్యానికి బానిసలుగా మారొద్దని, ఎన్నికల సమయంలో అన్ని పార్టీల నాయకులు తాయిలాలతో మభ్యపెడుతారని, వాటికి లోనుకాకూడదని ప్రముఖ న్యాయవాది, సామాజిక వేత్త జీడిపల్లి రవీందర్‌రెడ్డి యువతకు సూచించారు. భారత రాజ్యాంగం ఓటుహక్కు కల్పించిందని తెలిపారు. ఓటు హక్కుతో నీతి, నిజాయితీ, నిబద్ధత కలిగిన సమర్థులైన నాయకులను ఎన్నుకునే గొప్ప అవకాశం రాజ్యాంగం కల్పించిందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

చీర్యాల లక్ష్మీ నృసింహా స్వామి ఆలయంలో సత్యనారాయణ స్వామి వ్రతాలు



నవతెలంగాణ-కీసర

చీర్యాల లక్ష్మీ నృసింహ స్వామి దేవాలయంలో సోమవారం భారీ ఎత్తున సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామి దర్శించుకున్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో కార్తీక దీపాలు వెలిగించారు. కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ చైర్మెన్ మల్లారపు లక్ష్మీ నారాయణ పాల్గొన్నారు.

భౌతిక దాడులకు భయపడేది లేదు

- మేయర్ ప్రవర్తన వీధి రౌడీల ఉంది
- బీఆర్ఎస్ ఆగడాలను ప్రజలు గమనిస్తున్నారు
- మీడియా సమావేశంలో కాంగ్రెస్ నేతలు



నవతెలంగాణ-బోడుప్పల్

అక్రమంగా ఎన్నికలలో గెలిచేందుకు మల్లారెడ్డి కుట్రలకు తెరలేపుతున్నాడని, మల్లారెడ్డి అగడాలకు అధికారులు వంతపడుతున్నారని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. సోమవారం పీర్జాదీగూడ నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నగర అధ్యక్షుడు తుంగతుర్తి రవి, ప్రధాన కార్యదర్శి పన్నాల శ్రీనివాస్ రెడ్డి,లీగల్ సెల్ జిల్లా చైర్మెన్ వంగేటి ప్రభాకర్‌రెడ్డి, బోడుప్పల్ కార్పొరేటర్ తోటకూర అజయ్ యాదవ్‌లు మాట్లాడుతూ.. ఆదివారం మేడిపల్లిలోని ఏవీ ఇన్ఫోప్రైడ్‌లోని ఒక అపార్ట్‌మెంట్‌లోని ఒక ప్లాట్‌లో మల్లారెడ్డి ఓటర్లను ప్రలోభాలకు గురి చేసేందుకు భారీగా నగదు నిల్వ చేశారనే సమాచారంతో ప్లైయింగ్ స్క్వాడ్, ఆర్వో, పోలీసులు తనిఖీలు చేయడానికి వెళ్లగా మద్యం మత్తులో తన అనుచరులతో అక్కడికి చేరుకున్న పిర్జాదీగూడ మేయర్ జక్క వెంకట్‌రెడ్డి కాంగ్రెస్ కార్యకర్తలపై దాడి చేయడం దారుణం అన్నారు. మహిళలు అని చూడకుండా పీర్జాదీగూడ నగర కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు శ్రీలత బద్రూ నాయక్ పట్ల అసభ్యంగా ప్రవర్తించడం సిగ్గు చేట్టన్నారు.

అపార్ట్‌మెంట్‌లో దొరికిన ఆధారాల ప్రకారం కేసులు నమోదు చేయాలి

ఎన్నికల అధికారుల తనిఖీలలో ఏవీ ఇన్ఫోప్రైడ్‌ప్లాట్ నెంబరు 207లో దొరికిన చీరలు, నగదు, ఇతర వివరాల ఆధారంగా మల్లారెడ్డిపై కేసు నమోదు చేయాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. ఓటర్లను ప్రలోభాలకు గురి చేయడానికి పుట్టిన రోజులు, పెండ్లి రోజులు ఎక్కడ జరిగినా బీఆర్ఎస్ నేతలే మందు పార్టీలు ఏర్పాటు చేస్తున్నారని మండిపడ్డారు. పై విషయాలపై ఆర్వోకు ఫిర్యాదు చేస్తే కనీసం స్పందించిన దాఖలాలు లేవని వాపోయారు. ఇప్పటికైనా అధికారులు బీఆర్ఎస్ నేతలపై కేసులు నమోదు చేయాలన్నారు. లేని పక్షంలో జిల్లా ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేస్తామన్నారు.

అధికారులు బీఆర్ఎస్‌కు వంత పాడుతున్నారు

ఎన్నికలలో గెలిచేందుకు బీఆర్ఎస్ నేతలు ఎన్నికల నిబంధనలను తుంగలో తొక్కుతున్న కూడా వారిపై ఎన్నికల అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి మల్లారెడ్డి, మేయర్ జక్క వెంకట్‌రెడ్డి అతడి అనుచరుల ఆగడాలకు స్వస్తి పలికే రోజు దగ్గరకు వచ్చిందన్నారు. మీరు ఎన్ని ప్రలోభాలకు గురి చేసినా ప్రజలు కాంగ్రెస్ వైపే ఉన్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మహిళల అధ్యక్షురాలు బద్రూ శ్రీలత నాయక్, మణిరాం నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ ముదిగొండ రమేష్, సురేందర్ రెడ్డి, నర్సయ్య గౌడ్, సవితారెడ్డి,బొడిగె ఉదయ్ రాజ్ గౌడ్,, పంగా రాజు, ఉదయ్ కుమార్, రంజిత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థులను ఆదరించండి



నవతెలంగాణ-కీసర

తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ఆదరించండని కాంగ్రెస్ మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డిలు అన్నారు. సోమవారం మండల పరిధిలోని గోధుమకుంట గ్రామంలోని యువకులు వజ్రేష్ యాదవ్, సుధీర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీతో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కీసర మండల అధ్యక్షుడు కొల కృష్ణయాదవ్, గోధుమకుంట ఎంపీటీసీ మంచాల కిరణ్ జ్యోతి ప్రవీణ్, కీసర మండల యూత్ అధ్యక్షుడు శివరాం రెడ్డి, వార్డు సభ్యులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

సెక్యూరిటీ సూపర్‌వైజర్ అదృశ్యం



నవతెలంగాణ-జవహర్‌నగర్

విధుల కోసమని ఇంటి నుంచి బటయకు వెళ్లిన సెక్యూరిటీ సూపర్‌వైజర్ అదృశ్యమయ్యాడు. ఈ సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ సీతారాం తెలిపిన వివరాల ప్రకారం... జవహర్ నగర్‌లోని ఎక్ససర్వీస్మెనా కాలనీలో రావు నాగరాజు, తన భార్య చంద్రకళ, ఇద్దరు పిల్లలతో కలిసి నివాసముంటున్నారు. నాగరాజు(38) యాప్రాల్లోని ఓ ప్రయివేట్ కంపెనీలో సెక్యూరిటీ సూపర్‌వైజర్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించేవాడు. ఈ నెల 13న నైట్ డ్యూటీకి వెళ్లి తిరిగి 14న ఇంటికి వచ్చాడు. ఈ క్రమంలో చంద్రకళకు తన అమ్మమ్మ మరణవార్త తెలిసింది. ఆమె అంత్యక్రియల కోసం దమ్మాయిగూడకు వెళ్లింది. చంద్రకళ భర్తకు ఫోన్ చేయగా డ్యూటీకి వెళ్లానని చెప్పాడు. ఈ నెల 18న ఇంటికి వచ్చిన చంద్రకళ మరోసారి భర్తకు ఫోన్ చేయగా స్పందించలేదు. నాగరాజు పనిచేసే కార్యాలయంలో విచారించగా ఈ నెల 14నుంచి డ్యూటీకి రావటం లేదని తెలిపారు. దీంతో అతని ఆచూకి కోసం చుట్టు పక్కల బంధువుల వద్ద వెతికినా సమచారం లభించలేదు. ఈ మేరకు కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



నవతెలంగాణ-కీసర

రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందిన ఘటన కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం చోటు చేసుకున్నది. సీఐ వెంకటయ్య తెలిపిన వివరాల ప్రకారం..మేడ్చల్ ప్రాంతానికి చెందిన నరేందర్(29) తన గ్లామర్ బైక్‌పై మేడ్చల్ నుంచి కీసర వైపు అతి వేగంతో వెళ్తుండగా యాద్గార్‌పల్లి గ్రామ సమీపంలోని డబుల్ బెడ్రూం క్వాటర్స్ సమీపంలోకి రాగానే అక్కడున్న కల్వర్టును ఢీ కొట్టడంతో నీటి గుంతలో పడి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవం



నవతెలంగాణ-శామీర్‌పేట

అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవాన్ని మున్సిపల్ కేంద్రంలోని తూంకుంట జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు రాగ జ్యోతి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె జీవించే హక్కు, రక్షణ పొందేహక్కు, భాగస్వామ్యపు హక్కు పిల్లలందరూ పొందేలా చూడాలని ప్రతిజ్ఞ చేయించారు. పిల్లలపై ఏదైనా అవాంఛనీయ ఘటన జరిగితే టోల్ ఫ్రీ నెంబర్ 1098 లేదా 112 డయల్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఈవో వసంత కుమారి, జిల్లా బాలల పరిరక్షణ అధికారి ఎండీ ఇంతియాజ్ రహీం, జిల్లా బాలల పరిరక్షణ సిబ్బంది, చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ కీర్తన తదితరులున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
HMDA
మంగళవారం | నవంబర్ 21 2023 | www.navatelangana.com

IN THE COURT OF THE HON'BLE CHAIRMAN MACT CUM CHIEF JUDGE: CITY CIVIL COURT AT: HYDERABAD
O.P. NO. 1151 of 2023

Between:-
N. Ramya and others ...Petitioner
And
Srikakulappu Panduranga Rao & others .....Respondents

To,
1. Srikakulappu Panduranga Rao S/o. S. Bhaskar Rao Aged about major occ: owner of the crime vehicle, R/o. 12-4-21R Mahalakshmi Nilayam, near Srilaxmi narasimha Balanagat, Moosapet Telangana. ....Respondent 1

Please take Notice that the above named Petitioner filed above OP against you and other for Compensation, Praying that the Hon'ble court for grant of compensation in favor of the petitioner. The Hon'ble Court posted the above case on **22-11-2023.at 10.30 am** for your appearance either in person or through an advocate, failing which the case will be heard and decided on merits in your absence.

(BY ORDER OF COURT)
M/s. S. RAVI KRISHNA KUMAR, Advocate
Malakpet, Hyderabad

IN THE COURT OF THE HON'BLE III RD ADDITIONAL DISTRICT AND SESSIONS JUDGE - II ND ADDITIONAL METROPOLITAN SESSIONS JUDGE PRINCIPAL FAMILY COURT MEDCHAL MALKAJGIRI DISTRICT AT:KUKATPALLY
I.A NO.982 OF 2022 IN O.S NO.106 OF 2022

BETWEEN:-
K. Srikanth S/o. K.Veeresham Aged about:- 38 Years, Occ:- Business, R/o. Plot No. 1, Spoorthy Educational Academy, Vysya Bank Colony, Hasmathpet Main Road, Secunderabad. .....PETITIONER/PLAINTIFF
AND
1. Smt J. Indira W/o. Veeresham, & others ....RESPONDENT/DEFENDANTS

To,
1.Smt J. Indira W/o. Veeresham, Aged about:- 57 Years, Occ:- Housewife, R/o. Flat No. 103, M.S. Apartment, Sri Krishna Colony, Dubai Gate, Old Bowenpally, Secunderabad
2.Sri J. Veeresham S/o. J. Venkaiah, Aged about:- 70 Years, Occ:- Business, R/o. Flat No. 103, M.S. Apartment, Sri Krishna Colony, Dubai Gate, Old Bowenpally, Secunderabad.

Please take notice that the above I.A. No.982 of 2022 in O.S.NO. 106 of 2022 is filed for Amendment of plaint at "Page No.3 after Para No.4 as to amend the prayed portion after "13 (b)(i) to declare the alleged Registered Sale Deeds vide Document Nos. 1099 of 2013 dated:- 20-05-2013, 1716 of 2013 & 1718 of 2013 dated:- 06-06-2013 registered before the office of S.R.O Balanagar, Ranga Reddy District as null and void" and the above Suit filed for Specific Performance against Defendants in respect of the suit Schedule of property, and the above I.A is posted to **05-12-2023** for your appearance. You are hereby directed to appear either in person or through your pleader with your defense if any, at 10-30 A.M, on the above said date before the Hon'ble Court, failing which the case will be heard and determined ex-parte.

(BY ORDER OF THE HON'BLE COURT)
Sd/-
M. MOHAN BUJJI, Advocate
Counsel for Plaintiff
Shop No. G-11, Opp: Ghanshyam Super Market, Picket, Sec-bad – 500015 (M) 9440753426,

PUBLIC NOTICE

The General public is hereby informed that our client Shriram Finance Limited, Habsiguda Branch Hyderabad, is dealing with financing business in the course of business **SMT.BUKYA SUNITHA W/O SRI BUKYA BALAJI** approached our client for finance and accepted to deposit his title deeds in respect of his property i.e.,

SCHEDULE OF THE PROPERTY

All that the piece and parcel of the Open Plot No.21 (Middle Part), admeasuring 100-00 Square Yards or 83.6 Square Meters in survey No.67, (as per Pahani in Survey No.67/Loo), situated at Kachavani Singaram Village, Ghatkesar Mandal, Medchal- Malkajgiri District, under Kachavani Singaram Grampanchayat and bounded by:
NORTH : Plot No.21 Northern Part
SOUTH : Plot No.21 Southern Part
EAST : Plot No.20
WEST : 25'-0" Wide Road

security for the loan availed by him, If any person or persons having any claim, right, title or interest in the above said property may approach the undersigned within 7 days from the date of this publication or else our client will proceed with the transaction.

K NAGA SRI VALLI
ADVOCATE
HIG II Block No..8, Flat no. 5
Baghlingampally,
Hyderabad - 500044
Email:Nagasri valli@yahoo.co.in
Mobile: 9395375845

IN THE COURT OF THE HON'BLE III JUNIOR CIVIL JDUGE, MEDCHAL MALKAJGIRI COURTS, AT: MEDCHAL.
O.S.NO. 646 OF 2023

BETWEEN:
1. Smt. KALIDINDI ANURADHA, W/o. Late K. Madhu,
2. Mr. KALIDINDI GAUTHAM S/o. Late K. Madhu,
3. Smt. KALIDINDI POOJA W/o. Sri. P.Adithya Krishna Varma And D/o. Late.K. Madhu
All are R/o. Plot No.140, NCL Enclave, Petabasheerabad, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist.,Telangana 500055 .... Plaintiffs
AND
1. All Concerned & others .....Defendants

To,
1. Respondent No.1
All Concerned
2. Respondent No.2
Mr. Anil Kumar, S/o. Not Known R/o. 27-64/12, Road No.2 R.K.Puram, Hyderabad-5000 56.
3. Respondent No.3
The Tahsildar, Quthbullapur Mandal, Quthbullapur, Medchal-Malkajgiri District, Telangana State.

Whereas the Plaintiffs namely Smt. Kalidindi Anuradha and others have filed the above Suit seeking declaration for declaring them as the legal heirs of Late Kalidindi Madhu before the Hon'ble III Junior Civil Judge , Medchal Malkajgiri District, at: Medchal.
The Hon'ble Court was pleased to order for publication to all concerned. Therefore All concerned who have any claim or objection against the petitioners claim are hereby summoned to appear before the Hon'ble III Junior Civil Judge, Medchal Malkajgiri District, at: Medchal., in person or through a pleader on **06-12-2023 at 10.30 A.M** and further you are hereby directed to file your objections/ claims and to produce the relevant documents in your support, otherwise the above case will be heard and determined on merits and in your absence. Hence this Court Notice.

(BY ORDER OF THE HON'BLE COURT)
M/s. K. KONDALA RAO, Advocates,
Flat No. 103,
Dr. K.L. Rao Residency,
Vidyanagar, Hyderabad-500 044.
Mobile No 9848274789

గౌరవనీయులైనా సీనియర్ సివిల్ జడ్జి, చేవెళ్ళ, రంగారెడ్డి జిల్లా
O.S. NO.248 OF 2023

మధ్యన
శ్రీమతి అంజూరబాయి @ శాంత బాయి .....వాది
మరియు
శ్రీకె. పెంటోజిరావు మరియు ఇతరులు ...ప్రతివాదులు

శ్రీయుత
అంతుల్లాహ్ ఉమైరాహ్ భర్త late ఫజ్లుల్ హక్ జామీల్, వయస్సు : 61 సం॥లు, వృత్తి : గృహిణి, నివాసము H.No.10-5-23/5, అహ్మెద్‌నగర్, గార్డెన్ టవర్స్, హైదరాబాద్ (ప్రతివాది నెంబర్ -7)
నూర్‌బాను భర్త : అహ్మెద్ బిన్ అబ్దుల్ల, వయస్సు : 50 సం॥లు, వృత్తి : గృహిణి, నివాసము H.No.9-3-58/30, అహ్మెద్ కాలనీ, మొటిద ర్వాజా, గోల్కొండ, హైదరాబాద్ (ప్రతివాది నెంబర్ -11)
ఖాజాహమీద్ హుస్సైన్, తండ్రి ఖాజావహీద్ హుస్సైన్, వయస్సు : 46 సం॥లు, వృత్తి: డాక్టర్ నివాసము, H.No.2-3-190, నల్లకుంట, హైదరాబాద్ (ప్రతివాది నెంబర్ -12)
కాంచాల చంద్రకళ, భర్త : కె. పెంటోజీ, వయస్సు : 46 సం॥లు, వృత్తి : గృహిణి, నివాసము కాంక మామిడి గ్రామము, మొయినాబాద్ మండలము, రంగారెడ్డి జిల్లా (ప్రతివాది నెంబర్-13)
రవికుమార్ జైన్, తండ్రి : late పురంమల్ జైన్, వయస్సు : 47 సం॥లు, వృత్తి : వ్యాపారం, నివాసము H.No. 14-6-286, చూడిబజార్, హైదరాబాద్ (ప్రతివాది నెంబర్ :15)
మహమ్మద్ అబ్దుల్ వజీద్, తండ్రి : మహమ్మద్ అబ్దుల్ సలాహ్, వయస్సు: 55 సం॥లు, వృత్తి : వ్యాపారం, నివాసము : H.No. 14-6-286, చూడిబజార్, హైదరాబాద్ (ప్రతివాది నెంబర్ -17)
గఫార్ తండ్రి : మహమ్మద్ సుల్తాన్, వయస్సు : 41 సం॥లు, వృత్తి:వ్యాపారం, నివాసము : H.No. 13-6-134/61, మెఘల్‌నగర్, రింగ్ రోడ్, గోల్కొండ, హైదరాబాద్ (ప్రతివాది నెంబర్ -18)
మహమ్మద్ మెయిన్‌ఖాన్, తండ్రి : మహమ్మద్ ఇక్బాల్‌ఖాన్, వయస్సు : 42 సం॥లు, వృత్తి : వ్యాపారం, నివాసము : H.No.16-9-582/E, ఓల్డ్ మలక్‌పేట్, మాస్ జీద్ కాంప్లెక్స్, అంబర్‌పేట్, హైదరాబాద్. (ప్రతివాది నెంబర్ -22)

పైన తెలిపినవాదులు గౌరవనీయమైన సీనియర్ సివిల్ జడ్జి చేవెళ్ళ కోర్టులో ప్రతివాదులపైన Suit For Partition and Separate Possession దావా (O.S.No.108 OF 2008) సర్వే నెంబర్420/అ1, విస్తీర్ణం ఏకరములు 1-22 గుంటలు, సర్వే నెంబర్ 420/అ2, విస్తీర్ణం ఏకరములు 1-22 గుంటలు, సర్వే నెంబర్ 420/ఇ, విస్తీర్ణం ఏకరములు 1-22 గుంటలు, మొత్తం విస్తీర్ణం ఏకరములు 4-26 గుంటలు, అప్పరెడ్డిగూడ గ్రామము, మెయినాబాద్ మండలము, రంగారెడ్డి జిల్లా గల భూమిపై దావా వేసియున్నారు. పై దావాలో ప్రతివాది నెంబర్ :7,11,12,13,15,17,18,22 మిమ్మన్ని చేర్చినరు. గౌరవనీయకోర్టు ఆర్డర్ ప్రకారం తమరి హాజరుకై O.S.NO.108 OF 2008 దావాను 24-11-2023 నాటికి మార్చియున్నరు. కావున తమరు 24-11-2023 నాడు ఉదయం 10.30 గంటలకు గౌరవనీయ కోర్టు యందు స్వయముగా లేదా న్యాయవాది ద్వారా హాజరుకాగలరు లేనిచో కోర్టువారు ఏకపక్ష నిర్ణయము గైకొందురు.

//కోర్టు ఆదేశానుసారము ఈ ప్రకటన జారీ చేయడమైనది//
శ్రీ పి.సంపూర్ణ ఆనంద్
అడ్వకేట్
H.No.4-2-879/10/11
నియర్ గౌతమి జూనియర్ కాలేజీ,
వికారాబాద్ మున్సిపాలిటీ & టౌన్,
వికారాబాద్ జిల్లా,
ఫోన్ : 9440356499

IN THE COURT OF HON'BLE JUNIOR CIVIL JUDGE AT: ALAIR
O.S.No. 201 OF 2021

Between:
S.V.V.N. Laxmi ....Plaintiff
AND
Avala Somi Reddy and another ....Defendants

To,
1. Avala Somi Reddy S/o. Damodar Reddy Age:47 yrs Occ:Software Engineer R/o. H.No. 2-1-55/4 Laxma Reddy Colony, Uppal, Medchal-Malkajgiri Dist.

NOTICE

Please take notice that the above-named plaintiff herein have filed above suit for Perpetual Injunction in respect of suit schedule property against the defendants, and the same is posted on 29-11-2023 at about 10:30 AM, on the file of above Hon'ble Court for any objections. As such any person or persons having any objections regarding the above said issue, make it convenient to appear either in person or through an Advocate, before the above Court on above mentioned date and time. Failing which, the matter will be decided as merits.

SCHEDULE OF PROPRETY

The suit schedule property land bearing Sy. No. 284/A1/1 admg. Ac. 0-20 Gts, Sy No. 284/A1/2 admg. Ac. 0-20 Gts, Sy No. 284/A4/1 admg. Ac.0-13 Gts, Sy No. 284/A4/2 admg. Ac. 0-13 1/2 Gts, Sy no. 284/A4/3 admg. Ac. 0-13 1/2 Gts. Total admg. Ac. 2-00 Gts, situated at Dattrapally Village Yadagirigutta Mandal Yadadri-Bhongir Dist. Are together bounded by:
NORTH : 30' Ft.Wide Road
SOUTH : Government Land
EAST : Land of Totakuri Ailaiah and Appam Shobhan Babu
WEST : Land of Bairagani China pullaiah and Totakuri Mallaiah.

// BY THE ORDER OF THE HON'BLE COURT//
M.A.RAHEEM
B.A.,LL.M.
Advocate,Bhongir.
Cell:9848061761.

IN THE COURT OF THE HON'BLE XXI JUNIOR CIVIL JUDGE, CITY CIVIL JUDGE : AT : HYDERABAD
O.S.NO. 5439 OF 2023

Between:
SEHLOTH REKHA JAIN & Others ....Plaintiffs
AND
The Tahsildar/ M.R.O Khairtabad Mandal, Hyderabad and All Concern ....Defendants

To,
All Concern

Please take notice that the above named Plaintiffs have filed the above O.S.No. 5439 of 2023 against you and others and the above case is posted to 04-12-2023, for your appearance kindly appear before the above court on the above said date at 10:30 A.M. by person or through a pleader or through a pleader failing which the Hon'ble Court will be decide the matter on merits.

//BY ORDER OF THE COURT//
VISHAL KEDIA
Advocate
21-7-763, High Court,
Hyderabad-2.
Ph: 9391066568
Counsel for the Plaintiffs

ఆడబిడ్డకు అవకాశమిచ్చి ఆశీర్వదించండి

(మొదటిపేజీ తరువాయి

దృష్టిలో ఉంచుకొని ఆమెకు టికెట్ కేటాయించిందని సూచించారు. మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకొని ఖైరతాబాద్ నియోజకవర్గంలోని ఇండోర్ మజీద్ వెనకాల,గఫర్ కాలనీ, బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 10,11లో మహిళా సాధికారిక సభలో పాల్గొని మాట్లాడారు. బహుజనుల,మహిళల అభివృద్ధి కాంగ్రెస్తోనే సాధ్యమని విజయరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ, సీపీఎం నాయకులు, కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ కార్పొరేటర్లు, పలు డివిజన్ల అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ మహిళా నాయకులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE-CUM-JUDICIAL MAGISTRATE OF FIRST CLASS, ANDOLE AT : JOGIPET.
O.S.NO.135 OF 2022

BETWEEN:
SRI.DEVENDAR .....Plaintiff
AND
SRI.VIJAY KUMAR BORANCHA & Others ...Defendants

To
2.SMT.VEERAMANI BORANCHA W/o.Late Ramulu Borancha S/o.Late Anjaiah Borancha, Age:60 years, Occupation: Housewife, R/o.Near Sri Bramaramba Mallikarjuna Swamy Temple,Beside Bhagat Singh Nagar Substation, HMT Rd, Chinthal, Hyderabad-54, Telangana.
3.Ms.SWAPNA BORANCHA D/o. Late Ramulu Borancha, Age: 39 years,Occupation:Private Employee R/o.Near Sri Bramaramba Malli karjuna Swamy Temple, Beside Bhagat Singh Nagar Substation, HMT Rd, Chinthal, Hyderabad-54, Telangana.
4.SMT.SWATHI D/o.Late Ramulu Borancha,Age:37years,Occupation Housewife,R/o.Near Sri Bramaramba Mallikarjuna Swamy Temple, Beside Bhagat Singh Nagar Substation, HMT Rd, Chinthal, Hyderabad-54, Telangana.
5.SRI.SRIKANTH BORANCHA S/o.Late Ramulu Borancha, Age: 35 years, Occupation:Private Employee, R/o.Near Sri Bramaramba Mallikarjuna Swamy Temple, Beside Bhagat Singh Nagar Substation, HMT Rd, Chinthal, Hyderabad-54, Telangana.

WHEREAS the above named Plaintiff filed the Original Suit in O.S.No. 135/2022 on the file of Junior Civil Judge-cum-Judicial Magistrate of First Class, Andole at Jogipet seeking partition and separate possession against you & others. Therefore, you are hereby directed to appear before the above mentioned Hon'ble Court in person or through an Advocate on 01.12.2023 at 10:30 AM, failing which, the matter will be heard and determined on merits in your absence without any further Notice to you.

// BY THE ORDERS OF THE HON'BLE COURT //
M/S.SATYA LAW CHAMBER
P.SATYANAND
ADVOCATE
HIGH COURT OF HYDERABAD
H.No:9-50/A/1, 1st Floor,Hanuman Nagar,Beside S.R.Digi School, Boduppal,Hyderabad, Telangana, 500092, Cell: 919182220670

IN THE COURT OF THE HON'BLE ADOL JUNIOR CIVIL JUDGE CUM VII ADL.M.M. R.R.DISTRICT AT HAYATHNAGAR
O.S.No.825 OF 2023

Between:
1).Pavula Vara Prasada Rao, S/o. Annapurneshwara Rao aged about 40 years, Occ: Pvt. Job,
2).Pavule Manas, S/o.Povula Vara Prasada Rao aged about 19years, Student
Both are R/o.H.No.6-5-341, Plot No.39, MIG, Phase-V, Self Finance Colony, Vanasthalipuram,R.R.Dist. .....Plaintiffs
AND
1.Madhavaram Suresh S/o, M.Bhaskar Rao aged about 55 years, Occ:Business, R/o.1-5-982/G1, Prabhatnagar, Chaitanyapuri, R. R.Dist ......Defendants
2.All Concerned

To,
ALL CONCERNED

Please take notice that the Plaintiffs heren filed the above suit against Madhavaram Suresh, S/o. M.Bhaskar Rao and All concerned for Declaration to declare the Plaintiffs as the Legal heir of Late Sandhya Shetty, who is the absolute owner and possessor of below mentioned property. The above case is posted to 01-12-2023 for your appearance
Therefore the general public hereby informed that if anybody having objections you may appear before the Hon'ble Addl Junior Civil Judge cum VII Adl.M.M. At:Heyathnagar Court on 01-12-2023 at 10.30.A.M either in person or through an Advocate. otherwise, the matter will be decided in your absence as exparte

SCHEDULE OF PROPERTY

All that piece and parcel of open Plot bearing No.200 adm 267 Sq. yards or 223.1 Sq. Meters, in survey numbers 180 and 181, situated at Anmagal Hayathnagar Village Hayathnagar Revenue Mandal, Ranga Reddy District and bounded by: **NORTH**:Plat No.200, **SOUTH:** Plot No 202, **EAST:** Flot No 196, **WEST:** 25 Wide Road

(BY ORDER OF THE COURT)
P.LINGAM GOUD
Advocate
Plot No.157, Anand Nagar Main Road Bandlaguda, GSI, Nagole Hyd-500068 Cell: 9948297673
Counsel for the Plaintiffs

c
m
y
k

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఎల్బీనగర్ -మహేశ్వరం- చార్మినార్
మంగళవారం | నవంబర్ 21, 2023 | www.navatelangana.com

'చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు'



నవతెలంగాణ- సంతోష్ నగర్

ఎన్నికల సమయంలో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తూ, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని సంతోష్ నగర్ ఇన్‌స్పెక్టర్ శివచంద్ర పూసపతి రౌడీ షీటర్లను హెచ్చరించారు. ఏసీపీ మహమ్మద్ గౌస్ ఆదేశాల మేరకు పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లకు సోమవారం ఇన్‌స్పెక్టర్ కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా వ్యవహరించకూడదని సూచించారు. లేకుంటే పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రతి రౌడీషీటర్ నెలకు రెండు పోలీస్ స్టేషన్లలో హాజరు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీ ఐ, ఎస్సైలు, స్థానికులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం



నవతెలంగాణ- సంతోష్ నగర్

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆ పార్టీ అభ్యర్థి మధుయాష్కీ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. చంపాపేట్‌లోని లక్ష్మి గణేష్ నగర్, మాధవ నగర్ కాలనీ, శుభోదయ నగర్‌లలో ఐఓసి నాయకులు రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన పాదయాత్రలో మధుయాష్కీ గౌడ్ ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేశారు. ఈ ప్రచారంలో నియోజవర్గం ఇంచార్జ్ జక్కిడి ప్రభాకర్ రెడ్డి, సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు జితేందర్ రెడ్డి, డివిజనల్ ప్రెసిడెంట్ శ్రీపాల్ రెడ్డి, ప్రవీణ్ గౌడ్ , గోపాల్ ముదిరాజ్, తౌకటి కిరణ్, కరకొండ శివ, నారాయణ, శ్రీకాంత్ గౌడ్, లక్ష్మణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లోకి మాజీ కౌన్సిలర్ శాలిని..



నవతెలంగాణ - ఎల్బీనగర్

లింగోజిగూడ డివిజన్ సౌభాగ్యపురంలో సోమవారం మాజీ కౌన్సిలర్ మల్లారపు శాలిని కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎల్బీనగర్ కాంగ్రెస్ అభ్యర్థి మధు యాష్కీ గౌడ్ ఆమెకు కాంగ్రెస్ కండువా కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎల్బీనగర్ నియోజకవర్గంలో తల్లి లాంటి కాంగ్రెస్ పార్టీని మోసం చేసి, పార్టీ మారిన 12 మంది ముఠాకు నాయకుడైన సుధీర్ రెడ్డిని ఓడించాలనే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఒక నిర్ణయం తీసుకుందని చెప్పారు. సిపిఐ తెలంగాణ జన సమితి తోపాటు ప్రజల మద్దతు కాంగ్రెస్‌కు ఉందని హర్షం వ్యక్తం చేశారు. నియోజకవర్గ ఇంచార్జి మల్ రెడ్డి రామిరెడ్డి మాట్లాడుతూ శాలినికి టికెట్ రాకుండా అడ్డుకోవడమే కాకుండా, కోఆప్షన్ సభ్యులు కాకుండా ఆపాలని విశ్వ ప్రయత్నం చేశారని గుర్తు చేశారు. ఇలాంటి సుధీర్ రెడ్డిని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఓడించాలి పిలుపునిచ్చారు. అనంతరం శాలిని మాటాడుతూ..బీఆర్ఎస్ పార్టీ వాళ్ల కేవలం వారి స్వలాభం కోసం మాత్రమే పనిచేస్తున్నారని, అందుకే పార్టీని వీడినట్లు తెలిపారు. రామ్మోహన్ గౌడ్, సుధీర్ రెడ్డిలిద్దరి దౌర్జన్యాల మధ్య ఇమడలేక బయటకు వచ్చినట్లు చెప్పారు. చదువుకున్న వ్యక్తి, బీసీ బిడ్డ అందర్నీ కలుపుకుపోయే వ్యక్తి అయిన మధుయాష్కీ గౌడ్‌కు పూర్తి సహాయ, సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జక్కిడి ప్రభాకర్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి, శ్రీను, యోగేశ్వర్ రెడ్డి, సిపిఐ శేఖర్ రెడ్డి , జైపాల్ రెడ్డి, కాజా, సుజాత, షఫీ తదితరులు పాల్గొన్నారు.

మధుయాష్కీ గౌడ్‌కు 1969 తెలంగాణ ఉద్యమకారుల మద్దతు..

కాంగ్రెస్ అభ్యర్థి మధుయాష్కీ గౌడ్‌కు 1969 తెలంగాణ ఉద్యమకారులు మద్దతు తెలిపారు. ఈ మేరకు సోమవారం ఉద్యమకారుల సంఘం నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేండ్లు అయినప్పటికీ తమ డిమాండ్ల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని మండిపడ్డారు. పెన్షన్, ఉచిత బస్ పాసు, వైద్య సౌకర్యం లాంటి కనీస సదుపాయాలను కూడా కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఇచ్చిన సోనియమ్మను, కాంగ్రెస్ పార్టీని నమ్ముతున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమకారుల మద్దతు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ ఎన్నికల్లో మధుయాష్కీ గౌడ్‌ను గెలిపించాలని రాష్ట్ర అధ్యక్షులు చక్రహరి రామరాజు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యక్షులు వనం చంద్రమౌళి, మారం సంతోశ్ రెడ్డి, వెంకటయ్య, చంద్రారెడ్డి, భాస్కర శర్మ, బాలయ్య, గణేష్ యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

• మధుయాష్కీ గౌడ్



'మధుయాష్కీ గౌడ్‌ను గెలిపించాలి'

నవతెలంగాణ - హయత్ నగర్

సీపీఐ పార్టీ బలపర్చిన కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మధు యాష్కీ గౌడ్‌ను గెలిపించాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్రా చారి ఆర్టీసీ ఉద్యోగులను కోరారు. ఈ మేరకు సోమవారం ప్రచారంలో భాగంగా హయత్ నగర్ బస్ డిపోలో పనిచేస్తున్న ఉద్యోగులను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ సంస్థను, విలువైన ఆస్తులను కాపాడుకోవడం మన బాధ్యత అని అన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. కాంగ్రెస్‌ను గెలిపించుకోకపోతే తెలంగాణ రాష్ట్రం సర్వనాశనం అవుతుందన్నారు. ఈ ప్రచారంలో ఎల్బీనగర్ నియోజకవర్గ కార్యదర్శి సామిడి శేఖర్ రెడ్డి, ఎ.ఐ.వైఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పోలోజు లక్ష్మణా చారి, ఏ.ఐ.టి.యు.సి రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు హరిసింగ్ నాయక్, అమనగంటి వెంకన్న, హయత్ నగర్ మండల ఎ.ఐ.టి.యు.సి కార్యదర్శి రమావత్ సక్రు, సరిత, సుజాత వెంకట్, నాగేష్, జానీ, సౌజన్య, భాగ్యమ్మ, ఈశ్వరమ్మ, వసంత, మానస తదితరులు పాల్గొన్నారు.



క్రీడలతోనే మానసిక ఉల్లాసం : చైర్మన్ తిరుపతి రెడ్డి

నవతెలంగాణ - బడంగ్ పేట్

నేటి సమాజంలో విద్యార్థులకు క్రీడలతోనే మానసిక ఉల్లాసం తోపాటు మనో ధైర్యం కల్గుతుందని బచ్ పన్ విద్యా సంస్థల చైర్మన్ కొలన్ తిరుపతి రెడ్డి అన్నారు. ఈ మేరకు సోమవారం ఆయన మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న బడంగ్ పేట్ అకాడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ఇంజాపూర్ అకాడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ క్యాంపస్ లో జరిగిన క్రీడా పోటీలలో పాల్గొని విజయ బేరి మోగించి, వివిధ రకాల పథకాలను కైవసం చేసుకున్నట్లు తెలిపారు. బచ్‌పన్ అకాడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ బడంగపేట్ 33 (10 బంగారు, 11 వెండి, 12 కాంస్య) పథకాలను, కర్య్యులర్ అండ్ కో కర్య్యులర్లో విద్యార్థులు వారి ప్రతిభను ప్రదర్శించారని తెలిపారు. అనంతరం డైరెక్టర్స్ ఇ. మధుకర్ రెడ్డి సి.హెచ్. కౌశిక్ రెడ్డి, ఇ.మాధవిరెడ్డి, ప్రిన్సిపాల్ మహాలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



నక్షత్ర హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



నవతెలంగాణ- సీటీ బ్యూరో

నక్షత్ర హాస్పిటల్ ఆధ్వర్యంలో హరిపురి కాలనీలో సోమవారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు సూట్స్ కేర్ సీఈఓ, నక్షత్ర హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ సోమశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యక్తిగత జీవితంలో పని ఒత్తిడి వలన ప్రజలు తమ ఆరోగ్యాన్ని అశ్రద్ధ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీని వలన చాలా మంది అనారోగ్యానికి గురై భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యాన్ని తప్పనిసరిగా కాపాడుకోవాలని సూచించారు. ఉచిత వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు. అఫడబుల్ హెల్త్ కేర్ కార్డ్‌ను ప్రజలకు అందిస్తున్నామని చెప్పారు. సూట్స్ కేర్ నక్షత్ర హాస్పిటల్ వారు నైబర్ కార్డును అందుబాటులోకి తీసుకొచ్చారని..దీనిని అందరు వినియోగించుకోవాలని అన్నారు. నైబర్ కార్డు రిజిస్ట్రేషన్ చేసుకుంటే సంవత్సరం కాలం ఫ్రీ ఓపీ కన్సల్టెన్సీ ఫార్మసీలో డిస్కౌంట్, చుట్టుపక్కల 5 కిలోమీటర్ల పరిధిలో అంబులెన్స్ ఫ్రీ సర్వీసులు అందిస్తున్నాం అని పేర్కొన్నారు. మా హాస్పిటల్ నందు ప్రతి ఒక్కరికీ క్వాలిటీతో కూడిన వైద్యాన్ని అతి తక్కువ ఖర్చుతో అందిస్తున్నామని వెల్లడించారు. అనంతరం వైద్య శిబిరంలో ప్రజలకు వివిధ రకాల పరీక్షలు చేసి, మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేషన్ మేనేజర్ చంద్రప్రకాష్, డాక్టర్ రవీంద్ర, డాక్టర్ నమ్రత, ఉష, హర్ష మార్కెటింగ్ మేనేజర్ వెంకట్ విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు 33శాతం రిజర్వేషన్లు ఇచ్చింది బీజేపీనే..

- బీజేపీ అభ్యర్థి శ్రీరాములు యాదవ్



నవతెలంగాణ - మీర్‌పేట్

మహిళలకు 33శాతం రిజర్వేషన్లు ఇచ్చింది బీజేపీ పార్టీనే అని మహేశ్వరం ఎమ్మెల్యే అభ్యర్థి అందెలా శ్రీరాములు యాదవ్ అన్నారు. గాయత్రి నగర్ శ్రీరామ ఆలయం నుంచి జిల్లెలగూడ వరకు సోమవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరాములు యాదవ్ మాట్లాడుతూ మీర్‌పేట్ కార్పొరేషన్‌లో అడ్డగోలుగా వసూలు చేస్తున్న ఇంటి పన్నులు, నల్లా బిల్లులను బీజేపీ అధికారంలోకి రాగానే వెంటనే తగ్గిస్తామని హామీ ఇచ్చారు. మంత్రి సబితమ్మకు శిలాఫలకాలపై ఉన్న ప్రేమ ప్రజలపై లేదన్నారు. గల్లీకో బెల్ట్ షాపు, విచ్చల విడిగా గంజాయి అమ్మకాలు చేస్తున్నా ఎక్సైజ్, పోలీస్ శాఖలు నిద్రపోతున్నాయని మండిపడ్డారు. గతంలో ఓ యువకుడు కత్తిపోట్లకు గురై చనిపోతే.. వారి కుటుంబాన్ని ఇప్పటి వరకూ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆదుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రచారంలో మీర్ పేట్ కార్పొరేషన్ అధ్యక్షులు పెండ్యాల నర్సింహ, సిద్దాల దశరథ్, కార్పొరేటర్లు మద్ది సబితా రాజశేఖర్ రెడ్డి, కీసర కృష్ణారెడ్డి, హరినాథ్ రెడ్డి, పద్మా నర్సింహాయాదవ్, భీమ్ రాజ్, భిక్షపతిచారి, కరుణానిధి, చెవ్వ శ్రవణ్, ప్రధాన కార్యదర్శి గాజుల మధు, సోమేశ్వర్, మహిళా మోర్చా అధ్యక్షురాలు లీలా రవినాయక్, అనితా నాయక్, రజిని, సుధాకర్, సత్యయ్య, తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'విద్యార్థి దశలోనే క్రమశిక్షణను అలవర్చుకోవాలి'



నవతెలంగాణ - ధూల్ పేట్

విద్యార్థి దశలోనే విద్యార్థులు క్రమశిక్షణను అలవర్చుకుంటే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని 'జియగూడ పేరెంట్స్ అసోసియేషన్' కన్వీనర్ పి.నాగేశ్వర్ అన్నారు. జియగూడ శ్రీనివాస హైస్కూల్‌లో సుందరయ్య విజ్ఞాన కేంద్రం సహకారంతో నిర్వహించబడుతున్న 'సావిత్రిబాయి పూలే ఫ్రీ ట్యూషన్ సెంటర్' ఆధ్వర్యంలో 'బాలల దినోత్సవం' సందర్భంగా జియగూడలోని వివిధ పాఠశాలల్లో నిర్వహించిన వ్యాసరచన, ఉపన్యాస, పాటల పోటీలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల నైపుణ్యతను వెలికి తీసేందుకు ఇలాంటి పోటీలు ఎంతో దోహదపడతాయని అన్నారు. విభిన్న భాషలు, సంస్కృతులు కలిగి ఉన్న ఈ దేశపౌరులుగా ఉండటం మనకు గర్వకారణమన్నారు. అందరూ లౌకిక భావాలను కలిగి ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ప్రతిభను కనబరిచిన విద్యార్థులను శ్రీనివాస హై స్కల్ డైరెక్టర్ వెంకటరెడ్డి అభినందించారు.ఈ కార్యక్రమంలో ఆయా స్కూల్స్ టీచర్లు నర్సింహ, లావణ్య, రేష్మ, అర్చన, యోగేష్, దేవేందర్, అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఎల్బీనగర్ -మహేశ్వరం- చార్మినార్
మంగళవారం | నవంబర్ 21, 2023 | www.navatelangana.com

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పుస్తక ప్రదర్శన



నవతెలంగాణ - హయత్ నగర్

ప్రభుత్వ డిగ్రీ కళాశాల హయత్ గ్రంథాలయం ఆధ్వర్యంలో విద్యార్థులకు సోమవారం పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.జోత్స్న ప్రభ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ గ్రంథాలయాలను విద్యార్థులు ఉపయోగించుకొని విజ్ఞానాన్ని పెంచుకోవాలని సూచించారు.గ్రంథాలయ పాలకుడు అమరేందర్ రెడ్డి ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాసరెడ్డి, డాక్టర్ సుబ్రహ్మణ్యం, డాక్టర్ సురేష్, డాక్టర్ రవీందర్, నరేందర్ రెడ్డి, డాక్టర్ రాకేష్ భవాని, సత్యనారాయణ, డాక్టర్ కిరీటం, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మెహర్ రాజ్ కుమార్, గ్రంథపాల సహాయకుడు మురళీమోహన్ పాల్గొన్నారు.

దండెంను మోసం చేసిన కాంగ్రెస్ : మంచిరెడ్డి



నవతెలంగాణ - అబ్దుల్లాపూర్ మెట్

కాంగ్రెస్ పార్టీ దండెం రామ్‌రెడ్డిని మోసగించిందని, అందుకే ఆయన బీఆర్ఎస్‌లో చేరారని ఇబ్రహీంపట్నం బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. మంచిరెడ్డి కిషన్ రెడ్డి సమక్షంలో నియోజకవర్గంలోని యాచారం, మంచాల, ఇబ్రహీంపట్నం, అబ్దుల్లాపూర్ మెట్ మండలాలకు చెందిన వేలాదిమంది కార్యకర్తలను బీఆర్ఎస్ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సోమవారం పెద్ద అంబర్ పేట మున్సిపల్ ఇందిరా గార్డెన్‌లో కార్యకర్తల జాయినింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి హాజరై వారిని సాధారణంగా ఆహ్వానిస్తూ, శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దండెం రాంరెడ్డి విద్యార్థి దశ నుంచి ఎన్ఎస్ యుఐ నాయకుడుగా, కాంగ్రెస్ పార్టీలో టీపీసీసీ కార్యదర్శిగా తనదైన ముద్ర వేసుకుని క్రియాశీలకంగా పనిచేశారన్నారు. తన సేవలను పొందిన కాంగ్రెస్ దండెంను మోసగించిందని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే తెలంగాణ సంక్షేమ అభివృద్ధికి తన వంతు బాధ్యతను అందించాలని బీఆర్ఎస్‌లో చేరారన్నారు. రాబోయే రోజుల్లో కోట్లాది రూపాయల నిధులతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి తనను మరోసారి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు వంగేటి లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు క్యామ మల్లేష్, వడ్డేపల్లి విద్యావతి విజేందర్ రెడ్డి, పాశం అర్చన దామోదర్, గౌనీ భాస్కర్ గౌడ్, ఈదమ్మల బలరాం, గోవర్ధం ప్రవీణ్ కుమార్, మొగుళ్ల జీవన్ రెడ్డి, చెరుకూరి రేణుక, ప్రభాకర్ రెడ్డి, పరుశురాం తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీలో చేరిన యువత

సీఎం కేసీఆర్ చేపట్టిన సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై కుంట్లూర్‌కు చెందిన యువత సోమవారం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను స్వాగతిస్తూ బీఆర్ఎస్‌లో చేరినట్లు తెలిపారు. కుంట్లూర్ అభివృద్ధి కోసం మరిన్ని నిధులు కేటాయించి, అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యేను కోరినట్లు తెలిపారు. ఈ ఎన్నికల్లో మంచిరెడ్డి కిషన్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్‌లో చేరిన వారు జి. కిషోర్ గౌడ్, పి మహేష్ యాదవ్, ఏ. రవీందర్ రెడ్డి, బి.భరత్ రెడ్డి, కృష్ణ, నరసింహ, సతీష్, సంతోష్, అజయ్‌ల తో



పాటు సుమారుగా ముప్పై మంది కార్యకర్తలు ఉన్నారు.

'పేదల సంక్షేమమే కాంగ్రెస్ మేనిఫెస్టో'

నవతెలంగాణ - చైతన్యపురి



మహేశ్వరం నియోజకవర్గం ఆర్కే పురం డివిజన్‌కు చెందిన కేసీఆర్ సేవాదళం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, ఖిల్లా మైసమ్మ దేవాలయం మాజీ చైర్మన్, మాజీ గ్రీన్ హిల్స్ కాలనీ అధ్యక్షుడు పగీళ్ళ భూపాల్ రెడ్డి సోమవారం కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. భూపాల్ రెడ్డి మాట్లాడుతూ కిచ్చేన్నగారి లక్ష్మారెడ్డి గెలుపు కోసం తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.

నవతెలంగాణ - మీర్ పేట్



తెలంగాణలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కిచ్చేన్నగారి లక్ష్మారెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 34వ డివిజన్ బీఆర్ఎస్ కంటెస్టెంట్ కార్పొరేటర్ మదారి శ్రీనివాస్, బీఎస్పీ బాలాపూర్ మండల అధ్యక్షుడు, 25వ డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ దాసరి కిరణ్ కుమార్ సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే అభ్యర్థి కిచ్చేన్నగారి లక్ష్మారెడ్డి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బడంగ్ పేట్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - చైతన్యపురి



పేదల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో అని ఆర్కేపురం డివిజన్ సీనియర్ మహిళా కాంగ్రెస్ నాయకురాలు తమలపాకుల హర్షలత అన్నారు. మహేశ్వరం కాంగ్రెస్ అభ్యర్థి కిచ్చేన్నగారి లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరుతూ సోమవారం ఆర్కేపురం డివిజన్ చిత్రలేఅవుట్ కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శకుంతల, శిరీష చౌదరి, నిర్మల రెడ్డి, నీలిమ, ఉషారాణి, బాలమణి, లక్ష్మీదేవి పాల్గొన్నారు.

మంగళ సూత్రాలు తెంచిన సుధీర్ రెడ్డికి బుద్ధి చెప్పాలి

- బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డి



నవతెలంగాణ -వనస్థలిపురం / ఎల్బీనగర్

మహిళల మంగళ సూత్రాలు తెంచిన దేవిరెడ్డి సుధీర్‌రెడ్డికి ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని ఎల్బీనగర్ బీజేపీ అభ్యర్థి సామ రంగారెడ్డి ప్రజలను కోరారు. ఈ మేరకు సోమవారం వనస్థలిపురం, మన్సూరాబాద్, చైతన్యపురి డివిజన్‌లలో కార్పొరేటర్లు రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి, కొప్పుల నర్సింహారెడ్డి, రంగా నర్సింహాగుప్తతో కలసి సామ రంగారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సామ రంగారెడ్డి మాట్లాడుతూ ప్రజాసేవ చేయాలనే దృఢ సంకల్పంతో రాజకీయాల్లోకి వచ్చిన తాను 16 ఏండ్లుగా నియోజకవర్గ ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకున్నానన్నారు. సుధీర్‌రెడ్డి మాదిరిగా నీతిమాలిన రాజకీయాలు చేయనని, నిబద్ధత కలిగిన రాజకీయాలు చేస్తానని హామీ ఇచ్చారు. సుధీర్‌రెడ్డి తీరును చూస్తే ఊసరవెల్లి సైతం సిగ్గు పడుతుందన్నారు. వరలక్ష్మి వ్రతం రోజు మహిళల పుస్తెల తాళ్లు తెంపించిన దుర్మార్గుడు సుధీర్‌రెడ్డిని ఆరోపించారు. మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించిన బీజేపీ కావాలో, మహిళల మంగళ సూత్రాలు తెంచిన సుధీర్‌రెడ్డి కావాలో ప్రజలే నిర్ణయించుకోవాలన్నారు. ఇక్కడే పుట్టానని చెప్పుకుంటున్న కాంగ్రెస్ అభ్యర్థికి ఇన్ని రోజులు ఎల్బీనగర్ ఎందుకు గుర్తుకు రాలేదని ప్రశ్నించారు.

ప్రజా తీర్పును అపహాస్యం చేసిన సుధీర్‌రెడ్డి : రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి

పదవి, అక్రమ ఆస్తులను కాపాడుకోవడానికి అధికార పార్టీలోకి మారి ప్రజాతీర్పును దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అపహాస్యం చేశారని వనస్థలిపురం కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి విమర్శించారు. బీజేపీ కార్పొరేటర్లను ప్రజాప్రతినిధులుగా గుర్తించకుండా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశాడన్నారు. నియంతలా వ్యవహరిస్తున్న అప్రజాస్వామికవాది అయిన సుధీర్‌రెడ్డికి ఓటుతో బుద్ధి చెప్పి, బీజేపీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కొత్త రవీందర్‌గౌడ్, నూతి శ్రీనివాస్, కాటం క్రాంతిగౌడ్, అంజన్ కుమార్‌గౌడ్, తడకమళ్ల విజయ్, రాథోడ్, విజయ కాలనీ అధ్యక్షులు భూపతిరెడ్డి, సతీష్‌గౌడ్, నవీన్, మోహన్‌రెడ్డి, హరీందర్‌రెడ్డి, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

'ఎల్బీనగర్‌లో బీజేపీకి ఎదురులేదు'

నవతెలంగాణ- సంతోష్ నగర్

ఎల్బీనగర్‌లో బీజేపీకి ఎదురులేదని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి అన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ పరిధిలో బైరామల్ గూడ ఓల్డ్ విలేజ్, ప్రగతి నగర్, సీతారాం నగర్, అంబేద్కర్ నగర్, సాయి నగర్ కాలనీ ప్రాంతాలలో సోమవారం బీజేపీ అభ్యర్థి సామ రంగారెడ్డిని గెలిపించాలని కోరుతూ ఇంటింటా ప్రచారం చేశారు. ఈ ప్రచారంలో డివిజన్ అధ్యక్షులు పోరెడ్డి రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకులు సద్ది సందీప్ రెడ్డి, శేఖర్ గౌడ్, నందు, రాఘవేందర్ గౌడ్, కృష్ణ, తిరుపతి, బాలకృష్ణ, లింగాల దశరథ్ గౌడ్, సుంకరి రమేష్ గౌడ్, శ్రీధర్ గౌడ్, విజయ్, వేణుగోపాల్, శ్రీకాంత్, శ్రవణ్, కోయిలకొండ సందీప్, ప్రమోద్ గౌడ్, వేణు గౌడ్, కార్తీక్, మనీష్, స్వామి గౌడ్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి

నవతెలంగాణ - వనస్థలిపురం

ఎల్బీనగర్ నియోజకవర్గంలో బీజేపీ గెలవడం ఖాయమని బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అన్నారు. బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డిని గెలిపించాలని కోరుతూ బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ పరిధిలో శ్రీపురం కాలనీ, సాగర్ కాంప్లెక్స్ ఫేస్ 1, సాగర్ కాంప్లెక్స్ ఫేస్ 2లలో సోమవారం ఇంటింటికీ తిరిగి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పద్మా రెడ్డి, రాజిరెడ్డి, బొమ్మ రఘురాం నేత, శంకరయ్య గౌడ్, విష్ణువర్ధన్ రావు, శరత్ కుమార్, సందీప్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, పవన్ రెడ్డి, జైపాల్ రెడ్డి, రవిశంకర్, శ్రీధర్ రావు, చందు, శివశంకర్ గౌడ్, వెంకట్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, నరసింహారెడ్డి, వెంకట్రాంరెడ్డి, వెంకట్ రెడ్డి, రమేష్,నారాయణ, సురేష్ కుమార్, భరత్, ప్రేమ్, భాను, వికాస్ తదితరులు పాల్గొన్నారు.



గోషామహల్‌లో బీజేపీని ఓడించండి



- సీపీఐ(ఎం) సౌత్ జిల్లా కార్యదర్శి ఎండీ.అబ్బాస్

నవతెలంగాణ - ధూల్ పేట్

గోషామహల్ నియోజకవర్గంలో మతోన్మాద, ప్రజా వ్యతిరేకి పార్టీ బీజేపీని ఓడించాలని సీపీఐ(ఎం) సౌత్ జిల్లా కార్యదర్శి ఎండీ. అబ్బాస్ నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు. బేగంబజార్ డివిజన్, కిషన్ గంజిలోని పార్టీ కార్యాలయంలో సోమవారం గోషామహల్ నియోజకవర్గ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కార్ గురించి మాట్లాడుతున్న బీజేపీ.. మణిపూర్ రాష్ట్రంలో అధికారం లో ఉండి, ఇంటర్నెట్ బంధు పెట్టి, మహిళలను వివస్త్రలుగా చేసి ఊరేగించారని గుర్తుచేశారు.

రైతులకు వ్యతిరేకంగా చట్టాలు తెచ్చిన బీజేపీ, ఆ చట్టాలకు వ్యతిరేకంగా పోరాడిన రైతులను జీపుతో తొక్కించి దారుణంగా చంపిందని ఆరోపించారు. అలాంటి ఉన్మాద భావజాలం ఉన్న బీజేపీని ఈ తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడా గెలిపించకూడదని ఓటర్లను అభ్యర్థించారు.

ఇక్కడ 10 ఏండ్లు అధికారం చెలాయించిన బీజేపీ ఎమ్మెల్యే టి.రాజాసింగ్.. మైనార్టీలను రెచ్చగొట్టడం తప్ప, సామాన్య ప్రజలకు అందుబాటులో లేడని గుర్తు చేశారు. ఇలాంటి వ్యక్తిని ఓడించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గోషామహల్ జోన్ కన్వీనర్ పి. నాగేశ్వర్ అధ్యక్షత వహించిన ఈ జనరల్ బాడీ సమావేశంలో సీపీఐ(ఎం) సౌత్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎల్.కోటయ్య, జి.విఠల్, ఎం.మీన, స్థానిక నాయకులు పి.చెన్నయ్య, ఆర్, సాయిలు, జి.నర్సింహ, బి.మోహన్, తాయప్ప, పి.కుర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

'వికలాంగ విద్యార్థులను ఆదుకోవాలి'



నవతెలంగాణ - వనస్థలిపురం

వికలాంగ విద్యార్థులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని దేవినేని చక్రవర్తి, బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ టీడీపీ అధ్యక్షుడు గద్దె విజయనేత అన్నారు. దేవినేని చక్రవర్తి జన్మదినం సందర్భంగా సోమవారం బీఎన్‌రెడ్డి డివిజన్ ఎన్జీవోస్ కాలనీలోని గవర్నమెంట్ ప్రైమరీ స్కూల్లో 100 మంది విద్యార్థులకు గద్దె విజయ్ నేత ఆధ్వర్యంలో నోటు పుస్తకాలు, కంపాక్స్ బాక్సులు, కలర్ పెన్సిళ్లు, కలర్ బుక్స్, స్వీట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పెంటర్ శీను, రామకృష్ణ, అయ్యప్ప, జై సింహా గౌడ్, రవీందర్ రెడ్డి, సుబ్బారావు, జింరాజు కిషోర్ గౌడ్, పండు, సాగర్, నవీన్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

సబితా ఇంద్రారెడ్డి గెలుపు కోసం ప్రచారం



నవతెలంగాణ - చైతన్యపురి

మహేశ్వరం బీఆర్ఎస్ అభ్యర్థి, విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని గెలిపించాలని కోరుతూ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ ఆధ్వర్యంలో సోమవారం ఆర్కే పురం డివిజన్ ఎన్టీఆర్ నగర్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అరవింద శర్మ మాట్లాడుతూ నియోజకవర్గం సబితా ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఎంతో అభివృద్ధి చెందిందని అన్నారు. అభివృద్ధి కొనసాగాలంటే మరోసారి సబితా ఇంద్రారెడ్డిని గెలిపించుకుందామని అన్నారు. ఈ ప్రచారంలో గౌడుగు శ్రీనివాస్, దుబ్బాక శేఖర్, పాషా పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు..

మహేశ్వరం నియోజకవర్గంలో వివిధ పార్టీలకు చెందిన పలువురు సోమవారం నియోజక వర్గ ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ, ఆర్కే పురం డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్, సాజీద్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేశారు.

ఈ కార్యక్రమంలో గౌడుగు కృష్ణ, శ్రీనివాస్, మల్లేష్ గౌడ్, బాబు భాయ్, ఎల్లేష్ గౌడ్, శ్రీనివాస్, సలాం, మొహమూద్, అక్బర్, సయ్యద్, రామ్, ప్రవీణ్, రాంబాబు, రవీందర్ రెడ్డి, గౌడుగు శ్రీనివాస్, శైలజా రెడ్డి, శంకర్ నాయక్, వల్లూరి రమేష్, రఫీక్ పాల్గొన్నారు.



'పగడాల యాదయ్యను గెలిపించండి'



నవతెలంగాణ- హస్తినాపురం

ఇబ్రహీంపట్నం నియోజక వర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే.. భారత కమ్యూనిస్ట్ పార్టీ (మార్క్సిస్ట్) బలపరిచిన అభ్యర్థి పగడాల యాదయ్యను అధిక మెజారిటీతో గెలిపించాలని నందనవనం పార్టీ శాఖ సభ్యులు మంథని యాదయ్య కోరారు. ఇబ్రహీం పట్నం నియోజకవర్గ పరిధిలోని పలు మండలాల్లో పగడాలకు మద్దతుగా సోమవారం అధిక సంఖ్యలో బైక్ ర్యాలీని నిర్వహించి, విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ ఎన్నికల్లో అవకాశవాద రాజకీయాలకు పాల్పడుతున్న బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలను ఓడించాలని పిలుపునిచ్చారు. నేటి పరిస్థితులలో చట్టసభలలో కమ్యూనిస్టుల ప్రాతినిధ్యం ఉంటే కార్మికుల, రైతుల, వ్యవసాయ, కార్మికుల, మహిళల, వృత్తిదారుల, విద్యార్థి యువజనుల సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తున్న సీపీఎం అభ్యర్థి పగడాల యాదయ్యను అధిక మెజారిటీతో గెలిపిస్తే..నియోజక వర్గం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నందనవనం సీపీఎం నాయకులు ఆలేటి ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

' అభివృద్ధి, సంక్షేమాలే హ్యాట్రిక్ విజయాన్ని అందిస్తాయి'



నవతెలంగాణ - ఎల్బీనగర్ / నాగోల్

ఎల్బీనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి సోమవారం నాగోల్ డివిజన్ పరిధిలోని సాయినగర్‌లో పాద యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా గుడిసె వాసులతో మాట్లాడుతూ గల్లీ, గల్లీ తిరిగారు. అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలోని ప్రధాన సమస్యలను పరిష్కరించినట్లు వివరించారు. ఇంకా కొన్ని సమస్యలు ఉన్నాయని, వాటిని కూడా దశల వారీగా పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. ఎల్బీనగర్ మరింత అభివృద్ధి కావాలంటే..వచ్చే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి, తనను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచారంలో సీనియర్ నాయకులు అనంతుల రాజిరెడ్డి, నాగోల్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సంగీత ప్రశాంత్ గౌడ్, డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తూర్పాటి చిరంజీవి, నాయకులు, కార్యకర్తలు, ఉద్యమ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

స్వీట్స్‌తో స్వాగతిస్తున్న ఓటర్లు : జిట్టా రాజశేఖర్ రెడ్డి



నవతెలంగాణ- వనస్థలిపురం

ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఇంటింటికీ ప్రచారం చేస్తుంటే..ఓటర్లు స్వీట్స్‌తో స్వాగతం పలుకుతున్నారని వనస్థలిపురం మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఎల్బీనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డికి మద్దతుగా సోమవారం మాజీ కార్పొరేటర్ రాజశేఖర్ రెడ్డి, తెలంగాణ ఉద్యమ నాయకుడు కుంట్లూరు వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో వనస్థలిపురం డివిజన్ పరిధిలోని మల్లికార్జున్ నగర్, ఇంజనీర్స్ కాలనీ ఫేస్ వన్, టూ, ఆర్టీసీ కాలనీలలో కోఆర్డినేటర్ అనిల్, రవీందర్ రెడ్డి, నవీద్, అజయ్ యాదవ్ ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా జిట్టా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులే గెలుపునకు నాంది పలుకుతాయన్నారు. ఈ ఎన్నికల్లో సుధీర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తామని భరోసా ఇచ్చారు. ఈ ప్రచారంలో జైపాల్ రెడ్డి, సోషల్ మీడియా ఇంచార్జి రవి కుమార్, ముకుంద రాజ్, నవీన్ కుమార్, ఉదయ్ పాల్గొనారు.



నవతెలంగాణ - సంతోష్ నగర్

సీఎం కేసీఆర్ నాయకత్వంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే బీఆర్ఎస్ పార్టీకి హ్యాట్రిక్ విజయాన్ని అందిస్తాయని చంపాపేట్ సీనియర్ నాయకులు ఇంజామూరి రాఘవ చారి ధీమా వ్యక్తం చేశారు. ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ దుర్గా భవానీ నగర్, పలు కాలనీల్లో సోమవారం బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అభివృద్దే లక్ష్యంగా దేవి రెడ్డి సుధీర్ రెడ్డి చేసిన పనులను గుర్తుచేశారు. నిరంతరం ప్రజల మధ్య ఉంటూ..సమస్యలను పరిష్కరిస్తున్న సుధీర్ రెడ్డిని మరోసారి అధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కట్ట వెంకటేష్, యాదిరెడ్డి, నిషికాంత్ రెడ్డి, రామా దేవి, రజిత, కవిత, చేన్ను, సఫరుద్దీన్, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి
మంగళవారం | నవంబర్ 21, 2023 | www.navatelangana.com

రాజీవ్ గృహకల్పలో బీఆర్ఎస్ నాయకుల ప్రచారం



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ రాజీవ్ గృహకల్ప పరిధిలోని 31వ డివిజన్ కార్పొరేటర్ ఆవుల ప్రసన్న జగదీష్ యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం ఎమ్మెల్యే బీఆర్ఎస్ అభ్యర్థి కె.పి వివేకానంద గౌడ్ కారు గుర్తుకు ఓటు వేయాలని ర్యాలీగా తిరుగుతూ ఇంటింటికి ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమం పాల్గొన్న బీఆర్ఎస్ సీనియర్ మాజీ సర్పంచ్ నాగేశ్ చారి, నాయకులు ఆవుల జగదీష్ యాదవ్ , 31 వ డివిజన్ అధ్యక్షులు తోట బిక్షపతి, ఎస్ఎంసీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు సిహెచ్ వెంకటేష్ ఎన్ ఎం సి మహిళా నాయకురాలు సుకన్య నర్మదా, 31 డివిజన్ మహిళా అధ్యక్షులు సరస్వతి, మంజుల, స్వరూవ, తదితర బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

అవకాశం కల్పించి ఆశీర్వదించాలి



- **ముమ్మారెడ్డి ప్రేమ కుమార్**

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

ఈ నెల 30న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో తనకు అవకాశం కల్పించి ఆశీర్వదించాలని బీజేపీ బలపరిచిన జనసేన పార్టీ ఉమ్మడి అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ అన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గం కె.పి.హెచ్.బి కాలనీ 4వ ఫేస్, శ్రీ సిద్ధి వినాయక, భ్రమరాంబికా మల్లిఖార్జున స్వామి దేవస్థానములో ప్రత్యేక పూజలు నిర్వహించి పాదయాత్రను ప్రారంభించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ముందుగా డివిజన్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు హారతులు ఇచ్చి ఘన స్వాగతం పలికారు. కె.పి.హెచ్.బి కాలనీ, 4వ ఫేస్, యల్.ఐ.జి పార్క్,15వ ఫేస్, ఆర్.టి.ఓ ఆఫీస్ మీదగా 7వ ఫేస్ బాస్కెట్ బాల్ గ్రౌండ్ వరకు పాదయాత్రను కొనసాగించారు. ఇంటింటికి జనసేన, బీజేపీ సిద్ధాంతాలను వివరిస్తూ, కరపత్రాలను పంచారు. మీ అమూల్యమైన ఓటును గాజు గ్లాసు గుర్తు మీద వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అర్బన్ అధ్యక్షులు పన్నాల హరీష్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఎన్.సూర్య, ప్రకాష్ రావు, కె.పి.హెచ్.బి డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ ప్రీతం రెడ్డి, అసెంబ్లీ కన్వినర్ శ్రీకర్ రావు, డివిజన్ అధ్యక్షులు గంధం రాజు తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి : కూకట్‌పల్లి నియోజకవర్గం, మూసాపేట్ డివిజన్,యాదవ్ బస్తీలో పాదయాత్రను ప్రారంభించిన, బీజేపీ బలపరిచిన జనసేన పార్టీ ఉమ్మడి అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేవమ్ కుమార్ సతీమణి ముమ్మారెడ్డి విజయలక్ష్మి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఇంటింటికి జనసేన కార్యక్రమంలో, బీజేపీ సిద్ధాంతాలను వివరిస్తూ, కరపత్రాలను పంచారు. ముఖ్యంగా కూకట్‌పల్లి నియోజకవర్గంలో ప్రజలకు 30 సంవత్సరాలుగా అందుబాటులోనే ఉంటూ, అనేక సేవా కార్యక్రమాలు చేశారని తెలిపారు. కాబట్టి కూకట్‌పల్లి ఓటర్లు ఈసారి తమ ఓటును గాజు గ్లాసు గుర్తు మీద వేసి అఖండ మెజారిటీతో ముమ్మారెడ్డి ప్రేమ కుమార్‌ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిట్ల మనోహర్, తూము శైలేష్, ఇ.సాయి, డాకయ్య, రవి, అభిషేక్ పాల్గొన్నారు.



కాంగ్రెస్‌తోనే మేలు జరుగుతుంది

- **కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జగదీశ్వర్ గౌడ్**

నవతెలంగాణ-కూకట్‌పల్లి



శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్‌లో కాంగ్రెస్ అభ్యర్థి జగదీశ్వర్ గౌడ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. భవ్యస్ తులసి వనం గేటెడ్ కమ్యూనిటీ, నవోదయ కాలనీ, షంషీగూడల్లో ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందుతాయని, ఆరు గ్యారంటీల పథకాలతో రాష్ట్ర ప్రజలు సంతోషం వ్యక్తపరుస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా మహిళలకి అన్ని విధాల మేలు జరిగే విధంగా సోనియమ్మ, రేవంత్ రెడ్డి పథకాలను నిర్ణయించడం జరిగిందన్నారు. అందులో ఒకటి ఇందిరమ్మ ఇల్లు, ఇండ్లు లేని వారికి సొంత ఇంటి స్థలం ఇంటి నిర్మాణం కొరకు రూ. 5 లక్షల సహాయం, ఉద్యమకారులకు 250 చ.గ, ఇంటి స్థలం, రెండవది మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ప్రతినెల రూ. 2500, రూ. 500 రూపాయలు గ్యాస్ సిలిండర్ ,ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, మూడవది రైతు భరోసా ప్రతి ఏట రైతులకు కౌలు రైతులకు ఎకరానికి రూ. 15000, వ్యవసాయ కూలీలకు రూ. 12000 వరి పంటకు, రూ. 500 బోనస్, 6 గ్యారంటీ పథకాలు ప్రతి ఒక్కరికి అందుతాయని కాంగ్రెస్ పార్టీ అందరికీ న్యాయం చేసే పార్టీగా మీ అందరికీ తెలుసు అన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే అన్ని విధాలగా ప్రజలకు మేలు జరుగుతుంది కాబట్టి నవంబర్ 30, వ తారీఖున హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని జగదీశ్వర్ గౌడ్ కోరారు.

నిరుపేదల పాలిట బీఆర్ఎస్ పార్టీ అండ



- **కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు**

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

నిరుపేదల పాలిట బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని కేపీహెచ్‌బీ డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు అన్నారు. సోమవారం డివిజన్ లో ప్రతి ఇంటికి బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిని 5వ ఫేస్, నార్త్ బ్లాక్, వెంచర్ 2, 4వ ఫేస్‌లో పదేండ్ల కాలంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణా రావుని అఖండ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలతో ముందుకు వెళుతున్న బీఆర్ఎస్ ప్రభుత్వం తిరిగి రాబోయే రోజుల్లో హైదరా బాద్ రూపురేఖలు మారే విధంగా పక్కా ప్రణాళికలు సిద్ధం చేశారన్నారు. వృద్ధులకు, వికలాంగులకు రూ. 5000 పెన్షన్ అందిస్తామన్నారు. హైదరాబాద్ మహానగరంలో లక్ష డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించేందుకు పూనుకున్నారని అన్నారు. మళ్లీ తిరిగి కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా మాధవరం కృష్ణారావుని అఖండ మెజారిటీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆశీర్వదించండి... సేవకుడిలా పనిచేస్తా



- **కూన శ్రీశైలం గౌడ్**
- **వివిధ పార్టీల నుంచి బీజేపీలో చేరిక**

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి కోసం సేవకుడిలా పనిచేసేందుకు ప్రజలు ఆశీర్వదించాలని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నియోజకవర్గ అభ్యర్థి కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా సోమవారం జగద్గిరిగుట్ట డివిజన్‌లోని శివనగర్, శిరిడి హిల్స్, కూనమహాలక్ష్మీ నగర్, రాజీవ్ గృహకల్ప కాలనీలో స్థానిక బీజేపీ నేతలతో కలిసి ప్రచారం ముమ్మరం చేశారు. ఈనెల 30 వ తేదీన జరగబోయే ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుపై ఓటేసి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ..గత ఎన్నికల్లో జగద్గిరిగుట్టకు బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయలేదని, తాను ఎమ్మెల్యేగా గెలిచాక జగద్గిరిగుట్టను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. జగద్గిరిగుట్టకు బస్ డిపో, జూనియర్ కాలేజ్, తో పాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేస్తామని బీఆర్ఎస్ పార్టీ నాయకులు హామీ ఇచ్చి, ఇప్పటికీ నెరవేర్చలేదన్నారు. పలు కాలనీల నుండి వివిధ పార్టీలకు చెందిన యువకులు పెద్ద ఎత్తున ఆయన సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జెకె. శేఖర్ యాదవ్, మేడ్చల్ జిల్లా మహిళా మోర్చా కార్యదర్శి అరకాల సుధా, డివిజన్ అధ్యక్షులు పున్నారెడ్డితో పాటు పలువురు సీనియర్ నాయకులు, కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



కృష్ణారావును భారీ మేజార్టీతో గెలిపించాలి

- **కార్పొరేటర్ పగుడాల శిరీష బాబురావు**

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

కూకట్‌పల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును భారీ మేజార్టీతో గెలిపించాలని బాలాజీనగర్ డివిజన్ కార్పొరేటర్ పగుడాల శిరీష బాబురావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం టి.అంజయ్య నగర్, ప్రగతి నగర్‌లలో కూకట్‌పల్లి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కృష్ణారావుని భారీ మెజారిటీతో గెలిపించాలని ఇంటింటికి వెళ్లి, బస్తీ వాసులను పలకరిస్తూ పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ తొమ్మిది ఏండ్ల కాలంలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఓట్లు అడుగుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సిహెచ్ ప్రభాకర్ గౌడ్, సీనియర్ నాయకులు హరినాథ్, మహిళా అధ్యక్షురాలు అరుణ శెట్టి, ఖాజామీయ, ఖాజా పాష, ఫైయాజ్, ప్రభాకర్, ఈ.అశోక్, బబన్న తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా కార్తీక మొదటి సోమవారం



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

సూరారం శివ హిల్స్‌లోని శ్రీ ఉమామహేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాసం మొదటి సోమవారం సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున పోటెత్తారు. " శతకంఠ అభిషేకం " భక్తులతో కలిసి ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త ముద్దాపురం మదన్ గౌడ్ కుటుంబ సమేతంగా విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలోని చెట్టు వద్ద మహిళలు నేతి దీపాలను పెట్టి మెక్కులు తీర్చుకున్నారు. ప్రసాదం స్వీకరించి ఉపవాస దీక్ష పూర్తి చేశారు. భక్తులకు అవసరమైన ఏర్పాట్లను ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త ముద్దాపురం మదన్ గౌడ్, అర్చకుడు ఆర్ పి శర్మ పర్యవేక్షించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి
మంగళవారం | నవంబర్ 21, 2023 | www.navatelangana.com

బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా ఇంటింటి ప్రచారం



- మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, 130 సుభాష్ నగర్ డివిజన్ పరిధిలోని సూరారం కాలనీ , దయానంద్ నగర్ , రామలీల మైదాన్ మార్కెట్‌లలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, కేపీ వివేకానంద్‌ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ మాజీ కార్పొరేటర్ గుడిమెట్ల సురేష్ రెడ్డి, కార్యకర్తలతో కలిసి శనివారం ఇంటింటి ప్రచార నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలు, ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి పనులు ఓటర్లకు వివరిస్తూ, కారు గుర్తుకు ఓటు వేసి కె.పి. వివేకానంద్‌ని భారీ మెజారిటీతో గెలిపంచాలని కోరారు. ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన పూర్తి వివరాలతో కూడిన కరపత్రాలను ఇంటింటికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పాలనలోనే రాష్ట్రం సుభిక్షం



- డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు రుద్ర అశోక్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

బీఆర్ఎస్ పాలనలోనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని జగద్గిరిగుట్ట డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు రుద్ర అశోక్ అన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా సోమవారం డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో పార్టీ శ్రేణులతో కలిసి బీఆర్ఎస్ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టో కరపత్రాలను ఓటర్లకు అందజేస్తూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్‌ను కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన తొమ్మిదిన్నరేండ్ల పాలనలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి సాధించిందని ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్రగామిగా అభివృద్ధి చెందిందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లగోపుల బాబుగౌడ్, డివిజన్ మహిళా అధ్యక్షురాలు బింగి ఇందిరా శ్రీహరి గౌడ్, బీసీ సెల్ అధ్యక్షులు విట్టల్ ముదిరాజ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు చుండూరు దాసు, మాజీ అధ్యక్షులు బొగ్గుల సురేష్ ముదిరాజ్, సుదగాని మల్లేష్ గౌడ్, సీనియర్ నాయకులు ఓరుగంటి కృష్ణ గౌడ్, విట్టల్ తదితరులు పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్‌లో గులాబీ జెండా ఎగరవేయడం ఖాయం



- కార్పొరేటర్లు బి.విజయ్ శేఖర్ గౌడ్, రషీద బేగం

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

జరగబోయే ఎన్నికల్లో కుత్బుల్లాపూర్ నియోజక వర్గం లో గులాబీ జెండా రెపరెపలాడడం ఖాయమని బీఆర్ఎస్ అభ్యర్థి స్థానిక ఎమ్మెల్యే కె.పి వివేకానంద్‌ను భారీ మెజారిటీతో హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా గెలిపించి తీరుతామని రంగారెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ బి.విజయ శేఖర్ గౌడ్, చింతల్ డివిజన్ కార్పొరేటర్ రషీద బేగంలు అన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా సోమవారం చింతల్ డివిజన్ పరిధిలోని చంద్రనగర్ ,ఓల్డ్ చింతల్ ప్రాంతాలలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ గెలుపు కాంక్షిస్తూ బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం చేసి కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు మాట్లాడుతూ ప్రజలు బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనపై పూర్తి విశ్వాసంతో ఉన్నారని రాష్ట్రంలో బీఆర్ఎస్ హవా కొనసాగుతుందని తెలిపారు. రానున్న ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎంగా ,కె.పి.వివేకానంద్‌ను హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా చేద్దామని ఓటర్లలో జోష్ నింపారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి నగర్, చింతల్, డివిజన్ల బీఆర్ఎస్ నాయకులు, స్థానిక సంక్షేమ సంఘం నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

మరోసారి ఎమ్మెల్యేగా కృష్ణారావునే ఎన్నుకుంటాం



- ముదిరాజ్‌ల ఏకగ్రీవ తీర్మాణం

నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాధవరం కృష్ణారావు ,మూసాపెట్ పటే దార్ భవన్‌లో నిర్వహించిన ముదిరాజ్‌ల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మరోసారి కృష్ణారావునే ఎన్నుకుంటామని, ఏకగ్రీవ తీర్మానం ముదిరాజ్‌లు చేశారు. ఈ నేపథ్యంలో కృష్ణారావు మాట్లాడుతూ.. కూకట్‌పల్లి నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దామని అనడంలో సందేహం లేదన్నారు. 60 ఏండ్లుగా కానీ ఈ పనులు, కేవలం 10 ఏండ్లలో ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహాయ సహకారాలతో చేసి చూపించామని తెలిపారు. నేడు కాంగ్రెస్ పార్టీ పలుకుతున్న ప్రగల్బాలు ప్రజలు నమ్మవద్దని, గతంలో కాంగ్రెస్ పాలనలో విద్యుత్ కోతలతో పరిశ్రమలు. రైతులు అల్లాడిపోయేవారని, నేడు కర్ణాటక రాష్ట్రంలో జరుగుతున్న దుస్థితి మళ్లీ తెలంగాణ రాష్ట్రంలో తెచ్చుకోవద్దని పిలుపునిచ్చారు. అందుకనే అభివృద్ధికే ఓటు వేయాలని రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి తనను అఖండ మెజారిటీతో గెలిపించి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వాన్ని బలపరుద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న కొలన్



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొలన్ హనుమంతు రెడ్డికి మద్దతుగా మన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి ప్రతిరోజు పాదయాత్రలో పాల్గొని పార్టీ కార్యాలయాలను ఓపెన్ చేస్తూ కార్యకర్తల్లో చైతన్యం నింపుతూ ముందుకు సాగుతున్నారు. కార్యక్రమంలో భాగంగా సోమవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాజీ హిల్స్‌లో ఏర్పాటుచేసిన కార్యకర్తల ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథిగా కొలన్ శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలో ఉన్న సమస్యలను భవిష్యత్తులో తాను దగ్గర ఉండి ప్రజల సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. దానికోసం మనం కేవలం కాంగ్రెస్‌కు ఓటేసి గెలిపించాలని కోరారు. అనంతరం ఇందిరమ్మ కాలనీ ఫేస్ 1లో కార్యాలయాన్ని ప్రారంభించారు. ఆ కాలనీకి చెందిన దేవదాస్, దినేష్, ఉమేష్, సీమాన్, సామ్సన్, సంతోష్ వీరితోపాటు భారీ సంఖ్యలో కాలనీవాసులు కాంగ్రెస్ పార్టీలో చేరడంతో ఆయన కండువాళ్ళు కప్పి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీ లో చేరిన వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలోని పార్టీ హామీలు తమకు ఎంతో అనుకూలంగా ఉన్నాయని ప్రతి ఒక్కరికి ఉపయోగపడేలా ప్రజలకు మంచి చేసేలా ఉన్నాయని భావిస్తూ కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలియజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా జూలకంటి లక్ష్మారెడ్డి, ఇంద్ర ,మధుసూదన్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, క్రాంతి, కె.ఎస్.ఆర్ సైన్యం భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

ఇంజినీరింగ్ కళాశాలలో ప్రాజెక్ట్ ఎక్స్ పో



తెలంగాణ-దుండిగల్

మైసమ్మగూడలోని సెయింట్ పీటర్స్ ఇంజినీరింగ్ కళాశాలలో ప్రాజెక్ట్ ఎక్స్ పో ఇన్నోవేషన్ కార్యక్రమాన్ని కళాశాల ప్రాంగణంలో సోమవారం బిటెక్ మొదటి సంవత్సరం విద్యార్థులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 24 టీములు, 142 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఇక్కడ విద్యార్థులు చేస్తున్న ప్రాజెక్టులను కళాశాల సెక్రటరీ టి.వి రెడ్డి, ప్రిన్సిపాల్ డా .కె శ్రీలత, అకడమిక్ డైరెక్టర్ సరోజా రెడ్డి , అడ్మినిస్ట్రేటర్ డైరెక్టర్ అనురాగ్ రెడ్డి, బిఎస్ హెచ్ హెచ్‌ఓడి సరిత పర్యవేక్షించారు. విద్యార్థులు వారి ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. బిఎస్‌హెచ్ ,హెచ్‌ఓడి సరిత మాట్లాడుతూ విద్యార్థులు వెబ్ డెవలప్మెంట్, మిషన్ లెర్నింగ్ , ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, యాప్ డెవలప్మెంట్, ఇంటర్నెట్ ఆఫ్ టెక్నాలజీ సంబంధిత ప్రాజెక్టులను చేశారని తెలిపారు. అనంతరం కళాశాల సెక్రటరీ శ్రీ టి.వి రెడ్డి మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి మెరుగైన భవిష్యత్తును సృష్టించేందుకు పాల్గొన్న విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్ సరోజా రెడ్డి , అడ్మినిస్ట్రేటర్ డైరెక్టర్ అనురాగ్ రెడ్డి, బిఎస్‌హెచ్ ,హెచ్‌ఓడి సరిత, పిఆర్ఓ రవి సుధాకర్, ఏవో డాక్టర్ హరిప్రసాద్ రెడ్డి, వివిధ విభాగాధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కారు గుర్తుకే ఓటేద్దాం బీఆర్ఎస్ పార్టీనే గెలిపిద్దాం



- కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

నవతెలంగాణ-కూకట్‌పల్లి

శేరిలింగంపల్లి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఆరెకపూడి గాంధీని వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో భారీ మెజారిటీతో గెలిపించుకోవడానికి,ఆల్విన్ కాలని డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ ఫేస్ 2, దత్తత్రయ కాలనీ, జన్మభూమి కాలనీ, సాయి చరణ్ కాలనీ, జయ నగర్ కాలనీలలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో పాదయాత్ర చేస్తూ ఇంటింటికి వెళ్లి కాలనీ వాసులను ఆప్యాయంగా పలకరిస్తూ, కారు గుర్తుకే ఓటు వేయాలని ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ విజయమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నాం అని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో, రాష్ట్రంలోని పేదలకు అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీకి శ్రీరామ రక్ష అని తెలియచేసారు. పార్టీ విజయం కోసం సమిష్టిగా పనిచేసి గాంధీకి హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, పార్టీ శ్రేణులు, బస్తీ వాసులు, అభిమానులు పాల్గొన్నారు.

డాక్టర్ ముజీబ్‌కి విద్యారత్న అవార్డుతో సత్కారం

నవతెలంగాణ-సిటీబ్యూరో



తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎస్ ఎం హుస్సేనీ (ముజీబ్)కి అల్ ఇండియా ఉలేమా బోర్డు, అల్ ఇండియా ఇన్సనియత్ కి కిధ్మాత్ సొసైటీ వారు సంయుక్తంగా మౌలానా అబుల్ కలం ఆజాద్ నేషనల్ ఎడ్యుకేషన్ డే పురస్కరించుకొని సోమవారం జిల్లా కార్యాలయంలో విద్యరత్న అవార్డుతో సత్కరించారు. డాక్టర్ ముజీబ్ మాట్లాడుతూ తనకు ఉన్నతమైన అవార్డు ప్రదానం చేసి గౌరవించినదుకు నిర్వాహకులు షేక్ అబ్దుల్ రెహమాన్‌కి, సామజిక కార్యకర్త ఖుద్దూస్ కి కృతజ్ఞతలు తెలిపారు. సమాజానికి తన తల్లి తండ్రులు అన్వారున్నీసా బేగం, అసదుద్దీన్‌ల పేరిట ట్రస్ట్ నెలకొలిపి, సేవ లు చేస్తున్నాననీ ఇంకా పేద పాఠశాల విద్యార్థులకు ప్రతి సంవత్సరం పుస్తకాలు ఉచితంగా అందచేస్తున్నాననీ తెలియజేశారు. ఈ అవార్డుతో తనపై ఇంకా బాధ్యత పెరిగిందన్నారు. జిల్లా కార్య దర్శి విక్రమ్ కుమార్, కోశాధికారి జక్కుల బాలరాజ్, నాలుగవ తరగతి రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం జ్ఞానేశ్వర్ , మాజీ జిల్లా కార్యదర్శి ప్రభాకర్ , మిత్రులు ఉస్మాన్ అలీ ఉస్మాని, రామ కృష్ణ రెడ్డి, జిల్లా ఏపీఆర్ఓ మహమ్మద్ వహీద్, ముస్తఫా షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

దీక్షితార్ కృతులు పరిరక్షించుకోవాలి

- ఏ.ఐఆర్ విశ్రాంత డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఆదిత్య ప్రసాద్

నవతెలంగాణ-కల్చరల్



తెలుగు సాహితీ సంపదను పలువురు వాగ్గేయ కారులు పెంపొందించారనీ వారిలో ముత్తు స్వామి దీక్షితార్ ప్రముఖులు అని ఆకాశవాణి విశ్రాంత డిప్యూటీ డైరెక్టర్ జనరల్ మంగళగిరి ఆదిత్య ప్రసాద్ అన్నారు. అయన కీర్తనలు ముందు తరాలకు అందిచేందుకు పరిరక్షించుకోవాల్సిన అవ సరం వుందని అయన పేర్కొన్నారు. శ్రీ త్యాగరాయ గానసభ ప్రధాన వేదిక పై సప్త సృంగీ సంగీతా లయం, రాగ వర్ష సంయుక్త నిర్వహణలో ముత్తు స్వామి దీక్షితార్ విరచించిన నవగ్రహ కృతులు రాగా లాపన జరిగింది. పదహారు మంది శాస్త్రీయ సంగీత కళాకారులు సుశ్రవ్యంగా లయ బం ధురంగా నవ గ్రహాలను స్తుతిస్తూ గానం చేశారు. అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆదిత్య ప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ అరుదైన కీర్తనలు మరుగున పడ కుండా ప్రా చుర్యంలోకి తెస్తున్న సునీల శేఖర్ చంద్ర శేఖర్‌ల కృషి అభి నందనీయమన్నారు. అధ్యక్షత వహి ంచిన త్యాగరాజ ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ శేషయ్య శాస్త్రి మాట్లాడుతూ వాగ్గేయ కారులు కీర్తనల్లో సాహిత్యం సంగీతం మిళితం గా ఉంటాయన్నారు సంగీత గురువు ధవళేశ్వరం వర్ధని నిర్వహణలో దీక్షితార్ నవ గ్రహ కృతులు గనార్చన చేశారు. చంద్ర శేఖర్, సునీల శేఖర్ కార్యక్రమం పర్యవేక్షణ చేశారు.

ఆధ్యాత్మిక సాహిత్యం నేటి తరాలకు అందాలి

నవతెలంగాణ-కల్చరల్



ఆధ్యాత్మిక మంటే కేవలం దైవభక్తి అని చాలా మంది భావిస్తారని అది సరైనది కాదనీ మానవ జీవిత మార్గదర్శనానికి అ ధ్యాత్మిక సాహిత్యం అవసరమని తెలంగాణ సాహిత్య పరిషత్ అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అన్నారు. నేటి తరాలకు ఆ సాహిత్యం అందాల్సిన అవసరం వుం దని అయన చెప్పారు. రవీంద్ర భారతి ప్రధాన వేదికపై ప్రగ్నిక ఫౌండేషన్, ప్రగ్నిక ఆర్ట్స్ అకాడమీ, సీల్‌వెల్ కార్పొరేషన్, గంగోత్రి కల్చరల్, సంయుక్త నిర్వహణలో అధ్యాత్మిక సాహిత్య రచయిత డాక్టర్ కురెళ్ళ విఠల ఆచార్యకు సీల్‌వెల్ బహుముఖ ప్రజ్ఞాశాలి బిరుదు ప్రదానసభ జరిగింది. ముఖ్య అతిథిగా ఆచార్య శివా రెడ్డి బిరు దుతో విఠల ఆచార్యను బిరుదు తో సత్కరించి మాట్లాడారు. వయస్సుపై బడిన ఆచార్య నిరం తరం సాహితీ సేద్యం చేస్తున్నారని అభినందించారు సంఖ్యా శాస్త్ర వేత్త దైవజ్ఞ శర్మ అధ్యక్షత వహించిన సభలో మార్గం రాజేష్,శరత్ బాబు,మోహన్, పురుషోత్తం గౌడ్, తది తరులు పాల్గొ న్నారు. సంస్థ స్థాపకుడు ప్రవీణ్ స్వాగతం పలకగా, కార్యదర్శి పారిజాత నివేదిక సమర్పించారు కార్యక్రమానికి తొలుత ప్రవీణ్, మనోరమ,అఖిల, సురేఖ,కిషోర్, సింహ,శ్రీనివాస్ మధురమైన పాటలు ఆలపించారు.

మంచి స్పార్క్ ఉన్న కవిత్వం గాలిలేని చోట

నవతెలంగాణ-హైదరాబాద్



తండ హరీష్‌గౌడ్ వస్తు వైవిధ్యమైన కవి అని ప్రముఖ కవి సుంకిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ప్రముఖ కవి కోడూరు విజయ్ కుమార్ అధ్యక్షతన జరిగిన సభలో యువకవి తండ హరీ ష్ గౌడ్ కవిత్వం "గాలిలేని చోట"ను ముఖ్య అతిథిగా సుంకిరెడ్డి నారాయణ రెడ్డి ఆవిష్కరి ంచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కొత్తతరం కవులు చాలా భిన్నమైన శైలిలో కవిత్వం రాస్తున్నారు. హరీష్ కవిత్వానికి సజీవ తత్వం ఉందని తెలిపారు. కృతి స్వీకర్త, ప్రముఖ కవి, విమర్శలు, ఉస్మానియా విశ్వవిద్యాలయం పరీక్షలు విభాగం కన్వీనర్ ఎస్. రఘు మాట్లాడుతూ తండ హరీష్ మంచి స్పార్క్ ఉన్న కవి అని అన్నారు. తన దగ్గర పరిశోధకుడిగా వచ్చిన హరీష్ నేడు ప్రముఖ కవిగా , ఎన్నో పురస్కారాలను అందుకోవడం చాలా ఆనందం కలిగించిందని తెలి పారు. ప్రముఖ కవి, విమర్శలు శ్రీరామ్ పుప్పాల పరిచయం చేశారు. ఈ పుస్తకాన్ని ప్రచురించిన చాయా పబ్లిషింగ్ సంపాదకులు అరుణాంక్ లత , తెలంగాణ సాహితి రాష్ట్ర ఉపాధ్యక్షులు అనంతోజు మోహన్ కృష్ణ , యువ నవలాకారుడు నర్రా ప్రవీణ్ రెడ్డి ఆహ్వానం పలికిన సభలో ప్రముఖ కవులు వనపట్ల సుబ్బయ్య, తైదల అంజయ్య, రవీంద్ర విలాసాగరహిమెద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీకి రవాణా రంగ కార్మికుల సంపూర్ణ మద్దతు

- తెలంగాణ రాష్ట్ర ఆటో, క్యాబ్, మోటార్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.వెంకటేశం

నవతెలంగాణ-హిమాయత్‌నగర్



తెలంగాణ రవాణా రంగ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడంతో పాటు రవాణా కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు, ప్రతి ఏడాది రూ.12,000 వేల ఆర్థిక సహాయం చేస్తామని వారి ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చి హామీ ఇచ్చిన కాంగ్రెస్‌కే రవాణా రంగ కార్మికుల సంపూర్ణ మద్దతు ఉంటుందని, ఈ అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ విజయం కోసం ప్రచారం నిర్వహించి, కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తామని తెలంగాణ రాష్ట్ర ఆటో, క్యాబ్, మోటార్ కార్మికుల యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. వెంకటేశం ప్రకటించారు. సోమవారం హిమాయత్ నగర్‌లోని ఎన్.సత్యనారా యణ రెడ్డి భవన్‌లో యూనియన్ రాష్ట్ర ముఖ్య కార్యకర్తల సమావేశం యూనియన్ హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్.జంగయ్య అధ్యక్షతన జరిగింది. బి.వెం కటేశం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్ప డిన నుండి నేటి వరకు గత పది సంవత్సరా లలో పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు వంద శతం పెరిగాయని, ముఖ్యమంత్రి కెసిఆర్ పది సంవత్సరాలలో ఒకసారి కూడా ఆటో, క్యాబ్ మీటర్ చార్జీలు పెంచక డ్రైవర్లకు తీవ్ర ద్రోహం చేశారని మండిపడ్డారు.రవాణా రంగకార్మికుల సమస్యల పరిష్కారం కోసం వినతి పత్రాలు, ధర్నాలు, రాస్తారోకోలు, ప్రదర్శ నలు, ముట్ట డిలు చేసిన లెక్కలేనన్ని సార్లు మొరపెట్టు కున్నా బీఆర్ఎస్ పార్టీ స్పందించ లేదని ఆయన గుర్తు చేశారు. లక్ష లాది మంది రవాణా రంగ కార్మికులుగా తమ బ్రతుకులను వెళ్లదీస్తున్నారని, వారి సమస్యలు పట్టించుకోని బీఆర్ఎస్ కు ఈ అసెంబ్లీ ఎన్నికల్లో అడ్రస్ లేకుండా చేయాలని డ్రైవర్లను కోరారు.కార్మిక వ్యతిరేక చట్టాలు తమపై రుద్దుతూ నిరంతరంగా ఇంధన చార్జీలు పెంచుతూ రవాణా రంగ డ్రైవర్లను నిలువు దోపిడీ చేస్తున్న బీజేపీని ఓడించాలని ఆయన సూచించారు.ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న బీజేపీ, బీఆర్ఎస్ లకు ఈ ఎన్నికల్లో ఓడించి తగిన బుద్ధి చెప్పాలని బి.వెంకటేశం విజ్ఞప్తి చేశారు.

సీనియర్ పాత్రికేయులు నర్సింగ్‌రావు మరణం పత్రికారంగానికి తీరనిలోటు

- తెలంగాణ రాష్ట్ర ఫోటో జర్నలిస్టుల సంఘం

నవతెలంగాణ-ముషీరాబాద్

హైదరాబాద్ నగరంలో సుదీర్ఘకాలం సీనియర్ పాత్రికేయులుగా సేవలందించిన నర్సింగ్ రావు మరణం పత్రికారంగానికి తీరనిలోటు అని తెలంగాణ రాష్ట్ర ఫోటో జర్నలిస్టుల సంఘం అధ్య క్షులు అనుమళ్ల గంగాధర్, ప్రధాన కార్యదర్శి కె.ఎన్. హరి సోమవారం పత్రిక ప్రకటనలో తెలిపారు. నర్సింగ్‌రావు మృతి పట్ల తీవ్ర సంతాపం ప్రకటిస్తూ, ప్రజా సమస్యలపై అనేక వార్తలు, కథ నాలు రాసె వారని, ప్రతి ఒక్కరితో విస్తృతమైన స్నేహ సంబంధాలు కలిగిఉండేవారని గుర్తు చేసారు. హైదరాబాద్ పత్రికారంగం నర్సింగ్‌రావు లాంటి ఒక సీనియర్ పాత్రికేయుణ్ణి కోల్పోవడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేసారు. నర్సింగ్‌రావు ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ అయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని గంగాధర్, హరిలు తెలియజేసారు.

ఘనంగా అంతర్జాతీయ పురుషుల దినోత్సవం

- మహిళలే కాదు మగవారు ఏడవాలి
- ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షురాలు : డా.హిప్నో పద్మా కమలాకర్, బి.సరోజని రామారావు

నవతెలంగాణ-హైదరాబాద్



మహిళలే కాదు మగవారు ఏడవాలని ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షురాలు డా.హిప్నో పద్మా కమలాకర్, బి.సరోజని రామారావు అన్నారు. ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో సోమవారం ఇందిరా పార్క్‌లో నవంబర్ 19 న అంత ర్జాతీయ పురుషుల దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యోగా గురు బి.సరోజని, బి.రామారావు, డా.గీత, జి.కృష్ణవేణి, సైకాలజిస్ట్ జ్యోతి, యశోద హిత శ్రీలత, ఉషా, సుజాత, పూర్ణ, ధనలక్ష్మి, పి.స్వరూపా రాణి ,అడ్వకేట్ రాజేంద్ర కుమార్, దేవేంద్ర సింగ్, ప్రకాష్, రాజా నరసింహ, వేంకటేశ్వర రావు, డా.ఓం ప్రకాష్, ప్రహల్లాదు యోగా సాధకులు పాల్గొ న్నారు. సుమారు 70 దేశాలు ఏటా ఇంటర్నేషనల్ మెన్స్ డే నిర్వహిస్తున్నాయన్నారు. పురుషుల దినోత్సవం ఎప్పుడు మొదలైందంటే.. ఐక్యరాజ్య సమితి ఆమోదంతో ట్రినిడాడ్ అండ్ టొబాగోలో 1999లో తొలిసారిగా 'అంతర్జాతీయ పురుషుల దినోత్సవం' జరిగిందన్నారు. కుటుంబంలో చోటు చేసుకుంటున్న కలహాలు, ఒత్తిళ్లను పరిష్కరించే వ్యక్తిగా, పరివారానికి రక్షకునిగా, తనను నమ్ము కుని వచ్చిన భార్య కు బాసటగా..అత్తారింటికి వెళ్లిన సోదరికి అండగా.. జన్మనిచ్చిన అమ్మా, నాన్న లకు భరోసాగా కన్నబిడ్డల ఆలనాపాలన చూసే తండ్రిగా సమాజానికి ఓ శక్తిగా ఇలా ఇంటింటా బంధం ఓ ఇంధనమై దానినే ప్రాణంగా భావించి వారి సంతోషం కోసం నిరంతరం శ్రమించే యోధులున్నారు. బాధ ఉంటే బయటకు చెప్పు కోకుండా లోలోన కుమిలిపోతారన్నారు. కన్నీళ్లు వారి విగా.. సుఖాలు కుంటుబానివిగా భావించి సంతృప్తి చెందుతారన్నారు. నేటి కాలంలో ఇద్దరూ కూడా సమానంగా పనిచేస్తున్నారు ముందుకు దూసుకెళ్తున్నారు. అయితే, సంసార బాధ్యతలు, బతుకు బండిని ఈడ్చే బాధ్యతలు మగ వారిపై కాస్తా ఎక్కువగా ఉంటాయనే చెప్పాలన్నారు. మగా ళ్లు ఏడవకూడదు అనే నిబంధన వాళ్ల పేటెంట్‌లా ఉంటారన్నారు. దీంతో ఎలాంటి ఒత్తిడినైనా లోలోన భరించడం వల్ల వారు డిప్రెషన్ కు లోనై ఆత్మ హత్య ఆలోచనలు చేస్తారన్నారు. గుండె పోటుకు కారణమవుతుందన్నారు. నిరంతరం సంపాదనపైనే ధ్యాస కాకుండా వారి ఆరోగ్యం, సంతోషంపై కూడా దృష్టి సారించాలని సూచించారు. మంచి ప్రశ్న అడిగినవారికి పుస్తకాలు అందించారు. మంచి వ్యక్తిత్వం కల ఈనాడు నర్సింగరావు అన్న తెల్లవారుజామున తుదిశ్వాస విడిచిన సంద ర్భంగా ఆయనకు శ్రద్ధాంజలి ఘటించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
మంగళవారం | నవంబర్ 21 2023 | www.navatelangana.com

'ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

మొక్కలు జీవితంలో బాగమని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని అదే ఆధ్యాత్మికమని రిటైర్డ్ ఐఏఎస్ డాక్టర్ దాసరి శ్రీనివాసులు అన్నారు.శ్రీ విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం కార్తీక మాస పర్యటనలో భాగంగా నవను పీఠాధిపతి డాక్టర్ ఉమర్ ఆలీషా ఆధ్వర్యంలో సోమవారం సభ కార్యక్రమాన్ని నిర్వహించారు. నూతనంగా మొహిద్దీన్ భాష మెమోరియల్ హెూమియోపతి హాస్పిటల్ ను ప్రారంభించా రు.దీని ద్వారా ప్రతి ఆదివారం ఉదయం 10 నుంచి 1గంట వరకు ఉచితంగా హెూమియో వైద్య సేవలను అందిస్తారు. ఈ కార్యక్రమంలో తాత్విక బాలవికాస్‌లో భాగంగా చిన్నారులచే నృత్య నాటక ప్రదర్శనలు నిర్వహించారు.ఉమర్ ఆలీషా రూరల్ డెవలప్‌మెట్ ట్రస్టు ద్వారా నిరుపేదలకు దుప్పట్లను, పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎ.రామలింగేశ్వరరావు ప్రముఖులు పాల్గొన్నారు.

మున్నూరుకాపు అభ్యర్థులను గెలిపించండి

- తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు మహాసభ అధ్యక్షుడు పిల్లి.శ్రీనివాస్‌రావు



నవతెలంగాణ-అంబర్‌పేట

అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ పార్టీల నుం చి అభ్యర్థులుగా పోటీ చేస్తున్న మున్నూరుకాపులకు ఓటు వేసి గెలిపిం చాలని తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు మహాసభ అధ్యక్షుడు పిల్లి శ్రీని వాస్‌రావు పిలుపునిచ్చారు. సోమ వారం కాచిగూడలోని మహాసభ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన సమా వేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీల అభ్యర్థులుగా పోటీలో లేని నియోజకవర్గాల్లో స్వతంత్ర అభ్యర్థులుగా పోటీలో ఉన్న మున్నూరుకాపులకు మద్దతు తెలుపాలని మున్నూరుకాపు ఓటర్లకు ఆయన విజ్ఞప్తి చేశారు.ప్రధాన పార్టీలైన బీఆర్ఎస్ 10 సీట్లు, బీజేపీ 6 సీట్లు, జనసేన 3 సీట్లు, కాంగ్రెస్ 4 సీట్లను కేటాయించిందని తెలిపారు. మున్నూరుకాపులను రాజకీయంగా అణగదొక్కేందుకు ప్రయత్నిస్తున్న పార్టీలకు ఓటు ద్వారా తగిన గుణపాఠం చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. మన ఓటు మన కులం అభ్యర్థులకే వేసి గెలిపించుకుని అసెంబ్లీ ఎన్నికల్లో సత్తా చాటాలని అన్నారు. బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యుడు, మున్నూరుకాపు సంఘం గౌరవ అధ్యక్షుడు వద్దిరాజు రవిచంద్ర ఆంధ్ర, రాయలసీమ కాపులకు, తెలగ, బలిజ, ఒంటరి లాంటి అగ్రవర్ణ కులా లకు తెలంగాణలో మున్నూరుకాపు సంఘం సర్టిఫికెట్ ఇస్తామని ప్రకటించడాన్ని పిల్లి శ్రీనివాస్ రావు తీవ్రంగా ఖండించారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు మహాసభ ప్రధాన కార్యదర్శి ఆకుల నాగేష్, దండు నరేందర్, ఏనుగుల హరీష్, లోక్ శెట్టి పద్మనాభం, బాదే పద్మారావు, చేపూరి వెంకటేశ్వర్ రావు, గండు సతీష్, దువ్వ చంద్రకాంత్, సిరిగిరి రాజు, అల్లాడి సాయి ప్రసాద్, దయానంద్, చెలిమెల మ హేష్ తదితరులు పాల్గొన్నారు.

'కమీషన్ల కింగ్ దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి'

- బీఆర్ఎస్‌కు అమ్ముడుపోయిన దేవిరెడ్డి సుధీర్ రెడ్డిని ఓడించాలి
- ఎల్బీనగర్ నియోజకవర్గం ఇండిపెండెంట్ అభ్యర్థుల ఫోరం నేత మంచాల శ్రీకాంత్ ఆరోపణ



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

అత్యంత అవినీతిపరుడు, రాజకీయ మోసకారి, కమిషన్ల కింగ్ దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అని, ఆయ నను జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో చిత్తుగా ఓడించి, నిజాయితీపరుడు, ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడినే ఎమ్మెల్యేగా గెలిపించాలని ఎల్బీనగర్ నియోజక వర్గం ఇండిపెండెంట్ అభ్యర్థుల ఫోరం నేత మంచాల శ్రీకాంత్ ప్రజలను కోరారు. సోమ వారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లా డు తూ ప్రజా సమస్యలు గాలికొదిలేసి ఊసరవెల్లిల రంగులు మారుస్తూ కాంగ్రెస్ పార్టీ నుండి గెలిచి బీఆర్ఎస్‌కు అమ్ముడుపోయిన ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుదీర్‌రెడ్డిని చిత్తుగా ఓడించాలని నియోజకవర్గ ప్రజలకు సూచించారు. సొంత ప్రయో జనాలు తప్ప ఎమ్మెల్యే సుదీర్‌రెడ్డి ఎల్బీనగర్ నియోజక వర్గ ంలో అభివృద్ధి చేసింది శూన్యమని, ఒక ఎల్బీనగర్ చౌరస్తా ప్రధాన రహదారి తప్ప నియోజక వర్గం అభివృద్ధి చేసింది ఏమి లేదని, తొంబై శాతం రోడ్లన్నీ గుంతలు, గతుకులతో దర్శనమిస్తున్నాయని, కమిషన్లు దండుకుని కాలనీల్లో నాసి రకం రోడ్లు వేయించడం వల్ల పెద్ద పెద్దపగుళ్లు ఏర్పడి అనేక ప్రమాదాలు జరుగుతు న్నాయని తెలిపారు. నియోజక వర్గంలో రోడ్లు, డ్రయినేజీ, మంచి నీరు వంటి కనీస సౌకర్యాలు అందక కాలనీల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, మురికి వాడల్లో నేటికీ ఇండ్ల ముందు నుంచే మురికి నీరు ప్రవహిస్తూ ఉంటుందన్నారు.తమ కష్టాల గురించిఎల్బీనగర్ నియోజకవర్గం ఎన్ని సార్లు మొరపెట్టు కున్నా ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి పట్టించుకోలేదని ఆయన ఆరోపించారు. భూ దందాలు, కాంట్రాక్టర్ల దగ్గర కమిషన్లు దొబ్బడం తప్ప ఎమ్మెల్యే సుదీర్‌రెడ్డి ప్రజలకు చేసి ంది ఏమి లేదని ఆయన మండిపడ్డారు. గత ఎన్నికల్లో నియోజకవర్గంలో అభివృద్ధి చేస్తా నని సుధీంరెడ్డి ఇచ్చిన ఎన్నికల హామీ లను నిలబెట్టుకోవడంలో పూర్తిగా విఫలమై య్యా డని విమర్శించారు.స్థానిక ఎలక్షన్ కమి షన్ అధికారులు, పోలీసులు సుదీర్ రెడ్డికి వ త్తాసు పలుకుతూ, తమ ఎన్నికల ప్రచార వాహనాలకు అను మతి ఇవ్వడంలో తీవ్రజాప్యం చేస్తున్నారని, ప్రచారానికి ఇంకా ఏడురోజులే మిగి లి ఉన్నాయని వాపోయారు.ఈ సమావేశం లో ఫోరం నేతలు షణ్ముఖ చారి, అయ్యా ల సోమ యాజులు, నాగ శ్రీనివాస్, కోడూరు రవి, వై.జ్యోత్స్న రాణి, బాలకీర్తి రాణి తదితరులు పాల్గొన్నారు.

ముషీరాబాద్‌లో కాంగ్రెస్ గెలుపు తథ్యం

- కాంగ్రెస్ అభ్యర్థి అంజన్ కుమార్ యాదవ్



నవతెలంగాణ - ముషీరాబాద్

ముషీరాబాద్ నియోజక వర్గంలో అఖండ మెజారిటీతో గెలుస్తానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అం జన్ కుమార్ యాదవ్ తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమ వారం నియోజక వర్గంలోని కవాడిగూడ డివిజన్ దోమలగూడలో దేవి ప్రసాద్ బాగ్, తాళ్లబస్తి, అడివయ్య నగర్ కాలనీ, బ్యాంక్ కాలనీ, ఫుల్ బాగ్, తదితర బస్తీలలో సీనియర్ నాయకులు కార్యకర్తలతో కలిసి అంజన్ కుమార్ యాదవ్ ఇంటింటి పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం మహిళా సంక్షేమానికి ఎటువంటి చర్యలు చేపట్టలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పిస్తామని, డ్వాక్రా మహిళలకు రుణ సదుపాయం కల్పించి అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అందజేస్తామన్నారు.ఏటా జాబ్ క్యాలెండర్ పారదర్శకంగా నియామక ప్రక్రియ చేపడతామని తెలిపారు. మూతపడ్డ ప్రతి ప్రభుత్వ పాఠశాలను తెరిపిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనిల్ కుమార్ యాదవ్, అరవింద్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు భాస్కర్, తదితర నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మొబైల్ యాప్‌ల్లో లోన్స్ తీసుకుని మోసపోతున్న యువత

- ఈ నెల 24న ఢిల్లీలో ఆస్రా 5వ నేషనల్ సమ్మిట్
- అడ్వకేట్స్ అసోసియేషన్ ఫర్ సోషల్ రెస్పాన్సిబిలిటీ అండ్ అవేర్ నెస్ (ఆస్రా) అధ్యక్షులు హబీబ్ సుల్తాన్ ఆలీ



నవతెలంగాణ-హిమాయత్ నగర్

గ్రామీణ ప్రాంతాల నుంచి ఎక్కువ మంది యువత మొబైల్ యాప్‌ల్లో ఫేక్ లోన్స్ తీసుకుని మోసపోతున్నట్లు అనేక కేసులు తమ దృష్టికి వస్తున్నాయని అడ్వకేట్స్ అసోసియేషన్ ఫర్ సోషల్ రెస్పాన్సిబిలిటీ అండ్ అవేర్ నెస్ (ఆస్రా) వ్యవస్థాపక అధ్యక్షులు హబీబ్ సుల్తాన్ ఆలీ తెలిపారు. సోమవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఈ నెల 24వ తేదీన ఢిల్లీలోని కాన్‌స్టిట్యూషన్ క్లబ్ ఆఫ్ ఇండియాలో నిర్వహించే ఆస్రా 5వ నేషనల్ సమ్మిట్-2023కి సంబంధించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హబీబ్ సుల్తాన్ ఆలీ మాట్లా డుతూ వినియోగదారుల హక్కులపై అవగాహన కల్పించడం, వారి హక్కులకు భంగం వాటిల్లినప్పుడు ఉచితంగా న్యాయం అందించడమే తమ ఆర్గనైజేషన్ ప్రధాన ఉద్దేశ్యంగా ఏర్పడిందన్నారు. తమ సంస్థ ఆస్రా 2016లో ప్రారంభమై 12 రాష్ట్రాల్లో 1,000 మంది స్వచ్ఛంద సేవకులు, 3 విదేశీ టీంలుగా పని చేస్తున్నారన్నారు. ఆస్రా ఆర్గనైజేషన్ ప్రతి సంవత్సరం ఆస్రా నేషనల్ సమ్మిట్ నిర్వహిస్తుందన్నారు. ఈ ఏడాది నవంబర్ 24న 5వ నేషనల్ సమ్మిట్-2023 సదస్సును ఢిల్లీలోని కాన్‌స్టిట్యూషన్ క్లబ్ ఆఫ్ ఇండియాలో నిర్వహించనున్నట్టు ఆయన తెలిపారు.ఈ సమ్మిట్ కు ముఖ్య అతిథిగా కేంద్ర వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ సెక్రటరీ రోహిత్ కుమార్ సింగ్, గౌరవ అతిథులుగా టీస్ రేరా ఛైర్మెన్ సత్యనారాయణ, సినీ ప్రముఖులు ఆలీ, హాస్యనటుడు శివా రెడ్డి పాల్గొననున్నారని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆస్రా స్టేట్ ప్రెసిడెంట్ వెంకటేశ్ గుప్తా, స్టేట్ కో-ఆర్డినేటర్ శ్రీనివాస్ నాయక్, హైకోర్టు సీనియర్ న్యాయవాదులు శివకుమార్, సూర్య ప్రకాశ్, శ్రీధన్య తదితరులు పాల్గొన్నారు.

ముషీరాబాద్ అభివృద్ధి గెలుపుకు నాంది

- ఎమ్మెల్యే ముఠా గోపాల్

నవతెలంగాణ - ముషీరాబాద్

ముషీరాబాద్ నియోజకవర్గం అభివృద్ధి గెలుపుకు నాంది అని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం నియోజకవర్గంలోని గాంధీనగర్ డివిజన్ లోని సబర్మతి నగర్, అన్నానగర్, అరుంధతి నగర్ తదితర బస్తీలో బీఆర్ ఎస్ సీనియర్ నాయకులు కార్యకర్తలతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రజలను మోసపూరిత పార్టీల మాటలు నమ్మవద్దని సూచించారు. ఎన్నికల వస్తున్నాయంటే ఆర్భాటాలు పడుతూ మోసపూరిత హామీలు ఇస్తారని వాటిని నమ్మవద్దన్నారు. అబి.వృద్ధిని చూసి సరైన నాయకుడిని ఎన్నుకో వాలని కోరారు. నియోజకవర్గానికి పూర్తిస్థాయిలో అభివృద్ధి చేశారని అదే గెలుపుకు నాంది అవుతుందని తెలిపారు. ప్రజలు తన వైపే ఉన్నారని కాంగ్రెస్ బీజేపీ లకు కనీసం డిపాజిట్ కూడా రాదని అన్నారు. నిత్యం ప్రజలతో ఉండే నాయకుడిని ఎన్నుకుంటే సమస్యలు ఇట్టే పరిష్కారం అవుతాయని తెలిపారు.ఈ పాదయాత్రలో యువనాయకులు ముఠాజైసింహా, డివిజన్ అధ్యక్షులు రాకేష్ కుమార్, ఎన్నికల ఇన్‌చార్జిలు అజయ్ కుమార్‌లు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి
మంగళవారం | నవంబర్ 21, 2023 | www.navatelangana.com

జగదీష్ గౌడ్‌కు మద్దతుగా ప్రచారంలో శిరీష సత్తూర్



నవతెలంగాణ-కూకట్‌పల్లి

శేర్లింగంపల్లి అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా, కాంగ్రెస్ అభ్యర్థి జగదీష్ గౌడ్‌కు ఎల్లమ్మ బండలోని పలు ప్రాంతాలలో ర్యాలీ నిర్వహించారు.. ఈ ర్యాలీకి పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చి తమ యొక్క మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా శివమ్మ కాలనీ, కమలమ్మ కాలనీ, దత్తాత్రేయ కాలనీ, జన్మభూమి కాలనీ, జయశంకర్ కాలనీ పలు ప్రాంతాల నుండి ఎంతోమంది ప్రజలు కాంగ్రెస్ కండువా కప్పుకొని జగదీష్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో శిరీష సత్తూర్, రెహమాన్, మారెళ్ళ శ్రీనివాస్, సంగమేష్, శేషు, రాజా కాంగ్రెస్ పార్టీ శ్రేయోభిలాషులు, కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్‌లో బీజేపీ పార్టీ ఖాళీ



- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బండి రమేష

నవతెలంగాణ-బాలానగర్

కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలోని ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్లో బీజేపీ పార్టీ ఖాళీ అయిందని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండి రమేష్ అన్నారు. ఓల్డ్ బోయినపల్లి డివిజన్ బస్ స్టాప్ ఏరియాలో నల్లోల రాజేందర్ బ్లాక్ ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో బీజేపీ జిల్లా కోర్డినేటర్ గణేష్ గుప్తా, లీత షనే గుప్తా, డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు బీజేపీ పార్టీ మ్యానిఫెస్టో నచ్చక ప్రజలకు ఉపయోగపడేలా లేవని, కాంగ్రెస్ పార్టీ అధినేత సోనీయగాంధీ పేద ప్రజలకు భవిష్యత్ తరహా లో ఉందని మేము పేద ప్రజలకు అనుసంధానముగా ఉండి సేవలు చేసేవాళ్ళము అని అన్నారు. కాబట్టి మా ప్రజలకు నెలకు రూ. 2500లు, ఆర్టీసీ బస్సు ప్రయాణం ఉచితం రూ. 500కే వంట గ్యాస్ సిలిండర్, పై చదువులు చదువు కోవడానికి రూ.5 లక్షల కార్డు, పేదింటి ఆడబిడ్డ పెళ్లికి లక్ష రూపాయలు తులం బంగారం ఇలా శాశ్వత హామీలు గా ఉన్నాయి అని మన పక్క రాష్ట్రము కర్ణాటక లో వారి ఎలక్షన్ సమయంలో ఐదు గ్యారెంటీ పథకాలను కాంగ్రెస్ పార్టీ ఇచ్చినారు అవి ప్రజలకు అందుతున్నాయా లేదా అని ఆ రాష్ట్రనికి వెళ్లి తెలుసుకొని బీజేపీ పార్టీ కి రాజీనామా చేసి స్వచ్ఛందంగా ఎవరి బలవంతం లేకుండా స్థానిక కాంగ్రెస్ పార్టీలో చేరాలని నిర్ణయించుకున్నామన్నారు. కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి బండి రమేష్ ను కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరుతాము అని అన్నారు. అలాగే వెంటనే స్థానిక కాంగ్రెస్ పార్టీ బ్లాక్ ప్రెసిడెంట్ రాజేందర్ ఆధ్వర్యంలో 200 మంది మహిళా బీజేపి కార్యకర్తలకు స్థానిక కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి బండి రమేష్ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. అనంతరం శాలువాతో సన్మానం చేసి మీలాంటి నాయకులు, కార్యకర్తలు పార్టీకి చాలా అవసరమని చెప్పారు. ఈ సందర్భంగా బ్లాక్ ప్రెసిడెంట్ రాజేందర్ సీనియర్ నాయకులు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్..



- కార్పొరేటర్ ప్యాట నర్సింహ

నవతెలంగాణ-మీర్‌పేట్

మీర్ పేట్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లెలగూడకు చెందిన కాంటెస్టడ్ కార్పొరేటర్ ప్యాట నర్సింహ్ కాంగ్రెస్ పార్టీని వీడి యువనేత కార్తీక్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నర్సింహ్ గమాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గ అభివృద్ధి కోసం అలుపెరుగకుండా పనిచేస్తున్న మంత్రి సబితా ఇంద్రారెడ్డికి అండగా నిలబడటానికి బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు ప్రకటించారు. నియోజకవర్గ అభివృద్ధి ప్రధాతను మళ్లీ గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. యువ నాయకులు కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో మహేశ్వరం నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడిన సబితమ్మకు మద్దతుగా పార్టీలో చేరిన వారికి స్వాగతం పలికారు. మహేశ్వరం నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదాలు మంత్రి సబితమ్మకు ఉంటాయని పేర్కొన్నారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి సబితా ఇంద్రారెడ్డని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

కాంగ్రెస్ మించి బీఆర్ఎస్ మ్యానిఫెస్టో ఉంది

- కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి, మాధవరం సుదీప్ రావు



నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావు హ్యాట్రిక్ గెలుపు కోసం తనయుడు సుదీప్ రావు బాలనగర్ లో స్థానిక కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డితో కలిసి జోరుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈనెల 30న ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారం జోరందుకుంది. కూకట్ పల్లి బీఆర్ఎస్ అభ్యర్థిగా మూడోసారి బరిలోకి దిగిన ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావు గెలుపు కోసం బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి తో కలసి ఎమ్మెల్యే తనయుడు మాధవరం సందీప్ రావు డివిజన్ పరధిలో సోమవారం డి.ఎస్.కాలనీ, కౌండిన్య నగర్, అంబికా కాలనీ, మందుల బస్తీ, కుమ్మరి బస్తీ, సిఖుల బస్తీ, దాసరి బస్తీ, రాజు కలని, చేరబందరాజు నగర్ లో ముమ్మరంగా ప్రచారం చేపట్టారు. ప్రచారంలో భాగంగా డివిజన్ నాయకులతో, స్థానిక కార్యకర్తలతో కలిసి ఇంటింటికి తిరుగుతూ స్థానికులను ఆప్యాయంగా పలకరించి బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయవలసిందిగా అభ్యర్థించారు. ప్రచారంలో ఎమ్మెల్యే తనయుడు మాధవరం సందీప్ రావు ప్రత్యేక ఆకర్షణంగా నిలిచారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీ పార్టీల మోసపూరిత వాగ్దానాలను నమ్మవద్దని, అలాగే కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను మించి బీఆర్ఎస్ మ్యానిఫెస్టో ఉందని ప్రజలకు వివరించి అవగాహన కల్పించారు. ప్రచారంలో ప్రజల్లోకి బీఆర్ఎస్ మేనిఫెస్టోను పూర్తిగా తీసుకెళ్లి అవగాహన కల్పించారు.కాంగ్రెస్, బీజేపీలను ఎటాక్ చేస్తూనే, బీఆర్ఎస్‌కు మళ్లీ పట్టం కట్టాలని, కారు గుర్తుకి ఓటువేసి తన తండ్రి మాధవరం కృష్ణారావు ను భారీమెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల సందర్భంగా గత తొమ్మిదిన్నరేండ్లుగా బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. మూడోసారి బీఆర్ఎస్‌ను గెలిపిస్తే ప్రజలకు ఏమి చేయబోతున్నామో కూడా క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మహిళలు, అనుబంధ కమిటీ సభ్యులు, కార్యకర్తలు, బస్తీ, కాలొనీల అసోసియేషన్ సభ్యులతో పాటు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

ఎంబీసీ సంచార కులాలకు రాజకీయ అవకాశాలు కల్పించాలి



నవతెలంగాణ-సిటీబ్యూరో

బీసీల్లో రాజకీయ ప్రాతినిధ్యం లేని అత్యంత వెనుకబడిన కులాలైన ఎంబీసీ డీఎన్‌టీలకు ఆర్థిక, రాజకీయ రంగాల్లో అవకాశాలు లేవని, ఈసారి ఎన్నికల్లో ఎన్నుకోబడే ప్రభుత్వంలో ఎంబీసీ సంచార కులాలకు రాజకీయ అవకాశాలు కల్పించాలని ఎంబీసీ సంఘాల అధ్యక్షుడు బెక్కం వెంకట్ అన్నారు. సోమవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో 'బీసీల్లో అత్యంత వెనుకబడిన కులాలు ఎంబీసీ, డీఎన్‌టీ కులాల అభివద్ధి, ఆర్థిక, సంక్షేమ రాజకీయాల అంశాలపై చర్చా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బెక్కం వెంకట్‌తో పాటు ఎంబీసీ-డీఎన్‌టీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బంగారు నర్సింహ సాగర్, ఎంబీసీ సంఘం జాతీయ నాయకులు పల్లె సత్యం వంశరాజ్, తదితరులు మాట్లాడుతూ బీసీల్లో రాజకీయ ప్రాతినిధ్యం లేని అత్యంత వెనుకబడిన కులాలకు ఆర్థిక, రాజకీయ రంగాల్లో అవకాశాలు దక్కలేదన్నారు. ప్రతీపార్టీ నిర్వహించే ఎన్నికల సభల్లో ఎంబీసీ-డీఎన్‌టీ గురించి ప్రస్తావించాలని డిమాండ్ చేశారు. కులగణన జరిపి జనాభా ధామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలన్నారు. బీసీ ఏబీడీ లలో ఉన్న కులాల్లో వారిని ప్రక్షాళన చేసి ఎంబీసీ-డీఎన్‌టీలుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఎంబీసీ-డీఎన్‌టీ ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలలని, ఎంబీసీ-డీఎన్‌టీలకు మెడికల్, ఇంజినీరింగ్, వివిధ డిగ్రీ, పీజీ సీట్లలో రిజర్వేషన్ ఏర్పాటు చేయాలని, విద్యా, ఉద్యోగ రంగాల్లో ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించాలని, రాబోయే ప్రభుత్వం తమ కులాలను గుర్తించి ప్రతికులానికో కార్పొరేషన్ ఏర్పాటు చేసి పాలక మండళ్లను నియమించి, బడ్జెట్ కేటాయించాలన్నారు. బీసీ, ఎంబీసీ కార్పొరేషన్లకు చైర్మెన్లను నియమించాలని, రాజకీయాల్లో అవకాశం దక్కని కులాలకు ఎమ్మెల్సీ, నామినేటెడ్ పదవులు ఇచ్చి గౌరవించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పూసల సంఘం అధ్యక్షుడు కోల శ్రీనివాస్, వడ్డెర సంఘం తెలంగాణ (గన్ను దెబ్బ) అధ్యక్షుడు ఎత్తరి అంతయ్య, వివిధ సంఘాల నాయకులు సత్తార్ సాహెబ్, మీనగ గోపి, నరసింహ, కె.మురళీకష్ణ, వంటెద్దు నరేందర్ వంశరాజ్, మాదంశెట్టి కృష్ణ సాగర్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి కొనసాగాలి అంటే బీఆర్ఎస్ రావాలి

- మున్సిపల్ మంత్రి కేటీఆర్



నవతెలంగాణ-హాయత్ నగర్

తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి కొనసాగాలి అంటే మళ్లీ బీఆర్ఎస్ సర్కారు రావాల్సిన అవసరం ఉందని మున్సిపల్ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు ఓటర్లకు సూచించారు. సోమవారం మన్సూరబాద్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన రోడ్ షోలో ఆయన మాట్లాడుతూ యల్‌బి నగర్‌లో ఎవరు ఊహించని రీతిలో అభివృద్ధి సుదీర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిందని అన్నారు. అతను పార్టీ మారే సమయంలో 118జీవో తెచ్చాక 142కాలనీ వాసులు,18వేల కుటుంబాలకు లబ్ది చేకూరిందని గుర్తు చేశారు. మెట్రోరైలును పెద్ద అంబర్ పేట వరకు పొడిగిస్తామని, అంతర్గత డ్రయినేజి వ్యవస్థను బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. విద్యార్థుల కోసం టీఎస్‌పీఎస్‌సీని బలోపేతం చేయడానికి సన్నాహాలు జరుగుతున్నాయన్నారు. అవినీతి జరిగితే శాశ్వత ఉద్యోగ తొలగింపు,డిస్మిస్ లాంటి కఠిన నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఆయన వెంట యల్‌బి నగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దేవి రెడ్డి సుదీర్ రెడ్డి, ఎమ్మెల్సీ దాయానంద్ గుప్తా,మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్,నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మేడ్చల్-ఉప్పల్
మంగళవారం | నవంబర్ 21, 2023 | www.navatelangana.com

గెలిచిన వెంటనే మర్రిపల్లి వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తా

- ఎన్నికల ప్రచారంలో మల్‌రెడ్డి రంగారెడ్డి

నవతెలంగాణ-అబ్దుల్లాపూర్‌మెట్

ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే మర్రిపల్లి వంతెన నిర్మాణాన్ని శంకుస్థాపన చేస్తానని ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి హామీ ఇచ్చారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీ శాంతినగర్, కల్వంచ పసుమాముల, భూదాన్ కాలనీ, ఆర్‌జీకే, రావి నారాయణరెడ్డి కాలనీ, తట్టిఅన్నారం, జీవీఆర్ కాలనీ, ఇందు అరణ్య, మత్తుగూడ, ఆర్యే నగర్, మర్రిపల్లి తదితర ప్రాంతాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి తప్పా.. కొత్తగా అభివృద్ధి చేసిన పనులు ఏమీ లేవని విమర్శించారు. నాడు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు ఉన్నాయని తెలిపారు. అనేక కాలనీలో డ్రయినేజీ, సీసీ రోడ్లు సమస్యలు ఉన్నాయని తెలిపారు. అధికారంలోకి రాగానే ఆర్ గ్యారెంటీ పథకాలను అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద అంబర్ పేట మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ చామ సంపూర్ణ విజయ శేఖర్ రెడ్డి,సహకార సంఘం ఛైర్మన్ కృష్ణా రెడ్డి, ఆదిభట్ల మున్సిపల్ చైర్ పర్సన్ ఆర్తిక, కౌన్సిలర్స్ సామఅనుష రోహిత్‌రెడ్డి, మల్‌రెడ్డి దీపిక,దేవుడి గీత వేణుగోపాల్ రెడ్డి తదితరులున్నారు.

అపార్ట్‌మెంట్‌లో నగదు దాచిన బీఆర్ఎస్ నేతలు

- తనిఖీలు చేయాలని కాంగ్రెస్ నేతల డిమాండ్
- ఎంక్వైరికి వచ్చిన ఎన్నికల అధికారులు
- తాగిన మైకంలో మేయర్ వెంకట్‌రెడ్డి వీరంగం
- పీర్జాదీగూడ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలిపై దాడి
- మేడిపల్లి పీఎస్‌లో ఫిర్యాదు చేసిన శ్రీలత బద్రూ నాయక్



నవతెలంగాణ-బోడుప్పల్

పీర్జాదీగూడ నగర పాలక సంస్థ పరిధిలోని ఏవీ ఇన్ఫోప్రైడ్ అపార్ట్‌మెంట్‌లోని ఒక ప్లాట్‌లో బీఆర్ఎస్‌కు చెందిన నగదు ఉందని మరో పార్టీకి చెందిన నేతలు ఫిర్యాదు చేయడంతో అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఆదివారం మేడిపల్లిలోని ఏవీ ఇన్ఫోప్రైడ్‌లోని ఒక అపార్ట్‌మెంట్‌లో బీఆర్ఎస్ పార్టీకి చెందిన భారీ ఎత్తున నగదు డంప్ చేశారని వచ్చిన ఫిర్యాదు మేరకు ఎన్నికల అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఇదే సంఘటనపై అధికారులకు ఫిర్యాదు చేయడానికి మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డితో పాటు కాంగ్రెస్ నేతలు సంఘటన స్థలానికి చేరుకుని ఎన్నికలు సజావుగా జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో చీఫ్ ఎన్నికల కమిషనర్‌కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఇదే సమయంలో పీర్జాదీగూడ మేయర్ జక్క వెంకట్‌రెడ్డి ఏవీ ఇన్ఫోప్రైడ్‌కు తన అనుచరులతో చేరుకుని కాంగ్రెస్ పార్టీ నేతలపై దుర్భాషలాడుతూ దాడికి దిగారు. తాగిన మైకంలో ఉన్న మేయర్ జక్క వెంకట్ రెడ్డి, అతని అనుచరులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై పిడిగుద్దులతో దాడి చేశారు. మేయర్ వెంకట్‌రెడ్డి తాగిన మైకంలో పీర్జాదీగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు బద్రూ శ్రీలత నాయక్‌పై దాడి చేశారు. ఈ ఘటనను నిలువరించాల్సిన పోలీసులు అధికార పార్టీ పక్షాన నిలిచారు. ఈ సందర్భంగా శ్రీలత బద్రూ నాయక్ మాట్లాడుతూ.. మేయర్ వెంకట్‌రెడ్డి తాగిన మైకంలో ఒక మహిళ అని చూడకుండా విచక్షణ రహితంగా దాడి చేశాడని వాపోయారు. తాగిన మైకంలో వీరంగం సృష్టించిన మేయర్ వెంకట్‌రెడ్డి, అతని అనుచరులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

మైనార్టీల ఆత్మీయ సమ్మేళనంలో బీఆర్ఎస్ నేతలు

నవతెలంగాణ-కాప్రా

ఉప్పల్ నియోజకవర్గం మైనార్టీల ఆధ్వర్యంలో ఐడీఏ నాచారంలోని స్ప్రాట్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర హోం శాఖ మంత్రి మహమూద్ అలీ, ఉప్పల్ ఎన్నికల ఇన్‌చార్జి రావుల శ్రీధర్‌రెడ్డి, మైనారిటీ కార్పొరేషన్ ఛైర్మన్ మసిఉల్లాఖాన్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, ఉప్పల్ మైనారిటీ అధ్యక్షులు బద్రుద్దీన్ హజరయ్యారు. ఈ సందర్భంగా హోం మంత్రి మహమ్మద్ అలీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం మైనారిటీలకు పెద్దపీట వేసిందన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణలో ముస్లింలను గౌరవించి అత్యధిక సంక్షేమ పథకాలు ప్రకటించిందన్నారు. 9ఏండ్ల బీఆర్ఎస్ పాలనలో ముస్లింలు చాలా సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు. షాదీ ముబారక్, బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేసిందని తెలిపారు. ఈ ఎన్నికల మ్యానిఫెస్టోలో రూ.400 గ్యాస్ సిలిండర్, సౌభాగ్య లక్ష్మీ స్కీం ద్వారా మహిళలకు ప్రతినెల రూ.3 భృతిని ప్రకటించిదని వివరించారు. ఉప్పల్ నియోజకవర్గంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ కేసీఆర్ ఆశీర్వాదంతో ఎమ్మెల్యే అభ్యర్థిగా ఉన్న లక్ష్మారెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. మైనార్టీల మద్దతు లక్ష్మారెడ్డికి ఉంటుందన్నారు. ఉప్పల్ అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలంటే కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఎన్నికల ఇంచార్జ్ శ్రీధర్ రెడ్డి, లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నాచారం హెచ్ఎంటీ నగర్ గ్రేవ్ యార్డ్, మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్, ఉప్పల్ మసీదుకు ప్రహరీగోడ సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు పన్నాల దేవేందర్ రెడ్డి, జెర్రిపోతుల ప్రభుదాస్, శాంతి సాయిజెన్ శేఖర్, అరటికాయల భాస్కర్, మల్లికార్జున్ గౌడ్, అశు భాయ్, లియాఖత్ అలీ, రఫిక్, ఉస్మాన్, అక్బర్, ఫెరోజ్, అబ్దుల్ రషీద్, షకీల్, రఫీక్, నసీర్, ఇమ్రోజ్, అమీర్ పాల్గొన్నారు.

పని ప్రదేశాలలో "వివక్షలు-కార్మికులు" అనే అంశంపై చర్చ కార్యక్రమం

నవతెలంగాణ-కాప్రా

పూలే, అంబేద్కర్ స్ఫూర్తి బృందం ఆధ్వర్యంలో సామాజిక ఉద్యమ నాయకులు ప్రసాద్ బాబు అధ్యక్షతన "పని ప్రదేశాలలో వివక్షలు-కార్మికులు" అనే అంశంపై చర్చ కార్యక్రమాన్ని జూపల్లి ఆర్కేడ్ ఈసీఐఎల్ చౌరస్తా ఆవరణలో సోమవారం నిర్వహించారు. ముందుగా సామాజిక ఉద్యమ నేతలు మహాత్మ జ్యోతిరావు పూలే, బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలను వేసి నివాళులర్పించారు. అనంతరం అధ్యక్షులు ప్రసాద్ బాబు మాట్లాడుతూ.. సామాజిక రుగ్మతలలో భాగంగా కుల వివక్ష ఎంతో దారుణంగా ప్రజలను అణిచివేస్తోందన్నారు. దానికి వ్యతిరేకంగా గౌతమ బుద్ధుడు, సాహు మహారాజ్, జ్యోతిరావు పూలే, నారాయణ గురు, పెరియార్ ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. దాని ఫలితంగానే కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడటంతో పీడిత ప్రజల సమస్యలు సమాజం ముందుకు వచ్చాయని అన్నారు. చైతన్యం రావటానికి చదువు ఆవశ్యకత ఎంతో ఉందని వివరించారు. దానిని దూరం చేయటం కొరకు మనువాదులు చాతుర్వర్ణ సిద్ధాంతం పేరిట శూద్రులను పూర్తిగా చదువుకు, ఆస్తికి దూరం చేశారని అన్నారు. స్వాతంత్ర్య పోరాటం నుంచి బాబాసాహెబ్ అంబేద్కర్ ఎంతో ఉన్నత చదువులు చదివి అణగారిన ప్రజలకు మేలు చేసే అందుకోసం అనేక ఉద్యమాలు నడిపారని చెప్పారు. స్వాతంత్ర్యం వచ్చాక భారత రాజ్యాంగాన్ని రూపొందించే ప్రక్రియలో ప్రధాన పాత్ర పోషించి మానవులందరూ ఒకటే అందరికీ సమాన హక్కులు సాధించాలంటే ఇప్పటివరకు వెనకబడినటువంటి ప్రజలను సమాన స్థాయికి తీసుకురావాలంటే రిజర్వేషన్లు అవసరాన్ని నొక్కి చెప్పారని గుర్తు చేశారు. తద్వారా అనేకమంది బడుగు బలహీన వర్గాలు ఉద్యోగ అవకాశాలు కలిగి ముందుకు వస్తున్నారని తెలిపారు. కార్మికులుగా, ఉద్యోగులుగా పనిచేస్తున్నప్పటికీ పని ప్రదేశాలల్లో కూడా వివక్షతకు గురవుతున్నారని పేర్కొన్నారు. దానికి వ్యతిరేకంగా కూడా సమిష్టిగా పోరాడాలని చెప్పారు. కోమటి రవి మాట్లాడుతూ.. ఒకే ప్రదేశంలో ఒకే పనిని చేస్తున్న కార్మికుల మధ్య కూడా కుల వివక్ష వలన చాలామంది కార్మికులు ఎంతో నష్టపోతున్నారని చెప్పారు. ఎంతో పోరాడి సాధించి పెట్టిన రాజ్యాంగాన్ని నేటి పాలకులు తిరిగి మనువాదాన్ని రాజ్యాంగంగా తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారని చెప్పారు. దాన్ని తిప్పికొట్టాలని సూచించారు. స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గొడుగు యాదగిరిరావు మాట్లాడుతూ సామాజిక వివక్షకు గురవుతున్న కార్మికులలో ఎంతో గురుతర బాధ్యత ఉందని, ఎంతో పోరాడి స్ఫూర్తిదాతలైన పూలే, అంబేద్కర్ సాధించిపెట్టిన విద్యా ఉద్యోగం నిలుపుకుంటూనే ఇంకా అణగారిన ప్రజల కోసం సహాయం చేయాలని చెప్పారు. గోవిందరావు మాట్లాడుతూ.. ప్రసాద్ బాబు ఈ విషయంలో చాలా కృషి చేశారని అనేకమంది రిక్రూట్ అవటానికి దోహదపడ్డారని చెప్పారు. వివిధ పని ప్రదేశాల్లో పనిచేస్తున్న సభ్యులు తమ తమ అనుభవాలను పంచుకున్నారు. ఇటువంటి కార్యక్రమం ప్రతినెల ఒకటి జరగాలని భావించటం జరిగింది. చర్చ కార్యక్రమంలో లక్ష్మయ్య, రతన్ నాయక్, రాంబాబు, జి నాగరాజు, ఎస్ నాగరాజు, శివకృష్ణ, సాల్మన్, ధనరాజ్,సదానందం, రామ్మోహన్ రావ్,నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు

ఈవీఎంల ఫస్ట్ లెవెల్ చెకింగ్ పూర్తి చేయాలి



నవతెలంగాణ- సిటీ బ్యూరో

హైదరాబాద్ జిల్లాలోని 15 అసెంబ్లీ నియోజకవర్గాలకు అదనంగా కేటాయించిన ఈవీఎంల ఫస్ట్ లెవెల్ చెకింగ్ పూర్తిచేయాలని అధికారులను జిల్లా ఎన్నికల అధికారి జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ ఆదేశించారు. సోమవారం చాదర్ ఘాట్‌లోని విక్టోరియా క్రీడా స్థలంలోని గోడౌన్‌లో ఉంచిన ఈవీఎంలను జిల్లా ఉప ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి తనిఖీ చేశారు. ఈవీఎం లను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ర్యాండమైజేషన్ చేసి వాటిని నియోజకవర్గాలకు పంపిణీ చేయాలని సూచించారు. ఈసీఐఎల్ సాంకేతిక బృందం త్వరగా లోడ్ టెస్ట్ పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

సమాజ సేవలో ముందుండాలి

నవతెలంగాణ-సంతోష్ నగర్

యువత సమాజసేవలో ముందుండాలని ఇంటర్నేషనల్ హ్యూమన్స్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ ఆర్గనైజేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ బాషరత్ అల్లాహ్ అన్నారు. నేషనల్ ప్రెసిడెంట్ నీరజ్‌సింగ్‌కు మెమెంటో సర్టిఫికెట్ అందజేసి శాలువాతో సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..యువత అని రంగాల్లో రాణిస్తూ సమాజ సేవలో ముందుండాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ ఫలాలు అందిస్తూ దేశ ప్రగతిని అని రంగాల్లో ముందుండాలని ఆర్థిక రాజకీయ సామాజికంగా వెనుకబడిన వర్గాలకు అండగా ఉండాలని పేర్కొన్నారు. యువత దశ నుంచే రాబోయే తరాలకు గుర్తింపు ఉండాలంటే నిరుపేదలకు సహాయం సహకారాలు అందిస్తూ అన్నివేళలలో అండగా ఉండాలని కోరారు. దేశ ప్రగతి అభివృద్ధి చెందుతున్న పెద్దపెద్ద దేశాలకే కాకుండా వెనుకబడిన దేశాల ఆర్థికంగా ఉన్న కుటుంబాలలో అభివృద్ధి చెందినప్పుడే మన సొసైటికి ఆనందకరమని అభినందించారు. ప్రత్యేక దశలో అంతర్గత బలహీన వర్గాల అభివృద్ధి లక్ష్యంగా ఈ సొసైటీ జాతీయ అంతర్జాతీయ దేశంలోని మొదటి స్థానం ఉండాలని సభాముఖంగా పేర్కొన్నారు. స్థానిక సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన ప్రజలకు కోరారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ అస్సన్ అహ్మద్, స్థానిక నాయకులు పెద్దలు యువకులు కార్యకర్తలు సిబ్బందులు స్నేహితులు బంధువులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

చర్లపల్లి చెరువు వద్ద ఘనంగా ఛాత్ పూజ

- హాజరైన కార్పొరేటర్ శ్రీదేవి యాదవ్,
- ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి చెరువు వద్ద బీహార్, జార?ండ్ మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, ఛత్తీస్గఢ్, చండీగఢ్, గుజరాత్,రాంచీ, ఢిల్లీ, ముంబై తదితర ప్రాంతాల్లో ప్రముఖంగా జరుపుకునే ఛాత్ పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ ,ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి .ఈ సందర్భంగా మాట్లాడుతూ...కార్తీకమాసంలో ఛాత్ పూజ జరుపుకుంటున్న సోదర,సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు.ప్రాచీన పండుగల్లో ఒకటైనా ఛాత్ పూజ ను భూమ్మీద తమకు మనుగడ కల్పిస్తున్న సూర్యభగవానుడికి కృతజ్ఞతలు చెప్పుకుంటూ, ఆయురారోగ్యఆనందాలను ప్రసాదించమని ప్రార్థించే ఎంతో గొప్ప పండుగ అని అన్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు అజయ్ కుమార్ సింగ్, రాం విజయ్ యాదవ్,అంజి షా,ఇంద్రజిత్ సింగ్,కృష్ణ సింగ్,జితేందర్ కుమార్,విజయ్ కుమార్,ఉదయ్ కుమార్,డివిజన్ నాయకులు పాల్గొన్నారు..

22 నుంచి 24 వరకు పౌల్ట్రీ ఇండియా 15వ ప్రదర్శన



నవతెలంగాణ-బంజారా హిల్స్

ప్రపంచంలో 2వ అతిపెద్ద గుడ్డు ఉత్పత్తిదారుగా, ఈ రోజు భారతదేశం, చైనా, యూఎస్ఏ తర్వాత మూడవ అతిపెద్ద చికెన్ ఉత్పత్తిదారుగా ఉంది. దేశంలో పోషకాహార లోపం, ప్రొటీన్ లోపాన్ని రూపుమాపడంలో భారతదేశపు ఛాంపియన్‌గా పౌల్ట్రీ పరిశ్రమ ప్రధాన పాత్ర పోషించిందని ఇండియన్ పౌల్ట్రీ ఎక్విప్మెంట్ మ్యానుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ (ఐపీఈఎంఏ) అధ్యక్షుడు ఉదయ్ సింగ్ బయాస్ అన్నారు. హైదరాబాద్‌లో గత పదిహేను సంవత్సరాలుగా పౌల్ట్రీ ఇండియా ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బంజారాహిల్స్ లోని మెర్క్యూర్ హోటల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయనతో పాటు ఎగ్జిక్యూటివ్ అడ్వైజరీ కమిటీలోని పలువురు సభ్యులు, దేశవ్యాప్తంగా ఉన్న పరిశ్రమ ప్రముఖులతో పాల్గొని ప్రసంగించారు. 22 నుంచి 24 వరకు జరిగే ఈ ప్రదర్శన నగరంలోని హైటెక్స్ ఏర్పాటు చేశామని సుమారు దేశంలో ఎక్కడా జరిగినటు వంటి గొప్ప స్థాయిలో ఈ ప్రదర్శన జరుగుతుందని తెలుగు రాష్ట్రాలతో పాటు దేశ విదేశీయులు హాజరవుతున్న ఈ ప్రదర్శనకు ప్రతి ఒక్కరు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
19
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
మంగళవారం | నవంబర్ 21, 2023 | www.navatelangana.com

ప్రజా ఉద్యమకారులను ఎప్పుడు విస్మరించలేదు

▶ ఎమ్మెల్యే అభ్యర్థి దానం నాగేందర్



నవతెలంగాణ - బంజారా హిల్స్

ప్రజలను తెలంగాణ ఉద్యమకారులను తాము ఎప్పుడు మరిచిపోలేమని వారు మాకు రెండు కండ్ల వారని అభివృద్ధిని నిరంతరం కొనసాగిస్తూ దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా అభివృద్ధి పథంలో తీసుకువెళ్తున్న పాలన బీఆర్ఎస్సేదేని ఖైరతాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి దానం నాగేందర్ అన్నారు. ఖైరతాబాద్ నియోజకవర్గంలో సోమవారం జూబ్లీహిల్స్ డివిజన్‌లో జరిగిన ప్రచారంలో ముందుగా పారిశ్యుద్ధ కార్మికులతో ముచ్చటించారు. అనంతరం ఆయన ఉద్యమకారులతో కలిసి డివిజన్‌లో ఇంటింటా పాదయాత్రలో పాల్గొని కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో మళ్లీ కోట్లాట పెట్టడానికే ఢిల్లీ పాలకులు వస్తున్నారని ఎన్నికల్లో వచ్చి కల్లబొల్లి మాటలు చెప్పే వారి మాటలు నమ్మొద్దని స్వరాష్ట్ర అభివృద్ధి సంక్షేమం కేవలం బీఆర్ఎస్ తోనే సాధ్యమ న్నారు. రామ్మూర్తి ఆధ్వర్యంలో ఇంటింటి పాద యాత్రలో స్థానిక కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్ డివిజన్ అధ్యక్షుడు దానం నాగేందర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి మన్నే గోవర్ధన్ రెడ్డి మాజీ కార్పొరేట ర్‌లు, రామచందర్, శ్రీనివాస్ ,పాశం వెంకటేష్,షేక్ అహ్మద్ ,గుండు నంసింహ ముదిరాజ్, రావుల విజయ్ ,సారంగపాణి ,సిహెచ్ జానీ నాయక్ ఉమా ,విజయ లక్ష్మి ,సుజాత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు మాల సంఘాల జేఏసీ పూర్తి మద్దతు

తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ నాయకులు



నవతెలంగాణ - ముషీరాబాద్

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థులకు మాల సంఘాల జేఏసీ పూర్తి మద్దతు ఉంటుందని తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ నాయకులు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ గ్రేటర్ హైదరాబాద్ ఆధ్వర్యంలో ముషీరాబాద్‌లోని కార్యాలయంలో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో గ్రేటర్ హైదరాబాద్ మాల జేఏసీ చైర్మన్ ఉత్తమ్ సుమన్ మాట్లాడుతూ హైదరాబాద్ జిల్లా మాల జేఏసీ సంఘం తరపున మా పూర్తి మద్దతు బీఆర్ఎస్ ప్రభుత్వానికే అన్నారు. రానున్న ఎన్నికలలో బీఆర్ఎస్‌దే అధికారమన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత భాగ్య రెడ్డి వర్మ విగ్రహం, నగరంలో మాల భవనం నిర్మాణం, లోయర్ టాంక్ బండ్‌లో అంబేద్కర్ భవన్ పున నిర్మాణం, దళిత బంధులో మాలలకు సమాన వాట ఇవ్వాలని ఎమ్మెల్యే ముఠా గోపాల్, దానం నాగేందర్, మగటి గోపినాథ్‌లకు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చెరుకు రాంచందర్, రావుల అంజయ్య, ఉత్తమ్ జగణధం, హైదరాబాద్ జిల్లా చైర్మన్ ఉత్తమ్ సుమన్, బోయమన సత్యనారాయణ, ముప్పిడి బల్వంత్, పర్శపు శ్రీధర్, పాలడుగు శ్రీనివాస్, బాపన్ పల్లీ చేనేశ్వర్, బుర్క పరుశురాం,గాజుల అచ్చుతయ్య, కిరణ్ కుమార్, కే.వి.ఎస్.రాజు, అంవింద్, క్రాంతి, కనకయ్య, ఉమకంత్,దాసరి విశాల్ ,జై కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తిరువణ్ణామలై శ్రీ అరుణాచలేశ్వర స్వామి కల్యాణం



నవతెలంగాణ-ముషీరాబాద్

భక్తి టీవీ కోటీ దీపోత్సవ మహా కార్యక్రమం 7వ రోజు అశేష జనవాహిని మధ్య మొదలైంది. విశేషంగా 7వ రోజు అగ్నిలింగ క్షేత్రం తిరువణ్ణామలై శ్రీ అరుణా చలేశ్వర స్వామి కల్యాణం ఘనంగా నిర్వహించారు. వేద పండితులు అనంతరం నంది వాహనంపై స్వామి అమ్మవార్లను ఊరేగించారు. దీపోత్సవంలో శ్రీ పురుషోత్తమ భారతి మహా స్వామీజీ శివగంగ మఠాధిపతి అనుగ్రహ భాషణం నిర్వహించారు. బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వర రావు వేదిక పై తన ప్రవచనంతో భక్తుల్లో భక్తి భావాన్ని వెల్లువెత్తించారు. వేద పండితులు భక్తుల చేత స్వయంగా నర్మదా బాణ లింగానికి కోటీ భస్మార్చన చేయించారు. ఈ కోటీ దీపోత్సవం మహా కార్యక్రమానికి ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్తీకమాస పుణ్య తిధుల్లో భక్తి టీవీ వారు నిర్వహిస్తున్న కోటీ దీపోత్సవ కార్యక్రమం ఆధ్యాత్మిక పరిమళాలు వెల్లవిరుస్తుందన్నారు. దేవదేవుడు మహాదేవుడి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు.

బీజేపీకి సీనియర్ నాయకులు రాజీనామా



నవతెలంగాణ - ముషీరాబాద్

ముషీరాబాద్ నియోజకవర్గం బీజేపీ మహంకాళి జిల్లా ఉపాధ్యక్షులు అరుణ జయేందర్, ముషీరాబాద్ మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్,ముదిరాజ్ సిటీ ఎగ్జిక్యూటివ్ సభ్యుడు బీజేపీ యూత్ నాయకులు శ్రీనాథ్, శివ కుమారులు బీజేపీ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఈ మేరకు విలేకరుల సమావేశం ద్వారా తెలిపారు.

జి.నారాయణమ్మ ఉమెన్స్ కాలేజీలో రక్తదానం



నవతెలంగాణ - జూబ్లీహిల్స్

జి. నారాయణమ్మ మహిళ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్, జేవైసీ, మెడికల్ సెల్, రౌండ్ టేబుల్ వారి సౌజన్యంతో, రక్తదాన శిబిరం నిర్వహించారు. 126 మంది బోధన, బోధనేతర సిబ్బంది విద్యార్థినులు, ఈ శిబిరంలో రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ జీ. రాఘవ రెడ్డి, ప్రిన్సిపాల్ కె.రమేష్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఎన్‌వీఎస్ఎల్ నరసింహం, మెడికల్ సెల్ కోఆర్డినేటర్ టి వి రామ్మోహన్ రెడ్డి, జేవైసీ కోఆర్డినేటర్ కే.భారత లక్ష్మి దేవి, తదితరులు పాల్గొన్నారు.

స్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ బాలల దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ - ముషీరాబాద్

రోడ్ల పక్కన జీవనం సాగిస్తున్న వలసకార్మికుల కుటుంబాల చిన్నారులు, అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులతో కలసి ప్రపంచ బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్కై ఫౌండేషన్ సభ్యులు చిన్నారులు ఇష్టపడే వివిధ రకాల ఆహార పదార్థాలను బొమ్మలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ డాక్టర్. వై. సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఓ.పావని పాల్గొన్నారు.

సీనియర్ జర్నలిస్ట్ నరసింగరావుకు ఘన నివాళి

మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



నవ తెలంగాణ - ముషీరాబాద్

ఆర్థిక ఆరోగ్య సమస్యలతో సతమతమవుతు ఆత్మహత్యకు పాల్పడిన ఈనాడు సీనియర్ రిపోర్టర్ నర్సింగరావు మృతి పత్రికా రంగానికి తీరని లోటని పార్థివ దేహానికి నివాళులర్పించిన మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, అనిల్ కుమార్ యాదవ్ జై సింహ తదితరులు నాయకులు

6 నెలలుగా వేతనాలు రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం

▶ తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ పార్ట్ టైం టీచర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ డాక్టర్ సోమేశ్వర్



నవ తెలంగాణ-ఓయూ

తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ పార్ట్ టైం- టీచర్స్ అసోసియేషన్ సోమవారం మధ్యాహ్నం ఓయూ ఆర్ట్స్ కళాశాల న్యూస్ సెమినార్ హాల్‌లో విలేకరుల సమావేశంలో నిర్వహించారు. కార్యక్రమంలో తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ పార్ట్ టైం టీచర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ డాక్టర్ సోమేశ్వర్ బోనకుర్తి మాట్లాడుతూ రాష్ట్రంలోని వివిధ విశ్వవిద్యాలయాల్లో 2014 ముందు పార్ట్ టైం టీచర్స్ వర్కులోడు రాగానే అసిస్టెంట్ ప్రొఫెసర్ కాంట్రాక్టుగా అప్గ్రేడ్ అయ్యేవారు. 2014 జూన్ 2 తర్వాత ప్రభుత్వం ఇచ్చినటువంటి ఒక లెటర్ ఆధారంగా మమ్మల్ని అసిస్టెంట్ ప్రొఫెసర్ కాంట్రాక్ట్‌గా అప్డేట్ చేయకుండా గత పది సంవత్సరాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఈ అంశాన్ని అనేకమార్లు ప్రభుత్వం దృష్టికి, యూనివర్సిటీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయింది. దీంతో తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ పార్ట్ టైం టీచర్స్ అసోసియేషన్ ఉస్మానియా యూనివర్సిటీ పార్ట్ టైం టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 2017లో 35 రోజులు 2018లో 70 రోజులు నిరవధిక సమ్మెను నిర్వహించామని, కాకతీయ యూనివర్సిటీ పార్ట్ టైం టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 100 రోజులు రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు. ఇవేకాక అనేకమార్లు వినతి పత్రాలు ఇవ్వడం ధర్నాలు, ర్యాలీలు మౌన దీక్షలు భిక్షయాటన లాంటి అనేక వినూత్న పద్ధతులలో నిరసనలు వ్యక్తం చేసాం, గొడుగు దీక్ష ,గొడుగు ర్యాలీ, తెలంగాణ ఉన్నత విద్యా మండలి ముందు కేసీఆర్ మాస్కులతో ధర్నా, ఇలాంటి అనేక కార్యక్రమాలు నిరసనలు నిర్వహించినప్పటికీ ఇప్పటివరకు కూడా ప్రభుత్వము పట్టించుకోలేదన్నారు. ఈ పరిస్థితులలో ఎన్నికల నోటిఫికేషన్ రాగానే కాంగ్రెస్ పార్టీ, మేనిఫెస్టో కమిటీ చైర్మన్ దుదిల్ల శ్రీధర్ బాబుకి లేఖ రాసి గాంధీభవన్‌లో అనిల్ యాదవ్ కి రిప్రజెంటేషన్ ఇచ్చామని దీంతో వెంటనే తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో యూనివర్సిటీలలో పని చేస్తున్నటువంటి పార్ట్ టైం టీచర్లకు నెలకు రూ.50,000 చొప్పున 12 నెలలు గౌరవ వేతనం ఇస్తామని ప్రకటించారు. పార్ట్ టైం టీచర్ల బాధను గుర్తించి తెలంగాణ ప్రభుత్వం మొట్టమొదటిసారి తమ మేనిఫెస్టోలో పార్ట్ టైం టీచర్ల అంశాన్ని ప్రస్తావించినందుకు గాను, భారత జాతీయ కాంగ్రెస్ పార్టీకి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆల్ యూనివర్సిటీ పార్ట్ టైం టీచర్స్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ఆరుట్ల జానకి రెడ్డి, ఉస్మానియా యూనివర్సిటీ పార్ట్ టైం టీచర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి,డాక్టర్ యుగేందర్,డాక్టర్ కరుణాకర్,డాక్టర్ ఆదిత్య ,డాక్టర్ మౌలాలి ,డాక్టర్ నరేందర్, డాక్టర్ కుమారస్వామి, డాక్టర్ నాగేందర్,డాక్టర్ ప్రకాష్,డాక్టర్ వరలక్ష్మి,డాక్టర్ మోహన్ రావు,డాక్టర్ స్నేహలత, డాక్టర్ కవిత ,డాక్టర్ మాధవి, డాక్టర్ సైదులు, పాల్గొన్నారు.

విస్తరిస్తున్న గాజా దాడులు

తాజాగా ఇండోనేషియా ఆస్పత్రిపై దాడి

- 12 మంది మృతి, నేలపై చెల్లాచెదురుగా మృతదేహాలు
- మరో స్కూలుపైనా దాడి
- అరబ్, ముస్లింలీగ్ మంత్రుల టూర్ జిన్‌పింగ్, మాక్రాన్ ఫోన్‌కాల్
- హూతీ రెబెల్స్ అదుపులో ఇజ్రాయిల్ నౌక : చెరలో 25 మంది



గాజా : గాజాలో ఇజ్రాయిల్ దాడులు మరింత విస్తృతమవుతున్నాయి. తాజాగా ఇజ్రాయిల్ బలగాల భీకర దాడులకు మరో ఆస్పత్రి బలైంది. గాజాలోని ఇండోనేషియా ఆస్పత్రిపై దాడి జరిగింది. ఆదివారం అర్ధరాత్రి దాటిన తర్వాత జరిగిన ఈ దాడుల్లో 12మంది మరణించారని గాజా ఆరోగ్య శాఖ వర్గాలు తెలిపాయి. ఆస్పత్రి లోపల ఆశ్రయం పొందినవారు ఆస్పత్రి వదిలి వెళ్లిపోవడానికి ప్రయత్నించగా వారిపై బలగాలు కాల్పులు జరిపాయని, మృతదేహాలన్నీ ఎక్కడికక్కడ నేలపై చెల్లాచెదురుగా పడి వున్నాయని, మృతదేహాలను ఖననం చేసే పరిస్థితి కూడా లేదని ఆ వర్గాలు తెలిపాయి. ఆస్పత్రి చుట్టూ ఇజ్రాయిల్ ట్యాంక్‌లు చుట్టుముట్టాయి. ఆస్పత్రిలో దృశ్యాలు బీభత్సంగా వున్నాయి. కాగా ఐసియుల్లోని నవజాత శిశువులను వైద్యం కోసం ఈజిప్ట్‌కు తరలించారు. ఇప్పటివరకు అల్‌షిఫా ఆస్పత్రి నుండి నెలలు నిండకుండా పుట్టిన 31మంది శిశువులను తరలించినట్లు డబ్ల్యుహెచ్‌ఓ తెలిపింది.

మరోవైపు అల్ కువైట్ యుఎస్ స్కూలును కూడా తగలబెట్టేశారు. గాజా ప్రజలు కూడా అక్కడ ఆశ్రయం పొందుతున్నారు. అయితే అక్కడ మృతుల సంఖ్య ఎంతనేది ఇంకా తెలియరాలేదు. ఈ దాడిని ఇండోనేషియా విదేశాంగ మంత్రి రెటినో మార్సుది ఖండించారు. అంతర్జాతీయ మానవతా చట్టాలను ఇది తీవ్రంగా ఉల్లంఘించడమేనన్నారు. అన్ని దేశాలు ముఖ్యంగా ఇజ్రాయిల్‌తో సన్నిహిత సంబంధాలు కలిగిన దేశాలన్నీ తన పలుకుబడిని, సామర్ధ్యాలను ఉపయోగించి ఈ దారుణాలను ఆపేలా చూడాలని రెటినో కోరారు. మరోవైపు అదనపు ప్రాంతాలకు తమ ఆపరేషన్‌ను విస్తరిస్తున్నామని ఇజ్రాయిల్ సైన్యం హెచ్చరించింది. జాబాలియా శరణార్ధ శిబిరానికి చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు అక్కడ నుండి ఖాళీ చేయాలని ఆదేశించింది. ఇదిలావుండగా, ఎర్ర సముద్రంలో ఇజ్రాయిల్‌కు చెందిన సరుకుల రవాణా నౌకను యెమెన్‌లోని హూతీ రెబెల్స్ స్వాధీనం చేసుకున్నారు. అందులోని 25మంది సిబ్బందిని అదుపులోకి తీసుకున్నారని అధికారులు తెలిపారు. దీంతో ఘర్షణలు ఇతర ప్రాంతాలకూ వ్యాపిస్తాయనే ఆందోళన ముదురుతోంది.

అరబ్, ముస్లిం మంత్రుల టూర్

గాజాలో తక్షణమే కాల్పుల విరమణ పాటించాలని అరబ్, ముస్లిం మంత్రులు సోమవారం పిలుపిచ్చారు. గాజాలో ఘర్షణలను నివారించేందుకు జరుపుతున్న పర్యటనలో భాగంగా సోమవారం వారు బీజింగ్‌లో పర్యటించారు. గాజాలో మానవతా సంక్షోభం తలెత్తకుండా ప్రపంచ దేశాలు అత్యవసరంగా చర్యలు తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైందని చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యి పేర్కొన్నారు. గాజాలో యుద్ధాన్ని సాధ్యమైనంత త్వరగా ముగించేందుకు గల అవకాశాలపై మంగళవారం మాస్కోలో అరబ్ లీగ్, ఆర్గనైజేషన్ ఆఫ్ ఇస్లామిక్ కోఆపరేషన్ (ఓఐసి) విదేశాంగ మంత్రులు సమావేశం కానున్నారు.

చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఎమ్మాన్యుయెల్ మాక్రాన్ సోమవారం గాజాలో పరిస్థితులపై ఫోన్‌లో చర్చించారు. మరింత తీవ్రమైన మానవతా సంక్షోభం పెచ్చరిల్లకుండా నివారించడానికి చర్యలు తీసుకోవడానికి ఇరువురు నేతలు అంగీకరించారు. అల్‌షిఫా ఆస్పత్రిలోనే హమస్ బందీలను దాచిందని ఆరోపిస్తూ ఇజ్రాయల్ రక్షణ బలగాలు సోమవారం ఒక వీడియోను విడుదల చేశాయి. అయితే హమస్ వాటిని ఖండించింది. కాగా, హమస్ చెరలోని 240మంది బందీల ను విడిపించేందుకు ఒప్పందం కుదిరే దిశగా పురోగతి సాధిస్తున్నట్లు కతార్ మధ్యవర్తులు తెలిపారు.

నవంబరు 20ని ప్రపంచ బాలల దినోత్సవంగా పాటిస్తారు. బాలల హక్కులు, భద్రత, విద్య , ఆరోగ్యం, సంతోషం కోసం అంతర్జాతీయంగా నిర్వహించే ఈ రోజున గాజాలో పరిస్థితి దారుణంగా వుంది. ఇప్పటివరకు 5500మంది చిన్నారులు దాడులకు బలయ్యారు. ప్రతి పది నిముషాలకు ఒక్కో చిన్నారి కన్నుమూశాడు.

నలుగురు జర్నలిస్టులు, ముగ్గురు మీడియా సిబ్బంది మృతి

ఇజ్రాయిల్ దాడుల్లో గడిచిన 24గంటల్లో నలుగురు జర్నలిస్టులు, ముగ్గురు స్థానిక మీడియా సిబ్బంది మరణించారు. ఇప్పటివరకు ఇజ్రాయిల్ దాడుల్లో దాదాపుగా 40మంది జర్నలిస్టులు మరణించారు. సెంట్రల్ గాజా లోని అల్ బురీజ్ శరణార్థి శిబిరంపై జరిగిన బాంబుదాడిలో అక్కడ ఆశ్రయం పొందుతున్న సారి మన్సూర్, హసౌ నెహ్ సలీంలు మృతి చెందారు. బిబిసికి చెందిన మరో ప్రముఖ పాత్రికేయుడు, పాలస్తీనా రాజకీయ వ్యవహారాల విశ్లేషకు డు ముస్తఫా అల్ సవాఫ్ కూడా చనిపోయారు. ఆయన నివాసం లక్ష్యంగా ఇజ్రాయిల్ సైన్యం జరిపిన బాంబు దాడిలో ఆయన మరణించారు. స్థానిక ఫోటో జర్నలిస్ట్ ముసాబ్ అషౌర్, అల్ అక్సా రేడియోలో పని చేసే వ్యక్తి అబ్దుల్‌హమిద్ అవద్, అల్ అక్సా టెలివిజన్ ఛానెల్‌కి చెందిన అమర్ అబు హయ్యాలు కూడా ఈ దాడుల్లో కన్నుమూశారు. మృతుల్లో ప్రెస్ హౌస్ డైరెక్టర్ బిలాల్ జదల్లా కూడా ఉన్నారు. గాజా సిటీలోని ఆయన కారుపై బాంబులు వేసినట్లు హమాస్ కమ్యూనికేషన్స్ ఆఫీస్ తెలిపింది. గాజాపై ఇజ్రాయిల్ దాష్టీకాన్ని ప్రపంచానికి తెలియజేస్తున్న జర్నలిస్టులు తమ వార్తా కవరేజీ సందర్భంగా పలు సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపింది.

చుక్కా రామయ్యకు జన్మదిన శుభాకాంక్షలు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, ప్రముఖ విద్యావేత్త, మాజీ ఎమ్మెల్సీ చుక్కారామయ్య 99వ వసంతంలోకి అడుగుపెట్టారు. ఈ సందర్భంగా తెలంగాణ సాహిత్య అకాడమి చైర్మెన్ జూలూరు గౌరిశంకర్ సోమవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసానికి వెళ్లి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. 99 ఏండ్ల వయసులో కూడా చుక్కా రామయ్య పదునైన ఆలోచనలతో మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. 'రాష్ట్రంలో ఎన్నికల తీరు ఎలా నడుస్తోంది? ప్రస్తుత రాజకీయ వాతావరణ విశేషాలేమిటి? ఏయే అంశాలపై ఎన్నికల ఎజెండాలు కొనసాగుతున్నాయి?' అనే విషయాలను చుక్కారామయ్య తనను అడిగి తెలుసుకున్నారు. 99 ఏండ్ల వయసులో కూడా ఆయన చురుకుగా ఆలోచించడం సమాజం పట్ల ఆయనకున్న నిబద్ధతను, నిమగ్నతను తెలియజేస్తున్నదని పేర్కొన్నారు.

30న హైకోర్టుకు సాధారణ సెలవు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఈనెల 30న హైకోర్టుకు సాధారణ సెలవు ఉంటుందని హైకోర్టు రిజిస్ట్రీ ప్రకటించింది. ఈ మేరకు హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. వచ్చేనెల 16న హైకోర్టుకు పనిదినం ఉంటుందని తెలిపారు.

మాట తప్పిన సీఎం కేసీఆర్


- మాజీ మంత్రి పుష్పలీల

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

దళిత సీఎం మాట ఇచ్చి తప్పిన సీఎం కేసీఆర్ ఆ వర్గాల ఓట్లు దండుకునేందుకు చూస్తున్నారని మాజీ మంత్రి పుష్పలీల విమర్శించారు. సోమవారం గాంధీభవన్‌లో ఆమె మీడియాతో మాట్లాడారు. మాల, మాదిగల మధ్య చిన్న పంచాయితీని పరిష్కరించలేకపోయారనీ, దళితులను అవమానించారనీ, బీఆర్ఎస్ హయాంలో దళితులపై రోజు రోజుకు దాడులు పెరిగాయనీ, ఆ వర్గాల అభివృద్ధికి దూరమయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడెకరాల భూమిని దళితులకు ఇవ్వలేదని తెలిపారు. టీపీసీసీ ఎస్సీ విభాగం చైర్మెన్ ప్రీతం మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో దళితులపై దాడులు, లాకప్ డెత్‌లు, ఆత్మహత్యలు పెరిగాయని విమర్శించారు. కేసీఆర్ దళితులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు తిన్న వారిని వదిలేది లేదని హెచ్చరించారు.

బీఎల్ఎఫ్ పోటీ చేయని చోట వామపక్షాలకు మద్దతు

- బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎంలను ఓడించండి : బిఎల్ఎఫ్ చైర్మెన్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బహుజన లెఫ్ట్ ఫ్రంట్ పోటీ చేయని స్థానాల్లో వామపక్షాలు, బహుజన సమాజ్ పార్టీకి మద్దతు ఇస్తున్నట్టు ఆ కూటమి చైర్మన్ నల్ల సూర్యప్రకాశ్ తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒక్క కొల్లాపూర్‌లో మాత్రం నిరుద్యోగి బర్రెలక్కకు మద్దతు ఇస్తున్నట్టు తెలిపారు. డబ్బు, మద్యాన్ని ఎన్నికల్లో విచ్చలవిడిగా పంచుతున్న బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్‌లను ఓడించాలని పిలుపు నిచ్చారు. డబ్బులు మద్యం పంచకుండా ఎన్నికలలో గెలవాలని ఆయన సవాల్ విసిరారు . కామారెడ్డి గజ్వేల్ నియోజకవర్గాల్లో ఓటుకు పదివేల వరకు ఇస్తామని ప్రజలను మభ్య పెడుతున్నారని విమర్శించారు. ఓటర్లను అంగట్లో సరుకులా మారుస్తున్నా ఎన్నికల కమిషన్ ప్రేక్షక పాత్ర వహిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల్లో బహుజన, వామపక్ష అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో యంసీపీఐయూ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి, బహుజన లెఫ్ట్ ఫ్రంట్ రాష్ట్ర కన్వీనర్ వనం సుధాకర్, బహుజన లెఫ్ట్ ఫ్రంట్ రాష్ట్ర నాయకులు గాదె మల్లేష్, ఐక్య ప్రజా నాట్య మండలి రాష్ట్ర అధ్యక్షులు మైదం శెట్టి రమేష్‌లు పాల్గొన్నారు.

పది రోజులుగా సొరంగంలోనే....

- కొనసాగుతున్న రెస్క్యూ ఆపరేషన్
- చిక్కుకున్న కార్మికులకు పైప్ ద్వారా ప్రత్యేక ఆహారం



డెహ్రాడూన్: ఉత్తరాఖండ్‌లోని ఉత్తరకాశీలో కూలిన టన్నెల్‌లో చిక్కుకున్న 41 మంది కార్మికులు పది రోజులుగా (మంగళవారం నాటికి) మృత్యువుతో పోరాడుతూనే ఉన్నారు. వారిని కాపాడేందుకు మరో నాలుగైదు రోజులు పట్టే అవకాశం కనిపిస్తోందని సంబంధిత వర్గాలు తెలిపాయి. తమ వారు సురక్షితంగా వస్తారో, రారోనన్న ఆందోళనతో వారి కుటుంబ సభ్యులు తల్లడిల్లుతున్నారు. కార్మికులు ఉన్న చోటకు ఆరు అంగుళాల వెడల్పు ఉన్న ప్రత్యామ్నాయ పైపు చేరుకున్నట్లు ఎన్‌హెచ్ఐడిసిఎల్ డైరెక్టర్ అన్షు మానిష్ తెలిపారు. లోపల ఉన్న కార్మికుల ఆహార అవసరాలు తీర్చడానికి ప్రత్యేక ఆహారం కోసం వైద్య నిపుణులను సంప్రదించినట్లు చెప్పారు. సోమవారం మూంగ్ కిచిడీని ఈ పైప్ ద్వారా పంపామని చెప్పారు. తొలుత మూత ఉన్న సీసాల్లో పండ్లతో పాటు తేలికపాటి భోజనాన్ని సొరంగంలో చిక్కుకున్న కార్మికులను అందిస్తామని తెలిపారు. కార్మికులతో సంప్రదింపులు జరిపేందుకు చార్జర్‌తో కూడిన ఫోన్ కూడా పంపనున్నట్లు వివరించారు. డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డిఆర్‌డిఓ) కూడా రెస్క్యూ ఆపరేషన్‌లో భాగమైంది. 20, 50 కిలోల బరువున్న రెండు రోబోలను కూలిన సొరంగంలోకి పంపింది. లోపల చిక్కుకున్న కార్మికుల పరిస్థితిని ఈ రోబోలు అంచనా వేసి, రెస్క్యూ ఆపరేషన్‌కు సహకరిస్తాయి. అంతర్జాతీయ టన్నెలింగ్ నిపుణుల బృందం సోమవారం సంఘటనా స్థలానికి చేరింది. ఇంటర్నేషనల్ టన్నెలింగ్, అండర్‌గ్రౌండ్ స్పేస్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్నాల్డ్ డిక్స్ ఆధ్వర్యంలో ప్రస్తుతం రెస్క్యూ ఆపరేషన్ కొనసా గుతున్నది.

సిఎంతో మాట్లాడిన ప్రధాని మోడీ

కార్మికులను కాపాడేందుకు జరుగుతున్న ప్రయత్నాల గురించి తెలుసుకునేందుకు ప్రధాని నరేంద్ర మోడీ సోమవారం ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్‌సింగ్ దామితో మాట్లాడారు. అక్కడ జరుగుతున్న కార్యకలాపాల గురించి తెలుసుకున్నారు. కేంద్రం నుండి అవసరమైన సాయం అందుతుందని హామీ ఇచ్చారని సిఎంఓ కార్యాలయం తెలిపింది. లోపల చిక్కుకుపోయిన కార్మికుల మనోధైర్యం దిగజారకుండా చూడాల్సిన అవసరం కూడా వుందని పేర్కొంది. కేంద్ర, రాష్ట్ర సంస్థల సమన్వయంతో కార్మికులను త్వరగా కాపాడేందుకు కృషి చేస్తామని సిఎం హామీ ఇచ్చారు.

సస్టైనబిలిటీ ఛాలెంజ్ కోసం తెలుగు న్యాయనిర్ణేతలకు మాస్టర్‌చెఫ్ స్వాగతం

నవతెలంగాణ - హైదరాబాద్

మాస్టర్‌చెఫ్ ఇండియా న్యాయమూర్తులు తెలుగు, చెఫ్ చలపతి రావు, చెఫ్ సంజయ్ తుమ్మా మరియు చెఫ్ నికితా ఉమేష్, లేటెస్ట్ ఛాలెంజ్‌కి అతిథి న్యాయనిర్ణేతలుగా వంటగదిలోకి అడుగుపెట్టడంతో మాస్టర్‌చెఫ్ ఇండియా ఒక అద్భుతమైన మలుపు తీసుకుంది. పోటీకి తమ ప్రత్యేక స్పర్శను జోడిస్తూ, వారు సస్టైనబిలిటీ ఛాలెంజ్‌ను ఆవిష్కరించారు. వారి క్రియేషన్స్‌లో కొబ్బరి యొక్క రుచులను అన్వేషించడానికి హోమ్ కుక్‌లను ప్రోత్సహిస్తారు. సవాలు ప్రకారం, సస్టైనబిలిటీ ఛాలెంజ్‌లో పాల్గొనే హోమ్ కుక్‌లు తప్పనిసరిగా కొబ్బరిని ప్రాథమిక పదార్థంగా ఉపయోగించి స్థిరత్వ సూత్రాలను పాటించాలి.

వివిధ రూపాలు, ఉత్పత్తులలో కొబ్బరికాయలతో అలంకరించబడిన కొబ్బరి చెట్టును ప్రవేశపెట్టడం ద్వారా సవాలు తీవ్రమైంది. సృజనాత్మకత యొక్క సరిహద్దులను మరింత ముందుకు తీసుకురావడానికి, పాల్గొనేవారు రాక్‌ల నుండి కనీసం నాలుగు వేర్వేరు కొబ్బరి ఆధారిత పదార్థాలను చేర్చాలి. చెఫ్ సంజయ్ తుమ్మా ఛాలెంజ్‌పై తన దృక్పథాన్ని పంచుకున్నారు, "సస్టైనబిలిటీ ఛాలెంజ్ ఇంట్లో వంట చేసేవారిని సాంప్రదాయ పదార్థాలకు మించి ఆలోచించేలా, మరింత పర్యావరణ అనుకూల విధానాన్ని స్వీకరించేలా చేసింది. ఈ ప్రతిభావంతులైన వ్యక్తులు కొబ్బరి ఆధారిత పదార్థాలను గ్యాస్ట్రోనమిక్ అద్భుతాలుగా ఎలా మార్చారో చూడటం చాలా అద్భుతంగా ఉంది.

నా మాటలకు కట్టుబడి ఉన్నా

- 'ఇజ్రాయెల్-పాలస్తీనా' లెక్చర్ విషయంలో డీయూ ప్రొఫెసర్



న్యూఢిల్లీ : ఇజ్రాయెల్-పాలస్తీనా సంఘర్షణకు సంబంధించిన చరిత్రపై లెక్చర్ విషయంలో తాను చేసిన వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నానని ఢిల్లీ యూనివర్సిటీ (డీయూ) మాజీ ప్రొఫెసర్ అచిన్ వనైక్ అన్నారు. హర్యానాలోని ఓపీ జిందాల్ యూనివర్సిటీలో ఈనెల 1న ఆయన తన లెక్చర్‌ను వినిపించారు. అయితే, ఆయన వ్యాఖ్యలపై ఓపీ జిందాల్ యూనివర్సిటీ అభ్యంతరం వ్యక్తం చేసింది. పశ్చాత్తాపాన్ని వ్యక్తం చేయాలని అచిన్‌ను కోరింది. ఈ మేరకు అచిన్ పై విధంగా స్పందించారు.అచిన్ తన లెక్చర్‌లో జియోనిజయం, హిందూత్వ జాతీయవాదాన్ని పోల్చారు. ఇందులో ఒకరి హింసను ఉగ్రవాదంగా ఆరోపించటం, మరొక దానిని అలా అనకపోవటం ఏమిటని ప్రశ్నించారు. జియోనిజమ్, హిందూత్వ అనేవి వేర్వేరన్నారు. జియోనిజమ్ ముస్లిం వ్యతిరేకం కాదనీ, కానీ, హిందూత్వ ప్రాథమికంగా, పునాదిగా ముస్లిం, ఇస్లామిక్‌కు వ్యతిరేకమని తెలిపారు. అయితే, తన వ్యాఖ్యలను వక్రీకరించారని అచిన్ అన్నారు. తాను ఉగ్రవాదానికి అనుకూలుడన్న వాదన అర్థరహితమని తెలిపారు. జియోనిజం అంటే 19 శతాబ్దంలో పాలస్తీనాలో యూదుల మాతృభూమి ఏర్పాటు కోసం జరిగిన ఒక జాతీయోద్యమం. అచిన్ తన ప్రసంగంలో చేసిన వ్యాఖ్యలు తగిన విధంగా లేవనీ, అవి అసంబద్ధమైనవని పేర్కొంటూ ఈనెల 13న ఓ.పి జిందాల్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డబిరు శ్రీధర్ పట్నాయక్ ఆయనకు(అచిన్) లేఖ రాశారు. దీనికి వివరణ ఇస్తూ అచిన్ పై విధంగా స్పందించారు. కాగా, అచిన్ లెక్చర్‌పై అంతకముందు ఇజ్రాయెల్ సైతం అభ్యంతరం వ్యక్తం చేసింది.

జేఎన్టీయూ విద్యార్థులను ప్రమోట్ చేయాలి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో జేఎన్టీయూహెచ్ పరిధిలో ఆర్‌18, ఆర్‌22 విద్యార్థులను ప్రమోట్ చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ప్రతిసారి విద్యార్థుల భవిష్యత్తును రోడ్డుపై పెడుతున్న జేఎన్టీయూహెచ్ పాలకమండలి వైఖరి మార్చుకోవాలని కోరింది. ఈ మేరకు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి, కార్యదర్శి టి నాగరాజు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. జేఎన్టీయూహెచ్ కూకట్‌పల్లి, సిరిసిల్ల, సుల్తాన్‌పూర్ పరిధిలోని కళాశాలల్లో ఇంజినీరింగ్ మొదటి సంవత్సరం నుంచి రెండో ఏడాదిలోకి వచ్చిన విద్యార్థులు (ఆర్ 22), రెండో ఏడాది నుంచి మూడో సంవత్సరంలోకి వచ్చిన విద్యార్థులు (ఆర్ 18)లను సరైన పద్ధతిలో మూల్యాంకనం చేయలేదని తెలిపారు. విద్యార్థులకు సున్నా మార్కులు వేసి ఫెయిల్ చేశారని పేర్కొన్నారు.

అసలు చదవని విద్యార్థులు ఎక్కువ మార్కులు పొందారని వివరించారు. ర్యాంకులు పొందిన వారు జీరో మార్కులతో ఫెయిల్ అయ్యారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇది ఈ సంవత్సరం మాత్రమే కాదనీ, గతంలోనూ సరైన పద్ధతిలో మూల్యాంకనం చేయకుండా విద్యార్థులను ఫెయిల్ చేసి క్రెడిట్లు లేవనే పేరుతో డిటెయిన్ చేశారని విమర్శించారు.

ఇప్పుడు 60 శాతం మార్కులు రాలేదనే పేరుతో డిటెయిన్ చేయడం వల్ల విద్యార్థులు రెండేండ్లు చదువుకు దూరమవుతారని తెలిపారు. వర్సిటీ పాలకమండలి విద్యార్థుల భవిష్యత్ గురించి కాకుండా, అందరినీ ఫెయిల్ చేసి ఫీజులతో లాభాలు గడించాలని చూస్తున్నదని పేర్కొన్నారు. జేఎన్టీయూ సిరిసిల్లలో ఏడాది కాలంగా కనీసం పాఠ్యపుస్తకాలు లేకుండా, ల్యాబ్‌లు నిర్వహించకుండా, సెమిస్టర్ పరీక్షలను నిర్వహించారని తెలిపారు.

ఈ ఏడాది అడ్మిషన్లు కూడా లేకుండా ఇప్పుడు డిటెయిన్ చేయడమంటే విద్యార్థుల భవిష్యత్తు నష్టపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. వర్సిటీ ప్రతిసారి ఇష్టానుసారంగా నిర్ణయాలు చేస్తూ విద్యార్థులను రోడ్డున పడేస్తున్నదని విమర్శించారు. తక్షణమే విద్యార్థులు వారి చదువులు నష్టపోకుండా ప్రమోట్ చేసి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే రాష్ట్రంలో చలో జేఎన్టీయూహెచ్ కార్యక్రమానికి పిలుపునిస్తామని హెచ్చరించారు.

మెట్రో బ్రాండ్స్ లిమిటెడ్ 'ఫర్ పీపుల్ హు మూవ్' క్యాంపెయిన్ ప్రారంభం

నవతెలంగాణ - హైదరాబాద్

బ్రిటీష్ ఫుట్ వేర్ బ్రాండ్ ఫిట్ ఫ్లాప్ కోసం మెట్రో బ్రాండ్స్ లిమిటెడ్ 'ఫర్ పీపుల్ హు మూవ్' అనే సరికొత్త క్యాంపెయిన్ను ప్రారంభించింది. ఈ క్యాంపెయిన్ ఆయా ఫీల్డ్ లోని ఉన్న నిజమైన గేమ్ ఛేంజర్లను హైలెట్ చేస్తుంది. అంటే వారు వచ్చే సమయానికి ఉన్న యథాతథ స్థితి ఒప్పుకోకుండా కొత్త మార్గాన్ని అన్వేషిస్తారు. అలాంటి వారిలో నటుడు అఖిల్ అక్కినేని, సెలబ్రిటీ వెల్నెస్ నిపుణుడు అనుక పర్వాణి, ఎడిటర్-ఇన్-చీఫ్ నందిని భల్లా, సెలబ్రిటీ వెడ్డింగ్ ఫోటోగ్రాఫర్ జోసెఫ్ రాధిక్, స్టార్టప్ వ్యవస్థాపకుడు వేదాంత్ లాంబా ఉన్నారు. యూకే బేస్డ్ ఫుట్ వేర్ అనగానే మన అందరికి గుర్తుకు వచ్చేది ఫిట్ ఫ్లాప్. ప్రపంచవ్యాప్తంగా ఈ బ్రాండ్కు ఎంతో పేరు ప్రఖ్యాతులున్నాయి. ఇంకా చెప్పాలంటే ప్రపంచంలోనే అత్యంత సౌకర్యవంతమైన పాదరక్షలను రూపొందించడంలో ప్రసిద్ధి చెందింది. అలాంటి బ్రాండ్ ఇప్పుడు 'ఫర్ పీపుల్ హూ మూవ్' పేరుతో సరికొత్త ప్రచారాన్ని ప్రారంభించింది.

ఒడిస్సాలో డ్రోన్ ఆధారిత హెల్తేకేర్ నెట్వర్క్

నవతెలంగాణ - హైదరాబాద్

సమృద్ హెల్తేకేర్ బ్లెండెడ్ ఫైనాన్స్ ఫెసిలిటీ, యునైటెడ్ స్టేట్స్ ఏజెన్సీ ఫర్ ఇంటర్నేషనల్ డెవలప్మెంట్ చే మద్దతు ఇవ్వబడిన బహుళ-స్టేక్ హోల్డర్ ఇన్నోవే షన్, ఫైనాన్సింగ్ ప్లాట్ఫారమ్, ఐపిఈ గ్లోబల్ ద్వారా ప్రముఖ భారతీయ స్టార్టప్, రెడ్వింగ్ సహకారంతో అమలు చేయ బడింది. ఒడిశాలోని రాయగడ జిల్లాలో హెల్తేకేర్ సేవలను అందుబాటులోకి తీసుకు రావడానికి, అందుబాటులోకి తీసుకురావడానికి పైలట్ డ్రోన్ నెట్వర్కును ప్రారంభించింది. ఈ పైలట్ ప్రోగ్రామ్ ఒడిశాలోని రాయగడ జిల్లాలోని ఏకాంత ప్రాంతాలకు ఔషధం మరియు వైద్య పరికరాలను విమానంలో పంపిణీ చేయడానికి రెడ్వింగ్ యొక్క ఎలక్ట్రిక్ హైబ్రిడ్ డ్రోన్లను ఉపయోగిస్తుంది. రాయగడ, ప్రధానంగా గిరిజన జిల్లా, ఆరోగ్య సంరక్షణ సేవలను పొందడంలో గణనీయమైన సవాళ్లను ఎదుర్కొంటోంది. జిల్లాలోని 3,234 గ్రామాలలో, 800 కంటే ఎక్కువ గ్రామాలకు చేరుకోవడం కష్టంగా ఉంది, 160 కంటే ఎక్కువ సీజనల్ కట్-ఆఫ్లను ఎదుర్కొంటుంది, వాటిని సంవత్సరంలో నిర్దిష్ట కాలాలపాటు వేరుచేస్తుంది.

సెబీపై కోర్టుధిక్కరణ చర్యలు చేపట్టండి

- సుప్రీంకోర్టులో పిటిషన్
- అదానీ గ్రూపుపై విచారణను జాప్యం చేస్తోందని ఆరోపణ

న్యూఢిల్లీ : అదానీ గ్రూపుపై వచ్చిన ఆరోపణలను విచారిస్తున్న సెబీపై కోర్టు ధిక్కరణ చర్యలు చేపట్టాలంటూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. విచారణను నిర్దిష్ట కాలపరిమితిలో పూర్తి చేయడంలో సెబీ విఫలమైందని, విచారణను జాప్యం చేస్తోందని పిటిషనర్ ఆరోపించారు. అదానీ గ్రూపుపై అమెరికా సంస్థ హిండెన్‌బర్గ్ రిసెర్చ్ చేసిన ఆరోపణలను సెబీ విచారిస్తున్న విషయం తెలిసిందే. అదానీ గ్రూపు తన కంపెనీల వాటాల విలువను పెంచుకునేందుకు అక్రమాలకు పాల్పడిందని, ఖాతాల్లో అవకతవకలు జరిగాయని హిండెన్‌బర్గ్ ఆరోపించింది. వీటిపై కోర్టు పర్యవేక్షణలో విచారణ జరిపించాలంటూ న్యాయవాది విశాల్ తివారీ సహా పలువురు ప్రజా ప్రయోజన వ్యాజ్యాలు దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో ఆరోపణలపై విచారణ జరిపే బాధ్యతను సెబీకి సుప్రీంకోర్టు అప్పగించింది. విచారణను పూర్తి చేసి, ఆగస్టు 14వ తేదీలోగా నివేదిక అందజేయాలని ఆదేశించింది. అయితే ఇప్పటి వరకూ సెబీ తన తుది నివేదికను న్యాయస్థానానికి సమర్పించలేదు. దీనిపై విశాల్ తివారీ మరోసారి కోర్టు తలుపు తట్టారు. కోర్టు ఆదేశాలను ఎందుకు పాటించలేదో సెబీ నుండి వివరణ కోరాలని అభ్యర్థించారు. అంతేకాక సెబీపై కోర్టు ధిక్కరణ చర్యలు చేపట్టాలని కూడా కోరారు. ఆర్గనైజ్డ్ క్రైమ్ అండ్ కరప్షన్ రిపోర్టింగ్ ప్రాజెక్ట్ (ఓసీసీఆర్‌పీ) జరిపిన విచారణను కోర్టు దృష్టికి తెచ్చారు. అదానీ గ్రూపు కంపెనీలు అవకతవకలకు పాల్పడ్డాయని ఆ విచారణ సైతం నిర్ధారించిందని తెలిపారు. సుప్రీంకోర్టు నియమించిన నిపుణుల కమిటీ ఈ నివేదికను కూడా పరిశీలించాలని కోరారు. అదానీ గ్రూపులో అవకతవకలకు సంబంధించిన కేసు విచారణ ఆగస్టు 29న జరగాల్సి ఉన్నప్పటికీ అది సుప్రీంకోర్టులో ఇప్పటి వరకూ లిస్ట్ కాలేదు. ఈ విషయాన్ని సీనియర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ ఈ నెల 6న ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ దృష్టికి తీసికెళ్లారు. ఈ కేసును అత్యవసరమైనదిగా పరిగణించాలని కోరారు. ఈ విషయాన్ని పరిశీలిస్తానని చంద్రచూడ్ తెలిపారు. హిండెన్‌బర్గ్ చేసిన ఆరోపణలపై విచారణ జరిపేందుకు సెబీకి సుప్రీంకోర్టు ఇచ్చిన గడువు వాస్తవానికి మే 2వ తేదీనే ముగిసింది. గడువును పొడిగించాలని సెబీ కోరింది.

జీ థియేటర్‌లో జనతా రోషన్ పురా

నవతెలంగాణ - హైదరాబాద్

ప్రముఖ నటుడు, నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా పూర్వ విద్యార్థి, వీరేంద్ర సక్సేనా 1985లో మాస్సే సాహిబ్లో పెద్ద తెరపై తన నటనను ప్రారంభించారు. అయితే అతని విశిష్టమైన, బహుముఖ కేరీర్లో ఒకస్థిరమైన అంశం థియేటర్పై అతని ప్రేమ. జీ థియేటర్ యొక్క జనతా రోషన్పురా ఆ అ భిరుచిని పరిపూర్ణంగా చూపుతుంది అతని భార్య, సహచర థియేటర్ ఎక్స్పోనెంట్ సమతా సాగర్ రాసిన పదునైన హిందీ టెలిప్లే ఇప్పుడు కన్నడ, తెలుగులో ప్రసారం చేయబడుతోంది. టెలి గురించి సక్సేనా మాట్లాడుతూ ఈ టెలిపే నష్టాన్ని ఎదు ర్కొని, చీకటిలో వెండి లైనింగ్ను కనుగొన్న ఎవరికైనా, కథకు ప్రధానమైన సంబం ధాలను, దాని ఉత్తేజకరమైన సందేశాన్ని దక్షిణాది ప్రేక్షకులు గుర్తిస్తారని ఖచ్చితంగా అనుకుంటున్నానని, ఆశిస్తున్నామని సినీ బృందం పేర్కొన్నారు. జనతా రోషన్ పురాలో సక్సేనా తన అల్లుడితో కలిసి ఉండలేక, చనిపోయిన తన కుమార్తె పంజా కోరికను తీర్చడానికి అతనితో ఒక సంవత్సరం గడపవలసి వచ్చిన ఒక తండ్రిని కోల్పోయాడు. కథనంలోని శోకం యొక్క థ్రెడ్ మాత్రమే కాకుండా, ఇద్దరు వ్యక్తుల భాగస్వామ్య న ష్టం వారిని మరింత దగ్గర చేసే విధానానికి కూడా ప్రేక్షకులు సంబంధం కలిగి ఉంటా రని ఆయన చెప్పారు. అతను జోడించిన తల్లిదండ్రుల అసమ్మతి యొక్క ఇతివృత్తం మనకు చాలా సుపరిచితం, అయితే ఈ కథ తన కుమార్తె ఎంచుకున్న వ్యక్తిపై ఆగ్రహం వ్యక్తం చేసిన తండ్రి, గౌరవించడం, అతనిని ఎలా ఇష్టపడతాడో కూడా వర్తిస్తుందన్నా రు. ఈ మార్పు క్రమంగా, హాస్యభరితంగా జరుగుతుందన్నారు.

అంతర్జాతీయ మోసాలను వివరించేందుకు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ ఆధ్వర్యంలో సదస్సు

నవతెలంగాణ - హైదరాబాద్

ఇంటర్నేషనల్ ఫ్రాడ్ అవేర్‌నెస్‌లో భాగంగా ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ సహకారంతో భారతదేశంలోని ప్రముఖ ప్రైవేట్ రంగ బ్యాంకు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ 'బ్యాంకింగ్/ఫైనాన్షియల్ సైబర్ క్రైమ్ ప్రివెన్షన్ అండ్ డిటెక్షన్' అనే అంశంపై ఒక రోజు సదస్సును నిర్వహించింది. అంతర్జాతీయ వంచనల జాగృతి వారోత్సవాన్ని వరుసగా 4వ ఏడాది నిర్వహిస్తుండగా, సైబర్ వంచనల జాగృతి కార్యక్రమాలలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ చురుకుగా తన సహకారాన్ని అందిస్తోంది. ఈ సదస్సు ద్వారా, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ సైబర్ నేరాల నివారణపై వారి అభిప్రాయాలు, అనుభవాలు, ఉత్తమ అభ్యాసాలను తెలియచేస్తూ, సైబర్ భద్రత మరియు స్థితిస్థాపకతను పెంపొందించేందుకు కచ్చితమైన, చర్య తీసుకోదగిన సిఫార్సులను రూపొందించేందుకు నిపుణులు, అభ్యాసకులు, విధాన రూపకర్తలు, వాటాదారులకు వేదికను అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది.

కనకవల్లి హైదరాబాద్ వద్ద కొర్వాయి కనెక్ట్ ప్రదర్శన

నవతెలంగాణ - హైదరాబాద్

సంప్రదాయ కొరవాయి బోర్డర్లతో కూడిన కంజీవరం పట్టు చీరల ప్రదర్శన 'కొర్వాయి కనెక్ట్ - యాన్ ఇంట్రిన్సిక్ యూనియన్'ని ప్రదర్శన చేయనున్నట్లు కనకవల్లి హైదరాబాద్ వెల్లడించింది. అత్యంత క్లిష్టమైన, కొరవాయి బోర్డర్‌ల కూడిన కాంజీవరం క్లాసిక్ యొక్క ముఖ్య లక్షణాలలో ఒకటి. ఇది చీర యొక్క సాహసోపేత రంగుల వినియోగాన్ని మెరుగుపరుస్తుంది మరియు రంగు యొక్క అద్భుతమైన వైరుధ్యాలను అనుమతిస్తుంది. ఈ పండుగ సీజన్‌లో హైదరాబాద్‌లో చూడగానే ఆకట్టుకునే కొరవాయి బోర్డర్లతో విభిన్నమైన మరియు కాంప్లిమెంటరీ రంగులతో కూడిన అద్భుతమైన కంజీవరం సిల్క్ చీరల శ్రేణిని కనుగొనండి.

ఎయిర్ ఇండియాకు బెదిరింపులు

- ఎస్ఎఫ్‌జె, పన్నున్‌పై ఎన్ఐఎ కొత్త కేసు



న్యూఢిల్లీ : ఎయిర్ ఇండియాకు బెదిరింపుల వివాదంలో సిఖ్స్ ఫర్ జస్టిస్ (ఎస్ఎఫ్‌జె), దాని వ్యవస్థాపకులు గురుపత్వంత్ సింగ్ పన్నున్‌పై జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ) కొత్తగా కేసు నమోదు చేసింది. ఈ నెల 19న ఎయిర్ ఇండియాను ప్రపంచవ్యాప్తంగా దిగ్బంధనం చేస్తామని, ఎయిర్ ఇండియాలో ప్రయాణం చేస్తే 'జీవితాలు ప్రమాదంలో పడతాయి' అని సిక్కులను ఒక వీడియో క్లిప్‌లో బెదిరించిన సంగతి తెలిసిందే. ఈ బెదిరింపులపై భారత్, కెనడాతో సహా ఎయిర్ ఇండియా కార్యక్రమాలు నిర్వహిస్తున్న మరికొన్ని దేశాల్లోని విచారణ సంస్థలు హైఅలర్ట్ ప్రకటించి, దర్యాప్తు ప్రారంభించాయని ఎన్ఐఎ సోమవారం తెలిపింది. ఐపిసి, ఉపా చట్టంలోని అనేక సెక్షన్ల కింద ఎన్ఐఎ కొత్త కేసు నమోదు చేసింది. ఎస్ఎఫ్‌జెపై 2019 జులై 10న నిషేధం విధించిన కేంద్ర హోం మంత్రిత్వ శాఖ, 2010 జులై 1న పున్నున్‌ను 'వ్యక్తిగత తీవ్రవాది'గా గుర్తించింది. వివిధ సోషల్ మీడియా వేదికలపై బెదిరింపుల వీడియో సందేశాలను ఎస్ఎఫ్‌జె విడుదల చేసి, వైరల్ చేసిందని ఎన్ఐఎ ఆరోపించింది. ఎయిర్ ఇండియాను ప్రపంచవ్యాప్తంగా నిర్వహించబోమని, ఈ నెల 19న న్యూఢిల్లీలోని ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని మూసివేస్తామని ఎస్ఎఫ్‌జె హెచ్చరించిందని తెలిపింది.కాగా, ఒక వ్యక్తిగత ఆస్తుల విషయంలో 2019లోనే ఎస్ఎఫ్‌జె, పన్నున్‌పై ఎన్ఐఎ తొలిసారిగా కేసు నమోదు చేసింది.

అలాగే భారత్ ఆతిథ్యం ఇస్తున్న క్రికెట్ ప్రపంచకప్‌ను 'వరల్డ్ టెర్రర్ కప్'గా మారుస్తామని బెదిరించినందుకు ఈ ఏడాది సెప్టెంబర్ 29న పన్నున్‌పై గుజరాత్‌లోని అహ్మదాబాద్ సైబర్ క్రైమ్ బ్రాంచ్ ఎఫ్ఐఆర్ నమోదు చేసింది.ఎస్ఎఫ్‌జె, పన్నున్‌పై దేశంలో మొత్తంగా సుమారు 24 కేసులు నమోదయ్యాయని ఒక అంచనా. వీటిల్లో ఎక్కువగా ఖలిస్తాన్ అనుకూల నినాదాలు చేసినందుకు, లేదా వ్యక్తులు, సంస్థలను బెదిరించినందుకు నమోదైనవే.